


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




### అమరావతికి వచ్చి
## అభివృద్ధి చూడాలి

వైసీపీ నేతలు బుద్ధిలేకుండా మాట్లాడుతున్నారు

హెూంమంత్రి వంగలపూడి అనిత

- వివరాలు 8 లో..

### ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా
# వీఈఆర్ అభివృద్ధి

- సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్ రూపొందించండి
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు



2

విశాఖపట్నం కేంద్రంగా సమగ్ర ఆర్థికాభివృద్ధి సాధించేందుకు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలు, రంగాలు సమానంగా అభివృద్ధి చెందేలా సమగ్ర రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.

బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడిన సీఎం, విశాఖ రీజియన్‌లో ఏకంగా రూ. 9.50 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. శ్రీకాకుళం మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు ఉన్న ప్రతి పర్యాటక, పారిశ్రామిక ప్రాంతాన్ని అనుసంధానిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు ఆంధ్రా యూనివర్సిటీ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

### వైఫల్యాలను చూసి
# భయపడొద్దు

- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి
- జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలంటే కఠినమైన మార్గాన్ని మాత్రమే ఎంచుకోండి
- అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్





మారుతున్న ప్రపంచంలో యువత కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా కోట్లాది మందికి అవకాశాలు కల్పించే 'ఉద్యోగ సృష్టికర్తలు'గా, ప్రపంచాన్ని నడిపించే 'ట్రెండ్ సెట్టర్లు'గా నిలవాలని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. అమరావతిలో జరిగిన అమృత విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. రాబోయే రోజుల్లో ఏపీ యువతను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర విద్యా వ్యవస్థను సాంకేతికంగా సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని వెల్లడించారు. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే కఠినమైన మార్గాన్నే ఎంచుకోవాలన్నారు. వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి ఖ్యాతి తీసుకురావాలని 2026 బ్యాచ్ గ్రాడ్యుయేట్లకు దిశానిర్దేశం చేశారు.

- వివరాలు 3 లో..

### భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దే వేదికగా
## పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ
### భూమి పూజ కార్యక్రమంలో మంత్రి లోకేష్

విశాఖపట్నంలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణ పనులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు మనం కేవలం ఒక భవనానికి శంకుస్థాపన చేయట్లేదని, వేలాది మందిని భవిష్యత్ ఛాంపియన్లుగా తీర్చిదిద్దే వేదిక నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

5



### విశాఖలో ఐబీఎం 'ఫ్యూచర్‌నౌ' సెంటర్
## ప్రారంభించిన మంత్రి లోకేష్



ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు మద్దతుగా దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం తన నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను విశాఖపట్నంలో నెలకొల్పింది. దీనిని ఐబీఎం ఇండియా, సౌత్ ఏసియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్‌తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు.

- వివరాలు 7 లో..

## పొగాకు రైతుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

- వాస్తవాలు, గణాంకాలతో ముందుకురావాలి
- జగన్‌రెడ్డికి మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- ప్రజల ముందే తేల్చుకుందామని పిలుపు

12



### న్యాయవాదుల రక్షణ బిల్లు తయారీకి గ్రీన్‌సిగ్నల్



- న్యాయ కార్యదర్శికి మంత్రి ఫరూక్ ఆదేశం
- వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం

9

## బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇస్తున్నాం

- మరో ఎన్నికల హామీ నెరవేర్చబోతున్నాం
- త్వరలో జిల్లాస్థాయిల్లోనూ అభిప్రాయ సేకరణ
- జాతీయ బీసీ కమిషన్ సూచనలతో
- బిల్లుపెట్టి చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదిస్తాం
- కేంద్ర సహకారంతో చట్టాన్ని తీసుకొస్తాం
- మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు వెల్లడి

10



చైతన్యరథం

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా

# వీఈఆర్ అభివృద్ధి

- ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు
- విశాఖ ఎకనామిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్
- ఈస్ట్-వెస్ట్ కనెక్టివిటీపై దృష్టి సారించడం ద్వారా విశాఖ ప్రాంత అభివృద్ధి
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): విశాఖ ఎకనామిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణలోకి తీసుకుంటూ పూర్తిస్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విశాఖ ఎకనామిక్ రీజియన్-వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు.. సీఆర్‌జెడ్ రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ.9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ.3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్‌ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని.... దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని... బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు వివరించారు.

### సీఆర్‌జెడ్ నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్ట్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'వీఈఆర్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలి. శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు మొదలుకుని రాజమహేంద్రవరంలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు ప్రతి ప్రాంతం.. ప్రతి టూరిజం స్పాట్, ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసేలా... పెట్టుబడులు వచ్చేలా చేయడంతో పాటు అవసరమైన మేరకు ఎక్స్‌పీరియన్స్ జోన్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వివిధ ప్రాజెక్టులను అనుసంధానిస్తూ వీఈఆర్ ప్రగతి సాగేలా చూడాలి. వీఈఆర్ ప్రాజెక్టులో వైజాగ్ బే సిటీది కీలక పాత్ర. ఈ ప్రాజెక్టు ద్వారా రీజియన్ పరిధిలో పెద్ద ఎత్తున పట్టణాభివృద్ధి పనులు జరగాలి. ఇందుకు వివిధ పథకాల నిధులను కన్వెర్జెన్స్ చేసి ఈ ప్రాజెక్టు కోసం వినియోగించాలి. అలాగే కేంద్ర నిధులను మరింతగా రాబట్టే అంశంపై దృష్టి సారించాలి. వీఈఆర్ పరిధిలో ఉన్న ఆరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తిస్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి. ప్రాజెక్టులు రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్‌గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్‌షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడంతో పాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. సీఆర్‌జెడ్ నిబంధనలకు అనుగుణంగా వీఈఆర్ ప్రాజెక్టును పూర్తిచేద్దాం. జరుగుతున్న అభివృద్ధి.. చేపడుతున్న ప్రాజెక్టులు.. వీటివల్ల కలిగే ప్రయోజనాలు.. ఉద్యోగ-ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చెప్పాలి. వీఈఎర్ అభివృద్ధి ప్రణాళికల్లో విద్యా సంస్థలను, యూనివర్శిటీలను కలుపుకుని వెళ్లాలి. ముఖ్యంగా ఆంధ్రా యూనివర్శిటీ సేవలను వినియోగించుకోవాలి." అని ముఖ్యమంత్రి అన్నారు.

### బే సిటీ కోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ కమిటీ


"బే సిటీ ప్రాజెక్టు అమలు కోసం ఎగ్జిక్యూటివ్ కమిటీని ఏర్పాటు చేయాలి. అన్ని ప్రాజెక్టులను అనుసంధానం చేస్తే మెరుగైన ఫలితాలొస్తాయి. జీసీసీ, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ ఇంటిగ్రేషన్ రంగాలపై దృష్టి సారించాలి. ఈస్ట్ టు వెస్ట్ కనెక్టివిటీపై ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోంది. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టుల రూపకల్పన, పెట్టుబడుల సాధన జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేయండి. రోడ్-రైల్ ఇంటిగ్రేషన్ జరగాలి. కాకినాడ, విశాఖలతో పశ్చిమ భారత్‌లోని వివిధ ప్రాంతాలు అనుసంధానం కావాలి. ముఖ్యంగా నాలుగు ఎయిర్‌పోర్టులు, మూడు పోర్టులు లింక్ చేస్తే అభివృద్ధి వేగంగా జరగడంతోపాటు పెట్టుబడులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. విశాఖలో జంతు ప్రదర్శనశాలను మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలి. విశాఖ అంతర్జాతీయ నగరంగా ఎదుగుతోంది. ఇలాంటి ప్రాంతంలో ఉన్న జంతు ప్రదర్శనశాల మంచి పర్యాటక ప్రాజెక్టు అవుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్షలో చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక, విద్య, వైద్య శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.











## విశాఖలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం విశాఖ విచ్చేశారు. విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావులతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అరిలోవలో 'పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' శంకుస్థాపనకు వెళ్తున్న లోకేష్‌పై కార్యకర్తలు, అభిమానులు పూలు చల్లి అపూర్వ స్వాగతం పలికారు.

పలువురు నేతలు, కార్యకర్తల నుంచి మంత్రి అర్జీలు స్వీకరించారు.





# వైఫల్యాలను చూసి భయపడొద్దు

- ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి
- జీవితంలో ఉన్నత స్థానానికి చేరాలంటే కఠినమైన మార్గాన్ని మాత్రమే ఎంచుకోండి
- భవిష్యత్ అవకాశాలను అందుపుచ్చుకునేలా విద్యా రంగంలో సమూల మార్పులు
- గతంలో ఎన్నడూలేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతమైన ఎకో సిస్టమ్ నిర్మాణం
- అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): 'ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు మీ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారు. కృత్రిమ మేధస్సు, క్వాంటం ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్స్ ప్రతిరోజూ కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. యువత భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మేము విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నాం' అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో బుధవారం జరిగిన అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరు కాగా మంత్రి నారా లోకేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 'మేము విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నాం, పరిశ్రమలతో భాగస్వామ్యాలను బలోపేతం చేస్తున్నాం. యువత నేర్చుకోవడానికి, కొత్తవాటిని సృష్టించడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలను కల్పిస్తున్నాం' అన్నారు.

## యువత ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు

మా లక్ష్యం చాలా స్పష్టమైనది. యువత కేవలం ఉద్యోగ అన్వేషకులుగా మాత్రమే మిగిలిపోవాలని మేము కోరుకోవడం లేదు. వారు ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలని మేము ఆశిస్తున్నాం. పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నాం. భవిష్యత్తులో ప్రజలు కేవలం మీ విజయాలను చూసి మాత్రమే గుర్తుంచుకోకూడదు. మీరు సమాజంలో తీసుకువచ్చిన మార్పు లేదా మీరు చేసిన కృషిని చూసి వారు మిమ్మల్ని గుర్తుంచుకోవాలని నేను కోరుకుంటున్నాను. అటువంటి గొప్ప ముద్రను వదిలివెళ్లడమే నిజమైన వారసత్వం. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో మీరు మీ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారు. యువత గతంలో ఎన్నడూ లేనంత గొప్పగా కలలు కనేలా ఆంధ్రప్రదేశ్ నేడు ఒక వ్యవస్థను నిర్మిస్తోంది. మేము ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, భవిష్యత్తు నాయకుల కోసం అనేక అవకాశాలు కల్పిస్తున్నాం.



## వైఫల్యాలను చూసి భయపడకండి

ఈ రోజు మీ జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజు. ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు. ఈరోజు ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు తగినంత సమర్థులు కాదని అర్థం కాదు. ప్రయత్నించే ధైర్యం మీకు ఉందని మాత్రమే దాని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారి సొంతం. ప్రపంచంలో మార్పు తీసుకురాగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. చరిత్రలో ప్రతి గొప్ప మార్పు "నేనెందుకు కాకూడదు?" అనే ప్రశ్నతోనే మొదలైంది. ఈ రోజు మీరు ఒక డిగ్రీ అందుకుంటున్నారు. కానీ అంతకంటే ముఖ్యంగా... మీరు ఒక బాధ్యతను స్వీకరిస్తున్నారు. మీ కుటుంబం, మీ సమాజం, మీ దేశం పట్ల బాధ్యత అది. ఈ డిగ్రీ కేవలం మీది మాత్రమే కాదు. మీతో కలిసి ఈ ప్రయాణాన్ని సాగించిన వారందరికీ ఇది చెందుతుంది. మీ భవిష్యత్తు కోసం మీ తల్లిదండ్రులు తమ సౌకర్యాలను త్యాగం చేశారు. ప్రతి సవాలులోనూ మీ కుటుంబం మీకు అండగా నిలిచింది. మీ ఉపాధ్యాయులు మీకు మార్గనిర్దేశం చేశారు, మిమ్మల్ని సరిదిద్దారు, మీపై నమ్మకం ఉంచారు. ఈ రోజు మీ వల్ల వారు గర్వపడుతున్నారు. అలాగే వారి వల్లే మీరు ఈ స్థితిలో ఉన్నారు.

## విలువలతో కూడిన విద్య... 'అమృత' ప్రత్యేకత

నేను భారతదేశం అంతటా అనేక విశ్వవిద్యాలయాలను సందర్శించాను. ప్రతి విశ్వవిద్యాలయం జ్ఞానాన్ని అందిస్తుంది. పట్టాలను ప్రసాదిస్తుంది. కానీ కొన్ని విశ్వవిద్యాలయాలు అంతకంటే ఎక్కువే అందిస్తాయి. అటువంటి వాటిలో 'అమృత' విశ్వవిద్యాలయం ఒకటి. ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి 'అమృత' మీకు నేర్పుతుంది. అదే ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రత్యేకమైనదిగా నిలుపుతోంది. విద్య అంటే కేవలం వృత్తిపరమైన జీవితాన్ని (కెరీర్) నిర్మించుకోవడం మాత్రమే కాదని అమృత విశ్వసిస్తుంది. అది వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడానికి జ్ఞానాన్ని వినియోగించుకోవడం దీని ఉద్దేశం. ఆ అద్భుతమైన దృక్పథం పూజ్యనీయులైన 'అమ్మ' నుంచి వచ్చింది. అమ్మ ఒకసారి ఇలా అన్నారు... "కరుణ అనే పదాన్ని కేవలం ఒక మాటగా కాకుండా ఆచరణాత్మక మార్గంగా మనం మలచుకోగలిగితే, ప్రపంచంలోని తొంభై శాతం మానవతాపరమైన సమస్యలను పరిష్కరించగలుగుతాము." ఎంతటి శక్తివంతమైన మాట అది. జ్ఞానం మనకు నైపుణ్యాలను ఇస్తుంది. సాంకేతికత మనకు శక్తిని ఇస్తుంది. కానీ కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుంది.అదే అమృత ప్రతి విద్యార్థికీ నేర్పే అత్యున్నత పాఠం.

## విద్య అంతిమ లక్ష్యం జ్ఞానాన్ని పంచడమే

ఈరోజు మీరు ఈ ప్రాంగణం నుంచి బయటకు అడుగుపెడుతున్నప్పుడు, ఈ లోకం మీ జ+ూా గురించి గానీ లేదా మీ బంగారు పతకాల గురించి గానీ అడగదు. "మీరు ఎలాంటి మార్పు తీసుకువచ్చారు?" అని మాత్రమే అడుగుతుంది. యువతకు మంచి వృత్తి జీవితం (ఝుతీవవతీ) ముఖ్యం. విజయం ముఖ్యం. కానీ మీ జ్ఞానం మరొకరి జీవితాన్ని మెరుగుపరిచినపుడే నిజమైన విజయం. అదే విద్య అసలైన లక్ష్యం. భారతదేశాన్ని మార్చిన వ్యక్తుల గురించి ఆలోచించినప్పుడు మనకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గుర్తుకొస్తారు. ఆయన సంపన్న కుటుంబం నుంచి రాలేదు.

- (మిగతా వివరాలు 4లో)







# వైఫల్యాలను చూసి భయపడొద్దు

(3వ పేజీ తరువాయి)

ఆయన జీవితం సాఫీగా సాగలేదు. కానీ ఆయనకు ఒక గొప్ప కల ఉండేది. తన భవిష్యత్తును నిర్ణయించే అవకాశాన్ని ఆయన ఎప్పుడూ తన పరిస్థితులకు ఇవ్వలేదు. ఆయన జీవితం మనకు ఒక సులభమైన పాఠాన్ని నేర్పుతుంది. మీరు ఎక్కడ మొదలుపెట్టారన్నది ముఖ్యం కాదు. మీరు ఎక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నదే ముఖ్యం.

## నైపుణ్యంపై దృష్టి సారించండి

జీవితం తరచుగా మీకు రెండు మార్గాలను చూపిస్తుంది. ఒక మార్గం సులభంగా ఉంటుంది. మరొకటి కష్టంగా ఉంటుంది. జీవితంలో ఉన్నత స్థితికి చేరాలంటే మిమ్మల్ని సవాలు చేసే మార్గాన్ని ఎంచుకోండి. ఎందుకంటే ప్రతి గొప్ప ఆవిష్కరణ... ప్రతి గొప్ప సంస్థ... ఏదైనా భిన్నంగా చేసే ధైర్యం గల వ్యక్తితోనే మొదలయ్యాయి. మీ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్న తరుణంలో మీకు ఒక సూచన చేయాలనుకుంటున్నాను. విజయం కోసం పరుగులు తీయకండి. అత్యుత్తమ నైపుణ్యం (వఞఎవశ్రీశ్రీవఅఎవ) సాధించడంపై దృష్టి పెట్టండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది. నేర్చుకోవడం ఎప్పుడూ ఆపకండి. ఈ రోజు మీరు పొందుతున్న డిగ్రీ మీ విద్యాభ్యాసానికి ముగింపు కాదు. అది కేవలం ఒక ఆరంభం మాత్రమే. ప్రపంచం ప్రతిరోజూ మారుతూనే ఉంటుంది. నిరంతరం నేర్చుకుంటూ ఉండండి. కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండండి. వినమ్రంగా ఉండండి.

## యువత కలల సాకారానికి అండగా నిలుస్తాం

భారతదేశానికి గర్వకారణమయ్యేలా ఏదైనా ఒక దానిని నిర్మించాలని కలలు కనండి. అది ఒక కంపెనీ కావచ్చు, కొత్త సాంకేతికత కావచ్చు, పరిశోధనలో ఒక గొప్ప పురోగతి కావచ్చు లేదా ఏదైనా సామాజిక కార్యక్రమం కావచ్చు. భారతదేశపు తదుపరి గొప్ప కంపెనీల్లో కొన్ని ఇక్కడే ఆరంభమవుతాయని నేను ఆశిస్తున్నాను. వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మీ జ్ఞానాన్ని ఉపయోగించాలని కోరుతున్నాను. భవిష్యత్తుకు మీ ఆలోచనలు అవసరం. మీ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. ప్రతి గొప్ప కంపెనీ ఒక ఆలోచనతోనే ప్రారంభమైంది. ప్రతి గొప్ప ఆవిష్కరణ ఒక కలగా మొదలైంది.









ప్రతి గొప్ప నాయకుడు ఒకప్పుడు ఇలాంటి హాలులో కూర్చున్న విద్యార్థే. కాబట్టి గొప్పగా కలలు కనండి, కష్టపడి పనిచేయండి, నిరంతరం నేర్చుకోండి కఠినమైన మార్గాన్ని ఎంచుకోవడానికి ఎప్పుడూ వెనుకాడకండి. మీ అందరికీ గొప్ప విజయం లభించాలని కోరుకుంటున్నాను. మీరు మీ తల్లిదండ్రులకు గర్వకారణం కావాలి. మీ ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలి. మీ విశ్వవిద్యాలయానికి గర్వకారణం కావాలి. అలాగే మీ దేశానికి గర్వకారణం కావాలి. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిప్రదాతలుగా నిలవాలి. ఈ రోజు మీరు ఒక డిగ్రీతో ఈ ప్రాంగణం వెళ్తున్నారు. మీరు ధైర్యంతో వెళ్తారని నేను ఆశిస్తున్నాను. గొప్పగా కలలు కనే ధైర్యం. ఎవరూ వెళ్లని కొత్త మార్గంలో పయనించే ధైర్యం. విఫలమైనా వెరవని ధైర్యం. మళ్లీ కొత్తగా ప్రారంభించే ధైర్యం. అన్నిటికంటే ముఖ్యంగా... సమాజంలో మార్పు తీసుకువచ్చే ధైర్యం కలిగి ఉండాలని నేను కోరుకుంటున్నాను. నేటి నుంచి ఇరవై ఏళ్ల తర్వాత... మీరు 'అమృత'కు తిరిగి రావాలని కోరుతున్నాను. విద్యార్థులుగా కాదు... పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఉపాధ్యాయులుగా, ఆవిష్కర్తలుగా, ప్రజా నాయకులుగా మీరు తిరిగి రావాలి. మీరు తిరిగి వచ్చినప్పుడు... ఇక్కడ కూర్చున్న ప్రతి విద్యార్థీ మిమ్మల్ని చూసి "నేనూ వారిలాగే కావాలి" అని స్ఫూర్తిపొందాలి. అదే మీ అత్యున్నత సాధన అవుతుంది. అదే మీ గొప్ప విజయం అవుతుంది. అదే మీరు వదిలి వెళ్లే గొప్ప వారసత్వం అవుతుంది. 2026 బ్యాచ్ పట్టభద్రులకు అభినందనలు. ప్రపంచం మీ కోసం వేచి ఉంది. బయటకు వెళ్లండి... గొప్పగా కలలు కనండి. కరుణతో సేవ చేయండి. నిజాయితీతో నాయకత్వం వహించండి. ప్రపంచాన్ని మార్చే ట్రెండ్ సెట్టర్లు కావాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో అమృత విశ్వవిద్యా పీఠం, అమృత యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయేంద్రజీ, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ స్వామి నిజామృతానందపురిజీ, అమరావతి క్యాంపస్ రిజిస్ట్రార్ విపిన్ నాయర్, డీన్ సీకే జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.
















## విశాఖలో పీవీ సింధు అకాడమీకి

# మంత్రి లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం అరిలోవ ప్రాంతంలోని తోట గరువులో భారతదేశ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తలపెట్టిన సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ నిర్మాణ పనులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం భూమి పూజ చేశారు. ముందుగా తోటగరువులోని అకాడమీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు పీవీ సింధు, ఆమె కుటుంబ సభ్యులు, టీడీపీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పీవీ సింధు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలతో కలిసి సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అకాడమీ భవన నమూనాతో పాటు క్రీడాకారులకు అందుబాటులోకి రానున్న అత్యాధునిక సౌకర్యాలు, వసతుల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అకాడమీపై రూపొందించిన ఏవీని వీక్షించారు. అందరితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండీ ఎస్.భరణి, గ్రీన్‌కో ఎనర్జీ ఎఫిషియన్సీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చలమలశెట్టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.














చైతన్యరథం

## భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దే వేదికగా

# పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ

- ఏపీ స్పోర్ట్స్ విజన్ సాకారంలో సింధు సహకారం కావాలి
- క్రీడాకారులకు అవసరమైన సంపూర్ణ మద్దతు అందిస్తాం
- పిల్లలు క్రీడల్లో పాల్గొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- విశాఖలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి లోకేష్




విశాఖపట్నం (చైతన్యరథం): వేలాది మంది భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దే వేదికగా పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ నిలుస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో పీవీ సింధు స్పోర్ట్స్ అకాడమీ నిర్మాణ పనులకు భూమి పూజ అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల క్రితం భారత జట్టు జెర్సీ ధరించాలని కలలు కన్న ఒక చిన్నారి ఉండేది. ప్రతి ఉదయం హైదరాబాద్ నగరం ఇంకా నిద్రలోనే ఉండగా... ఆమె అప్పటికే కోర్టులో సాధన ప్రారంభించేది. సాధన చేసేది. పాఠశాలకు వెళ్లేది. తిరిగొచ్చి మళ్లీ సాధనచేసేది. అప్పుడు కెమెరాలు లేవు, వార్తల్లో ఆమె పేరు లేదు, పతకాలు కూడా లేవు. ఉన్నది ఒక్కటే... క్రమశిక్షణ, త్యాగం. నిన్నటి కంటే ఈరోజు మరింత మెరుగ్గా మారాలనే అచంచల సంకల్పం. ఈరోజు ప్రపంచమంతా ఆమెను ఒలింపిక్ పతక విజేతగా, ప్రపంచ ఛాంపియన్‌గా, భారతదేశపు అత్యంత గొప్ప క్రీడా దిగ్గజాల్లో ఒకరిగా గుర్తిస్తోంది. మనం గర్వంగా ఆమెను మన సోదరి పీవీ సింధు అని పిలుస్తున్నాం.

### పీవీ తల్లిదండ్రుల త్యాగం ఎనలేనిది

ప్రజలు పతకాన్ని చూస్తారు. కానీ ఆ పతకం వెనుక ఉన్న ప్రయాణాన్ని ఎప్పుడూ చూడరు. ప్రతి ఛాంపియన్ వెనుక ఎదురు చూసిన ఒక తల్లి ఉంటుంది. నమ్మకం కోల్పోని ఒక తండ్రి ఉంటారు. ఎప్పుడూ వెనుకంజ వేయని ఒక కోచ్ ఉంటారు. ఈ రోజు పీవీ రమణకి, పి.విజయకి నా హృదయపూర్వక వందనాలు తెలియజేస్తున్నాను. వారు ఒలింపిక్ పతకాలు గెలవలేదు. కానీ భారతదేశానికి ఒక ఒలింపిక్ ఛాంపియన్‌ను అందించారు. అలాగే ప్రతి కోచ్‌కు కూడా నా వందనం. ఎందుకంటే ఛాంపియన్లు ఒక్క రాత్రిలో తయారుకారు. వారిని సహనం, క్రమశిక్షణ, అచంచల విశ్వాసంతో తీర్చిదిద్దుతారు.

### వేలాది మంది భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దే వేదిక పీవీ సింధు అకాడమీ

కొన్ని వారాల క్రితం వివిధ అంతర్జాతీయ క్రీడా పోటీల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించబోతున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన క్రీడాకారులందరినీ కలిసే అవకాశం నాకు లభించింది. ఆ సాయంత్రం సింధు కూడా ఎంతో ఆప్యాయంగా మాతో కలిసి విందులో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆమె చెప్పిన ఒక మాట నా మనసులో బలంగా నిలిచిపోయింది. తాను ఇప్పుడు 19 ఏళ్ల యువ క్రీడాకారిణిని కాదన్నారు. ఆ మాట నన్ను ఎంతో ఆలోచింపజేసింది. ఎందుకంటే.. ఆమె లక్ష్యం ఇప్పుడు కేవలం పతకాలు గెలవడమే కాదు. తాను చేసిన ఈ ప్రయాణాన్ని, తాను పొందిన అనుభవాన్ని ఎలా ఒకవ్యవస్థగా రూపుదిద్దాలి, వాటిని తర్వాతి తరాలకు ఎలా అందించాలన్నదే ఆమె ఆలోచన. తన లెగసీని ఎలా కొనసాగించాలి, తన నుంచి ప్రేరణ పొందిన తరతరాల క్రీడాకారులు ఎదగాలంటే ఏం చేయాలనే దిశగా ఆమె ఆలోచిస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే విశాఖపట్నాన్ని క్రీడా రంగంలో ఒక గొప్ప కేంద్రంగా మార్చగలమనే విశ్వాసం ఆమెకు ఉంది. అందుకే ఈ రోజు వారందరూ మీ అందరి ముందుకు వచ్చి నిలబడ్డారు.

ఈరోజు మనం కేవలం ఒక భవనానికి శంకుస్థాపన చేయడం లేదు. వేలాది మంది భవిష్యత్ ఛాంపియన్ల జీవిత ప్రయాణానికి తొలి అధ్యాయాన్ని లిఖిస్తున్నాం. బహుశా తదుపరి ఒలింపిక్ ఛాంపియన్ ఇక్కడే మన మధ్య కూర్చుని ఉండవచ్చు. తాను ఒక రోజు ప్రపంచ వేదికపై నిలుస్తానని ఆచిన్నారికే ఇంకా తెలియకపోవచ్చు. ఆ సామర్థ్యాన్ని గుర్తించే అవకాశం ఆ చిన్నారికి కల్పించడం మనందరి బాధ్యత.

### పీవీ సింధు వ్యక్తిగత కల అందరి కలగా మారింది

ప్రపంచంలోని అగ్ర శ్రేణి క్రీడా దేశాలన్నింటిలో ఒక విషయం మాత్రం కామన్‌గా కనిపిస్తుంది. వారు ఛాంపియన్లు జన్మించాలని ఎదురుచూడరు. ఛాంపియన్లు తయారయ్యే వాతావరణాన్ని సృష్టిస్తారు. ఆస్ట్రేలియా ఆస్ట్రేలియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌ను నిర్మించింది. ఖతార్ ప్రపంచ ప్రఖ్యాత ఆస్పైర్ జోన్‌ను అభివృద్ధి చేసింది. ఇండియా ఇన్‌స్పైర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థలు తమ దేశాలకు గర్వకారణమైన అనేక మంది క్రీడాకారులను తీర్చిదిద్దాయి. ఎందుకంటే గొప్ప దేశాలకు ఒక సత్యం తెలుసు. ఒలింపిక్ పతకాలను క్రీడాకారులు గెలుస్తారు... కానీ ఒలింపిక్ కలలకు పునాది వేసేది సంస్థలే. ఈ అకాడమీ కూడా ఒక కలతోనే ప్రారంభమైంది.అది సింధు హృదయానికి ఎంతో దగ్గరైన ఒక కల.కానీ ఆ కలను ఆమె మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పంచుకున్నప్పుడు, ఆయన ఆమెను కేవలం బ్యాడ్మింటన్ మాత్రమే ఎందుకని ఒక సింపుల్ క్వశ్చన్ అడిగారు. ప్రతి క్రీడలోని పిల్లలు నేర్చుకునేలా, శిక్షణ పొందేలా, అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ఒక కేంద్రాన్ని ఎందుకు నిర్మించకూడదని ప్రశ్నించారు.ఆఒక్క ప్రశ్న అన్నింటినీ మార్చేసింది. ఒక వ్యక్తిగత కల అందరి కలగా మారింది. ఒక భాగస్వామ్య దార్శనికతగా రూపుదిద్దుకుంది.

### అన్ని రకాల క్రీడలకు నిలయంగా పీవీ సింధు అకాడమీ

ఒక భవనాన్ని నిర్మించడం, ఒక శాశ్వత వారసత్వాన్ని నిర్మించడం మధ్య ఉన్న తేడా అదే. ఈ రోజు ఇది కేవలం ఒక బ్యాడ్మింటన్ అకాడమీ మాత్రమే కాదు. ఇది బ్యాడ్మింటన్‌కు, స్విమ్మింగ్‌కు, జిమ్నాస్టిక్స్‌కు, షూటింగ్‌కు, వెయిట్‌లిఫ్టింగ్‌కు, బాస్కెట్‌బాల్‌కు, ఫుట్‌బాల్‌కు వేదికగా నిలవనుంది. అంకితభావంతో ఈ గడప దాటి లోపలికి అడుగుపెట్టి జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యంతో బయటకు వచ్చే ప్రతి యువ క్రీడాకారుడికి ఒక నిలయంగా నిలుస్తుంది. క్రీడలపై మక్కువతో ఈ ప్రాంగణంలో అడుగుపెట్టే ప్రతి యువ క్రీడాకారుడు స్పష్టమైన లక్ష్యం, ఆత్మవిశ్వాసంతో బయటకు వెళ్లేలా తీర్చిదిద్దడమే మా సంకల్పం. ఈ దార్శనికతకు ప్రతిరూపంగానే ఈ క్యాంపస్‌లో ప్రతిపాదించిన మల్టీ-స్పోర్ట్స్ సెంటర్ రూపుదిద్దుకుంటోంది.

### భవిష్యత్ ఛాంపియన్ల గమ్యస్థానంగా ఏపీ నిలుస్తుంది

ఇన్నేళ్లుగా భారతదేశ యువ క్రీడాకారులు ప్రపంచంలోని గొప్ప క్రీడా సంస్థల్లో శిక్షణ పొందేందుకు విదేశాల వైపు చూశారు. భారతదేశం నలుమూలల నుంచి యువ క్రీడాకారులు... తాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అందమైన విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న పీవీ సింధు సెంటర్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌లో శిక్షణ పొందాలని కోరుకుంటున్నామని చెప్పే రోజు కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఆ రోజు వచ్చినప్పుడు నాకు ఎంతో గర్వంగా ఉంటుంది. ఎందుకంటే అప్పటికి ఆంధ్రప్రదేశ్ కేవలం ఛాంపియన్లను తయారుచేసే రాష్ట్రంగా మాత్రమే కాకుండా భవిష్యత్ ఛాంపియన్లు తమ కలలను సాకారం చేసుకోవడానికి దేశం మొత్తం నుంచి వచ్చే గమ్యస్థానంగా కూడా గుర్తింపు పొందుతుంది.

### భవిష్యత్ తరాలకు పీవీ సింధు బాసటగా నిలుస్తున్నారు

భారతదేశానికి ఎన్నో పతకాలు అందించినందుకు మాత్రమే కాకుండా భవిష్యత్ తరానికి తిరిగి అందించాలనే గొప్ప సంకల్పాన్ని ఎంచుకున్నందుకు పీవీ సింధుకు నా హృదయపూర్వక అభినందనలు. ఈ మహత్తర దార్శనికతను సాకారం చేయడానికి అంకితభావంతో కృషిచేస్తున్న దత్తాని కూడా అభినందిస్తున్నాను. అలాగే ఈ అకాడమీ ఒకే క్రీడకు పరిమితం కాకుండా, ఒకే క్రీడాకారుడి వరకే ఆగిపోకుండా, ఒకే తరం వరకే పరిమితం కాకుండా, విస్తృత దార్శనికతతో ముందుకు సాగేందుకు ప్రోత్సహించిన గౌరవ సీఎం చంద్రబాబునాయుడికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. అదే నిజమైన నాయకత్వం.

### విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం

ప్రతి చిన్నారి డాక్టర్ కాలేడు, ప్రతి చిన్నారి ఇంజనీర్ కాలేడు. ప్రతి చిన్నారి శాస్త్రవేత్త కాలేడు. అలాగే ప్రతి చిన్నారి ఒలింపియన్ కూడా కాలేడు. కానీ ప్రతి చిన్నారి ఒక ప్రత్యేకమైన ప్రతిభతోనే జన్మిస్తుంది. ప్రతి చిన్నారిలో దాగిఉన్న సహజ ప్రతిభను గుర్తించేందుకు దోహదపడటం ఒక మంచి విద్యావ్యవస్థ, ఒక మంచి ప్రభుత్వ బాధ్యత.అదే మానిబద్ధత. విద్యాశాఖ మంత్రిగా విద్య, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నాం. తరగతి గది జ్ఞానాన్ని పెంపొందిస్తుంది. ఆటస్థలం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. తరగతి గది ఎలా ఆలోచించాలో నేర్పుతుంది. ఆటస్థలం ఎలా పోరాడాలో నేర్పుతుంది. ఈరెండూ ముఖ్యమైనవే. అందుకే మన పాఠశాలల్లో నో బ్యాగ్ డేను ప్రవేశ పెట్టాం. ఎందుకంటే జీవితంలో అత్యంత విలువైన కొన్ని పాఠాలు బల్ల ముందు కూర్చొని నేర్చుకోలేం. వాటిని ఆట స్థలంలోనే నేర్చుకుంటాం.

### క్రీడలతో క్రమశిక్షణ అలవడుతుంది

క్రీడలు కేవలం పతక విజేతలను మాత్రమే తయారు చేయవు. మంచి వ్యక్తిత్వం కలిగిన మనుషులను కూడా తీర్చిదిద్దుతాయి. విజయానికి ముందు క్రమశిక్షణ నేర్పుతాయి. విజయానికి ముందు ప్రత్యర్థుల పట్ల గౌరవాన్ని నేర్పుతాయి. విజయం తర్వాత వినయాన్ని నేర్పుతాయి. ఓటమి తర్వాత మళ్లీ లేచి నిలబడే ధైర్యాన్ని నేర్పుతాయి. అందుకే ప్రతి చిన్నారి తప్పకుండా ఒక క్రీడ ఆడాలి. ప్రతి చిన్నారి పతకం గెలిచినా, గెలవకపోయినా ఆత్మవిశ్వాసాన్ని మాత్రం తప్పకుండా గెలుచుకుంటారు.

### ఏపీ స్పోర్ట్స్ విజన్ సాకారంలో సింధు సహకారం కావాలి

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడా రంగానికి సంబంధించి మా విజన్‌ను సాకారం చేయడంలో సింధు సహకారం ఎంతో అవసరం. మహిళల క్రీడాభివృద్ధి కోసం ఎలా ముందుకు సాగాలనే అంశంపై మేం ఇప్పటికే పని చేస్తున్నాం. మరింత మంది బాలికలు, మహిళలు క్రీడల్లోకి రావాలంటే ఏం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నాం. అది అంత సులభం కాదని తెలుసు. మీ తండ్రి వాలీబాల్ క్రీడాకారుడు కావడంతో మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్మి ప్రోత్సహించారు. కానీ ప్రతి బాలికకు అలాంటి ప్రోత్సాహం లభించదు. అందుకే ముఖ్యంగా బాలికలు క్రీడల్లో రాణించేలా వారికి అనుకూలమైన వాతావరణం, స్పోర్ట్స్ ఎకో సిస్టమ్ నిర్మించడం అత్యంత అవసరం. ఆ మార్పునకు సింధు ఒక కీలక ప్రేరణగా ఒక్కరికి మాత్రమే కాదు, తరతరాల మహిళలకు స్ఫూర్తినిస్తూ క్రీడలను కూడా ఒక గొప్ప వృత్తి అవకాశంగా చూడగలిగేలా వారిలో ఆత్మవిశ్వాసం నింపాలి. అందుకే సమగ్ర క్రీడా విధానంతో పాటు బలమైన స్పోర్ట్స్ ఎకో సిస్టం నిర్మించడంలో మీతో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నాను.

### యువ క్రీడాకారులకు అవసరమైన సంపూర్ణ మద్దతు అందిస్తాం

ఏపీ క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తాం. మీకు ఎప్పుడైనా, ఏ సహాయం అవసరమైనా మా తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. శాప్ చైర్మన్ రవినాయుడు విశ్వవిద్యాలయ రాజకీయాల నుంచి వచ్చినప్పటికీ, క్రీడల ప్రాముఖ్యతను, మా గౌరవ ముఖ్యమంత్రి దూరదృష్టిని బాగా అర్థం చేసుకున్నారు. అందువల్ల మీకు అవసరమైన ప్రతి సహాయానికీ మేం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాం. ఏ చిన్నారి కూడా అవకాశం లేకపోవడంతో ప్రతిభ కోల్పోకూడదని మేం బలంగా విశ్వసిస్తున్నాం. అందుకే మేం మీ వెన్నంటే ఉంటాం. ప్రపంచాన్ని జయించండి. ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలవండి. భారతదేశానికి కీర్తి తీసుకురండి.

### ప్రతి మెడల్ వెనుక తల్లిదండ్రుల త్యాగం, కోచ్ అంకితభావం దాగి ఉంటాయి

ఇక్కడఉన్న చిన్నారుల తల్లిదండ్రులకు నాహృదయపూర్వక ధన్యవాదాలు. ఎందుకంటే ప్రపంచం ఒక ఛాంపియన్‌ను చూసే ముందు.. తల్లిదండ్రులు తమ బిడ్డలోని కలనుచూస్తారు. ప్రతి కోచ్‌కూ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎందుకంటే మీరు కేవలం ఒక క్రీడను మాత్రమే బోధించరు. ఆత్మవిశ్వాసాన్ని నిర్మిస్తారు. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతారు. కొన్నిసార్లు ఒక జీవితాన్నే మలుస్తారు. ప్రతి మెడల్‌పై ఒక క్రీడాకారుడి పేరు మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆ ప్రతి పతకం వెనుక ఒక కుటుంబం చేసిన త్యాగం, ఒక కోచ్ అంకితభావం దాగి ఉంటాయి.

### గొప్ప క్రీడాకారులను తీర్చిదిద్దే రాష్ట్రంగా ఏపీ గుర్తింపు పొందాలి

నా డ్రీమ్ చాలా సింపుల్. ఆంధ్రప్రదేశ్ గొప్ప విద్యార్థులను తయారు చేసే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, గొప్ప పరిశ్రమలను నిర్మించే రాష్ట్రంగా మాత్రమే కాకుండా, గొప్ప క్రీడాకారులను తీర్చిదిద్దే రాష్ట్రంగా కూడా గుర్తింపు పొందాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. ప్రతి పాఠశాల క్రీడలను ఒక పండుగలా జరుపుకోవాలి. ప్రతి ఆడపిల్ల ఆత్మవిశ్వాసంతో ఆట స్థలంలో అడుగుపెట్టాలి. ప్రతిచిన్నారిని సింధు చేయగలిగితే... నేను కూడా చేయగలననే నమ్మకంతో ముందుకు సాగాలి. ఒక రోజు ఒక చిన్నారి ఈ అకాడమీ గేటు దాటి... ఆశ అనే ఒకే ఒక్క సంపదతో లోపలికి అడుగుపెడతాడు. కొన్ని సంవత్సరాల తర్వాత అదే చిన్నారి త్రివర్ణపతాకాన్ని చేబట్టి ఒలింపిక్ స్టేడియం లోకి అడుగుపెట్టవచ్చు. ప్రపంచం ఆ పతకాన్ని చూసి సంబరాలు చేసుకుంటుంది.భారతదేశం ఆ విజయాన్ని చూసి గర్విస్తుంది. కానీ ఆప్రయాణం ఎక్కడ ప్రారంభమైందో మనం మాత్రం ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. ఒక కలతో, నమ్మకంతో నిలిచిన ఒక కుటుంబంతో, దారిచూపిన కోచ్‌లతో, అవకాశాలను సృష్టించిన ఒక ప్రభుత్వంతో చిన్నగా ఆలోచించవద్దని ఎప్పుడూ నిరాకరించిన ఒక అకాడమీతో ఆ ప్రయాణం ఇక్కడే ప్రారంభమైంది. పీవీ సింధుకు, దత్తాకి,పీవీ రమణకి, పి.విజయకి, ప్రతి కోచ్‌కు,ప్రతి ఆర్కిటెక్ట్‌కు, ఈ మహత్తర దార్శనికతను సాకారం చేయడానికి తోడ్పడిన ప్రతి భాగస్వామికి, తమ వంతు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు.

### కేవలం అకాడమీకి కాదు.. దేశ భావి ఛాంపియన్లకు పునాది వేశాం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున మన పిల్లలకు, పెద్ద కలలు కనే అవకాశాన్ని కల్పించే,మెరుగైన శిక్షణ పొందే అవకాశాన్ని అందించే మరింత ధైర్యంగా పోటీపడే వేదికను కల్పించే, భారతదేశానికి గర్వకారణంగా నిలిచే ప్రతికార్యక్రమానికి మేం ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని మీకు హామీ ఇస్తున్నాను. ఎందుకంటే ఈ రోజు మనం కేవలం ఒక క్రీడా అకాడమీకి శంకుస్థాపన చేయలేదు. భారతదేశ భావి ఛాంపియన్లకు బలమైన పునాదిని వేశాం. ఒక ఛాంపియన్ గొప్ప వారసత్వం అతని మెడలో వేలాడే పతకం కాదు, ఒక చిన్నారి హృదయంలో వెలిగించే కల అని మంత్రి లోకేష్ చెప్పారు.

# ఏఐ, డిజిటల్ సేవలకు చిరునామాగా విశాఖ

## ఐబీఎం 'ఫ్యూచర్‌నౌ' సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేష్




విశాఖపట్నం (చైతన్యరథం): ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం విశాఖపట్నంలో తన నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ (FutureNow Centre)ను ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ సేవలకు మద్దతుగా విశాఖ ఇసుకతోట జంక్షన్‌లోని లాన్సమ్ స్క్వేర్ భవనంలో ఐబీఎం సంస్థ ఏర్పాటుచేసిన ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఐబీఎం ఇండియా, సౌత్ ఏసియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్‌తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐ గవర్నెన్స్ ఇంటెలిజెన్స్, కెమికల్స్ అండ్ పెట్రోలియం ఇండస్ట్రీ ఆపరేషన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐ (AI) ఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవవనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలు అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు (AI), హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా & అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదే విధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ప్లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఇది ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.

### ఫ్యూచర్ రెడీ టెక్నాలజీ వర్క్ ఫోర్స్ అభివృద్ధే లక్ష్యం

భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక కేంద్రాల్లో ఆవిష్కరణలు, సేవల సామర్థ్యాలను విస్తరించాలన్న ఐబీఎం లక్ష్యానికి ఈ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రతీకగా నిలుస్తోంది. విస్తృత సాంకేతిక ప్రతిభ, బలమైన విద్యా సంస్థలు, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పర్యావరణ వ్యవస్థతో విశాఖపట్నం ప్రపంచ ఖాతాదారుల అవసరాలను తీర్చేందుకు అనువైన కేంద్రంగా ఎదుగుతోంది. ఈ సెంటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఐబీఎం తన కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సాంకేతిక నైపుణ్యాలున్న మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలి

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటునందిస్తోంది. మా లక్ష్యం, కేవలం సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడం మాత్రమే కాదు, నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఆంధ్రప్రదేశ్ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను మేం స్వాగతిస్తున్నాం. ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామన్నారు.

### ప్రపంచ ఆవిష్కరణల గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దుతాం

ఈ సందర్భంగా ఐబీఎం ఇండియా, సౌత్ ఏసియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్ మాట్లాడుతూ... వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనలో భారతదేశానికి డిజిటల్ యుగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే అపూర్వ అవకాశం ఉంది. ప్రతిభ, ఆవిష్కరణలు, సాంకేతిక సామర్థ్యాలను సమన్వయం చేసుకుంటూ ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఐబీఎంలో మేం, మా ఖాతాదారులు ఏఐతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అందిపుచ్చుకుని దీర్ఘకాలిక విలువను సృష్టించేందుకు అవసరమైన సామర్థ్యాలను నిర్మించడానికి కట్టుబడి ఉన్నాం. విశాఖపట్నంలోని ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ఏర్పాటు ఇందుకు నిదర్శనం. అలాగే ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, సాంకేతిక సేవల కేంద్రంగా భారతదేశ స్థాయిని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

### యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ఇండియా మేనేజింగ్ పార్ట్‌నర్ ఉషా శ్రీకాంత్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రతిభ, బలమైన విద్యాసంస్థలు,టెక్నాలజీ ఎకో సిస్టమ్ వల్ల ప్రపంచ ఖాతాదారుల డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ అవసరాలకు మద్దతు ఇచ్చే కీలక కేంద్రంగా మారుతోంది. ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ ద్వారా అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను స్థానిక ప్రతిభతో సమన్వయం చేస్తాం. ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌ను వేగవంతం చేయడంతోపాటు, స్థానిక యువతకు మరింత మెరుగైన ఉపాధిఅవకాశాలను సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రస్తుతం ఐబీఎం కన్సల్టింగ్ భారతదేశంలోని అహ్మదాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై,కోయంబత్తూరు, గురుగ్రామ్, హైదరాబాద్, కొచ్చి, కోల్‌కతా,లక్నో, ముంబై, మైసూరు, నోయిడా, పుణె, విశాఖపట్నం సహా 15 ప్రాంతాల నుంచి ఫ్యూచర్‌నౌ సెంటర్లు నిర్వహిస్తోంది.

ఐబీఎం ప్రపంచవ్యాప్తంగా హైబ్రిడ్ క్లౌడ్, ఏఐ, వ్యాపార సేవల రంగాల్లో అగ్రగామి సంస్థ. 175కి పైగా దేశాల్లోని సంస్థలు తమ డేటా నుంచి విలువైన సమాచారాన్ని పొందడం, వ్యాపార ప్రక్రియలను సరళీకృతం చేయడం,వ్యయాలను తగ్గించడం, పోటీ సామర్థ్యాన్ని పెంచుకోవడంలో ఐబీఎం సేవలను వినియోగిస్తున్నాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్, టెలి కమ్యూనికేషన్స్, హెల్త్ కేర్ వంటి కీలక మౌలిక సదుపాయాల విభాగాల్లోని వేలాది ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తమ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్స్‌ను వేగంగా, సమర్థంగా, భద్రంగా అమలు చేసేందుకు ఐబీఎం హైబ్రిడ్ క్లౌడ్ ప్లాట్‌ఫాం, రెడ్‌హ్యాట్ ఓపెన్ షిఫ్ట్‌ను వినియోగిస్తున్నాయి. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన క్లౌడ్ సొల్యూ షన్స్, వ్యాపార సేవల రంగాల్లో ఐబీఎం అందిస్తున్న వినూత్న సాంకేతికత వినియోగదారులకు సౌలభ్య వంతమైన, అనువైన పరిష్కారాలను అందిస్తోంది.అంతకుముందు ఐబీఎం సిబ్బందితో మంత్రి మాట్లాడారు. అందరూ గర్వపడే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐబీఎంకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.














# అమరావతికి వచ్చి అభివృద్ధి చూడాలి

- వైసీపీ నేతలు బుద్ధిలేకుండా మాట్లాడుతున్నారు
- హోంమంత్రి వంగలపూడి అనిత
- మంత్రులతో కలిసి నిర్మాణాల పరిశీలన






అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం అమరావతిలో కనిపిస్తుంది..మంత్రి నారాయణ ఆధ్వర్యంలో అమరావతి నిర్మాణ పనులు చాలా బాగా జరుగుతున్నాయని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ఎలా ఉండ నుందో అమరావతి చూస్తే అర్థం అవుతుంది..బుద్ధిలేకుండా కొంతమంది మావిగన్ అని గందరగోళం చేస్తున్నారని మండిపడ్డారు. రాజధానిలో మంత్రులు నారాయణ, కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి బుధవారం పర్యటించారు. మంత్రుల బంగ్లా లు, ఐకానిక్ టవర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు పరిశీలించారు. అమరావతి నిర్మాణ పనులను తోటి మంత్రులకు నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి అహర్నిశలు కష్టపడుతు న్నారంటూ మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఇక్కడికి వస్తే అమరావతి అభివృద్ధి ఏమిటో చూపిస్తాం. డిసెంబర్ నాటికి అమరావతిలో 4,000 ఇళ్లు ప్రభుత్వానికి అందజేస్తామని నారాయణ చెప్పారు. రాజధానితో రైతులు, ఉద్యోగులు, కార్మికులు ఎమోషన్‌తో కనెక్ట్ అయి ఉన్నారని వివరించారు. గొడ్డలి పార్టీ నాయకులు అమరావతిలో లోపాలు వెతికే పనిలో ఉన్నారని మండిపడ్డారు. రాత్రింబవళ్లు అమరావతి కోసం కష్టపడి పనిచేస్తున్న మంత్రి నారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలంతా అమరావతికి వచ్చి ఇక్కడ జరిగే అభివృద్ధి చూడాలని కోరారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి రాజధానికి మంచి ప్రణాళికతో ముందుకెళుతున్నారని వివరించారు. అమరావతి నిర్మాణాలు చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో దూరదృష్టితో ఆలోచించి ఇలాంటి రాజధాని కట్టడం అనేది చాలా మంచి ఆలోచన. సీఎం చంద్ర బాబు ముందు చూపుతో అమరావతి నిర్మాణ జరుగుతుంది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల నిర్మాణాలు పూర్తయ్యాయి.

త్వరలోనే ఇతర భవనాలు కూడా పూర్తవుతాయని తెలిపారు. మన అమరావతిని అందరూ గర్వించేలా సీఎం చంద్రబాబు నిర్మిస్తు న్నారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఉండేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు.

# అగ్రిగోల్డ్ కేసుల విచారణకు ప్రత్యేక కోర్టు

- బాధితులకు న్యాయం చేస్తాం
- మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15లోపు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇప్పటివరకు మూడు సమావే శాలు నిర్వహించినట్లు చెప్పారు. అగ్రిగోల్డ్ డిపాజిటర్ల సమస్య పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ఆస్తుల్లో ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 20 వేల ఎకరాల భూమి ఉందని, అందులో 6 వేల ఎకరాలకు పైగా భూమిని వేలం వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. త్వరగా ఆక్షన్ ప్రక్రియ ప్రారంభిం చాలని సీఐడీ అధికారులను కోరినట్లు వెల్లడించారు. గత సమావే శంలో అగ్రిగోల్డ్‌కు సంబంధించిన చర ఆస్తుల విషయంలో పోలీసు శాఖకు అవసరమైన ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు.

అగ్రిగోల్డ్‌లో సుమారు 5 లక్షల మంది ఏజెంట్లు పనిచేశారని, ప్రజల నుంచి దాదాపు రూ.6 వేల కోట్ల డిపాజిట్లు సేకరించారని మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే సుమారు రూ.3 వేల కోట్లు సేకరించినట్లు చెప్పారు. మొత్తం 18 లక్షల 57 వేల 290 మంది పేర్లతో ప్లాట్లు ఇస్తామని చెప్పి డిపాజిట్లు తీసుకున్నట్లు వివరించారు. ఈ వ్యవహారంపై లోతైన పరిశీలన జరిపి సరైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**త్వరలో ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు**

అగ్రిగోల్డ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే తొమ్మిది రాష్ట్రాల నుంచి ఏజెంట్లు వచ్చి డిపాజిట్లు సేకరించారని, ఆయా రాష్ట్రాల్లో బాండ్ల స్వీకరణ కోసం పోలీసు శాఖతో కలిసి ప్రత్యేక సెల్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియను సెప్టెంబర్ 15లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆగస్టు 11న సీఎస్‌తో సమా వేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15లోపు ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఆస్తుల వేలానికి సంబంధించిన విధివిధానాలను కూడా త్వరలో ఖరారు చేస్తామని, దశలవారీగా అన్ని నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పర్యాటక గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతున్నాం

- ప్రపంచ దేశాలకు పర్యాటక రంగమే వారధి
- పెట్టుబడులు పెట్టి భాగస్వాములు కావాలి
- ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ పిలుపు





హైదరాబాద్(చైతన్యరథం): ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నూకసాని బాలాజీ బుధవారం హైదరాబాద్‌లో జరిగిన వరల్డ్ పీపుల్స్ అసెంబ్లీ హైదరాబాద్ ప్రతినిధి కార్యాలయ ప్రారం భోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. "ప్రపంచ సహకారం, వైద్య పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి, సుస్థిర ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం ఒక వారధి" అనే అంశంపై ప్రధానోపన్యాసం చేశారు. ప్రపంచ దేశాల మధ్య శాంతి, స్నేహం, పరస్పర అవగాహన, సాంస్కృతిక ఐక్యత, ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం అత్యంత ప్రభావవంతమైన సాధనమని పేర్కొ న్నారు. పర్యాటకం కేవలం ప్రయాణం మాత్రమే కాదని, అది దేశాలను, సంస్కృతులను, ప్రజలను కలిపే శక్తివంతమైన వారధి అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, అభివృద్ధి సంకల్పం, వినూత్న ఆలోచనలు, సాంకేతికత ఆధారిత పరిపాలన వల్ల ఏపీ పర్యాటక రంగంలో కొత్త శకం ప్రారంభమైందని పేర్కొ న్నారు. రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పర్యాటక, పెట్టుబడి, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి సంకల్పంతో ఆధునిక మౌలికసదుపాయాలు, మెరుగైన రవాణా అనుసంధానం, డిజిట ల్ గవర్నెన్స్, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలు, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యాలు, సుస్థిర పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. ఏపీటీడీసీ రాష్ట్రం లోని పర్యాటక గమ్యస్థానాలను ప్రపంచ ప్రమాణాలకు అనుగు ణంగా అభివృద్ధి చేయడానికి, కొత్త పర్యాటక సర్క్యూట్లను రూపొందించడానికి, దేశీయ విదేశీ పర్యాటకులను ఆకర్షించడా నికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరం, ప్రపంచ ప్రఖ్యాత తిరుమల, శ్రీశైలం, అమరావతి, నాగార్జునకొండ, అరకు లోయ, హార్సీ హిల్స్, లంబసింగి, గండికోట, బెలుం గుహలు, పాపికొండలు, మారేడుమిల్లి, కోరింగ మాంగ్రోవ్స్ వంటి అపారమైన ప్రకృతి, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక సంపద ఉందన్నారు.

ప్రత్యేకించి అమరావతిలోని ఐకానిక్ ధ్యాన బుద్ధ విగ్రహం, బుద్ధవనం, చారిత్రక మహాచైత్యం, నాగార్జునకొండలను సమగ్ర బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేసి అమరావతిని ప్రపంచ బౌద్ధ యాత్రా మరియు ధ్యాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యా చరణతో ముందుకుసాగుతోందని తెలిపారు. ప్రపంచ బౌద్ధ యాత్రికు లను ఆకర్షించే అత్యున్నత గమ్యస్థానంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఏపీటీడీసీ కట్టుబడి పనిచేస్తుందని వివరించారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక, బౌద్ధ, వైద్య, వెల్‌నెస్, ఎకో, అడ్వెంచర్, బీచ్, క్రూయిజ్, గ్రామీణ, గిరిజన ఎంఐసీఈ(మీటింగ్స్, ఇన్సెంటి వ్స్, కాన్ఫరెన్సెస్ అండ్ ఎగ్జిబిషన్స్) పర్యాటక రంగాలను సమగ్రం గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వైద్య పర్యాటక రంగంలో దక్షిణ భారతదేశానికి ఉన్న అంతర్జాతీయ గుర్తింపును మరింత విస్తరించి ప్రపంచస్థాయి వైద్యసేవలను పర్యాటక రంగం తో అనుసంధానం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ప్రము ఖ వైద్య పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. పర్యాటక రంగంలో కృత్రిమ మేధస్సు, డిజిటల్ టెక్నాలజీ, స్మార్ట్ డెస్టినేషన్స్, ఆధునిక సందర్శక సేవలను వినియోగించి ప్రపంచస్థాయి పర్యాటక అనుభూతిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రపం చ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు, హాస్పిటా లిటీ రంగం, వైద్యసంస్థలు, పర్యాటక సంస్థలు ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టి భాగస్వాములు కావాలని ఆహ్వానించారు.

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం భరోసా

- బీమా, సబ్సిడీ, భృతిలో విప్లవాత్మక నిర్ణయాలు
- గత ప్రభుత్వ పెండింగ్ బీమా పరిహారం చెల్లింపు
- కూటమి పాలనలో విద్యుత్ సబ్సిడీ భారీ పెంపు
- వేట నిషేధ భృతి రెట్టింపు చేసి మేలు చేశాం
- మత్స్యకారుల సంక్షేమంలో కూటమి ఆదర్శం..
- వైసీపీ నిర్లక్ష్యానికి గణాంకాలే సాక్ష్యం
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- సంక్షేమ కార్యక్రమాలపై బహిరంగ చర్చకు సవాల్



అమరావతి (చైతన్యరథం): మత్స్యకారుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని కూటమి ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు అమలు చేస్తోందని వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రతి అంశంలోనూ న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటుందని వివరించారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మత్స్యకారుల బీమా పరిహారాలను పూర్తిగా చెల్లించడం తో పాటు, బీమా పథకాన్ని విస్తరించడం, విద్యుత్ సబ్సిడీని గణనీయంగా పెంచడం, వేట నిషేధ కాల భృతిని భారీగా పెంచి అందించడం వంటి అనేక చారిత్రక నిర్ణయాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం మరణించిన మత్స్య కారుల కుటుంబాలకు అందాల్సిన బీమా పరిహారాలు, నష్టపరిహారాలను సైతం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. కుటుంబ పెద్దను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవాల్సిన సమయంలో కూడా ఆ ప్రభుత్వం మానవత్వం చూపలేకపోయింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన బీమా పరిహారాలన్నింటినీ చెల్లించి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని వివరించారు. ఈ బీమా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,56,66,000, కేంద్ర ప్రభుత్వం రూ. 4,20,00,000 వెచ్చిస్తూ, మొత్తం రూ.6,76,66,000తో మత్స్య కార కుటుంబాలకు రక్షణ కల్పిస్తోందని చెప్పారు. కేవలం సంప్రదాయ మత్స్యకారులకే కాకుండా అర్హులైన మత్స్యరంగ అను బంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధిలోకి తీసుకువచ్చి వారి కుటుంబాలకు భరోసా కల్పించే చారిత్రక నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మత్స్యకారుల బీమా పథకంలో విప్లవాత్మక మార్పులు తీసు కొచ్చామని, గతంలో 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు ఉన్న మత్స్యకారులకు మాత్రమే బీమా వర్తించేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వయోపరిమితిని 18 నుంచి 70 ఏళ్లకు పెంచి మరింత మంది మత్స్యకారులకు భరోసా కల్పిం చామని చెప్పారు. గతంలో ఈ పథకం కేవలం సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులకు మాత్రమే పరిమితమై ఉండేది. ప్రస్తుతం సముద్ర మత్స్యకారులతో పాటు లోతట్టు ప్రాంతాల్లో చేపల వేట, చేపల పెంపకంపై ఆధారపడిన మత్స్యకారులకు కూడా బీమా వర్తించేలా విస్తరించామని వివరించారు. గతంలో సుమారు 1.30 లక్షల కుటుంబాలకు మాత్రమే రూ.5 లక్షల బీమా సౌకర్యం అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం పథకాన్ని విస్తరించి సుమారు రూ.8 లక్షల మంది వరకు బీమా రక్షణ కల్పించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వంలో వేట చేస్తున్న సమయంలో మరణించినప్పుడే రూ.5 లక్షల బీమా పరిహారం లభించేది. కానీ కూటమి ప్రభుత్వం ఆ పరిమితిని తొలగించి ఫిషింగ్ కార్యకలాపాల్లో ఉన్న సమయంలో అయినా, ఇంటి వద్ద ఉన్నప్పుడైనా, ఏ కారణంతో మరణించినా అర్హులైన మత్స్యకార కుటుంబాలకు రూ.5 లక్షల బీమా ప్రయోజనం అందే లా చారిత్రక నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. గతంలో ఈ పథకం ప్రత్యక్షంగా చేపలవేటలో పాల్గొనే మత్స్యకారులకు మాత్ర మే పరిమితమై ఉండేదని, ఇప్పుడు రొయ్యల పరిశ్రమలు, ఫీడ్ పరిశ్రమలు, రొయ్యలు, చేపల చెరువులు తదితర మత్స్య రంగ అనుబంధ వృత్తుల్లో పనిచేస్తున్న కార్మికులను కూడా బీమా పరిధి లోకి తీసుకొచ్చామని తెలిపారు. రూ.6.82 కోట్లకు పైగా వెచ్చించి లక్షలాది మందికి బీమా రక్షణ కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

**కూటమి పాలనలో అధికంగా విద్యుత్ సబ్సిడీ**

విద్యుత్ సబ్సిడీ విషయంలోనే రెండు ప్రభుత్వాల మధ్య తేడాను వివరించారు. 2023-24లో వైసీపీ ప్రభుత్వ హయాంలో 64,735 విద్యుత్ కనెక్షన్‌లకు కేవలం రూ.724.67 కోట్లు మాత్రమే సబ్సిడీ అందించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2025-26లో 68,512 కనెక్షన్‌లకు రూ.845 కోట్ల సబ్సిడీ అందించామని తెలిపారు. అంతేకాకుండా 2026-27లో 71 వేల కనెక్షన్‌లకు రూ.1,150 కోట్ల విద్యుత్ సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం ప్రతిపాదించింద న్నారు. గతంలో అమలులో ఉన్న జోన్-నాన్ జోన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయడం ద్వారా మరో 12,500 కొత్త విద్యుత్ కనెక్షన్‌లకు కూడా సబ్సిడీ అందేలా అవ కాశం కల్పించామని వెల్లడించారు. మత్స్యకారుల ప్రయోజనాలే లక్ష్యంగా తీసుకున్న ఈ నిర్ణయం వారి ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని చెప్పారు.

**వేట నిషేధ కాల భృతిలో రెట్టింపు ఆర్థిక భరోసా**

వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాలకు అండగా నిలవా ల్సిన బాధ్యతను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. 2023-24లో కేవలం రూ.116.613 కోట్ల వేట నిషేధ కాల భృతిని మాత్రమే పంపిణీ చేసిందన్నారు. 2025-26లో 1,21,433 మంది మత్స్యకారులకు రూ.242.866 కోట్లు పంపిణీ చేసి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. అంతేకాకుండా 2026-27లో మరో 12,865 మంది మత్స్యకారులను కొత్తగా చేర్చి, మొత్తం 1,34,298 మంది మత్స్య కారులకు రూ.268.596 కోట్ల వేట నిషేధ కాల భృతిని అందిం చి ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచిందని చెప్పారు. జగన్‌రెడ్డి మత్స్యకారుల సంక్షేమంపై మాట్లాడే ముందు గత ప్రభుత్వ పనితీరును ఒక్కసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. గణాంకాలే మీ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తున్నా యని మండిపడ్డారు. మత్స్యకారుల గురించి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదని బదులిచ్చారు. మీ పాలనలో జరిగిన నిర్లక్ష్యం, మా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలపై గణాంకాలతో బహిరంగ చర్చకురావాలని మరోసారి సవాల్ విసిరారు.

# కోర్టు చీవాట్లు పెట్టినా గొడ్డలిపార్టీకి బుద్ధి రాదు

- రాజకీయ ప్రయోజనాల కోసమే మెగా డీఎస్సీపై బురద
- లోకేష్ సవాల్‌ను స్వీకరించే ధైర్యం జగన్‌రెడ్డికి లేదు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి(చైతన్యరథం): కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే మెగా డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో డీఎస్సీ పేరుతో లక్షలాది మంది నిరుద్యోగులను వంచించారని మండిపడ్డారు. నేడు మెగా డీఎస్సీ ద్వారా యువత జీవితాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఇచ్చి న హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెట్టి జీవో 27ను విడుదల చేశారని గుర్తుచేశారు. ఈ క్రమంలో 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టి ఇప్పటివరకు 15,941 మందికి నియామకపత్రాలు అందించగా అందులో ఏకంగా 49.9% (7,955 మంది) మహిళలే ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఏమీ లేని అంశంపై కోర్టులో పిల్ వేసి లబ్ధిదారుల కు మానసిక క్షోభ గురిచేస్తున్న వైసీపీకి రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానం హైకోర్టు నిన్న గట్టిగా చీవాట్లు పెట్టిందని తెలిపారు. నకిలీ సర్టిఫికెట్లంటూ నిందలు మోపిన వైసీపీ నేతలు కోర్టులో ఒక్క ఆధారమూ చూపించలేక తలదించుకున్నారని ఎద్దేవా చేశారు. బాధితులే ముందుకు రానప్పుడు ప్రజాహితానికి అర్థం లేదని న్యాయస్థానం సూటిగా ప్రశ్నించిన విషయాన్ని గుర్తుచేశారు.

**పారదర్శకంగా మెగా డీఎస్సీ**

మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో సీబీటీ విధానంలో 154 కేంద్రాల్లో అత్యంత పారదర్శకంగా టీసీఎస్ అయాన్ వేదికగా ఈ పరీక్షలు జరిగాయని వివరించారు. దేశవ్యాప్తంగా ఐఐటీ, ఎయిమ్స్, యూపీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు వాడే విశ్వసనీయ మైన ప్లాట్‌ఫామ్‌నే ఇక్కడా వినియోగించామని వివరించారు. అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్ సెంటర్లు, కాల్ సెంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా డ్రాఫ్ట్ కీ, ఫైనల్ కీ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని తెలిపారు. హారిజాంటల్ రిజర్వే షన్లపై ప్రశ్నిస్తున్న వైసీపీ నేతలు.. గతంలో తామే ఇచ్చిన జీవో నంబర్ 77 ఆధారంగానే ఈ భర్తీ ప్రక్రియ జరిగిందనే సత్యాన్ని విస్మరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు సచివాలయానికి ఆహ్వానించి 26 మంది అభ్యర్థుల కేస్ స్టడీలతో సమగ్ర ప్రజెం టేషన్ ఇచ్చినప్పుడు చర్చకు రాని గొడ్డలి పార్టీ నేతలు, బయట మాత్రం పెయిడ్ మీడియా ముందు అబద్ధాలు ప్రచారం చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీపై బహిరంగ చర్చకు రావా లంటూ మంత్రి లోకేష్ విసిరిన సవాల్‌ను స్వీకరించే ధైర్యం గొడ్డ లి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డికి లేదని మండిపడ్డారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా ఇచ్చిన మాట ప్రకారం రాబోయే అక్టోబరులో రెండో డీఎస్సీని నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ప్రైవేట్ రంగంలో పెట్టుబడుల ద్వారా 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుని, రాష్ట్ర నిరుద్యోగ యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం బంగారు బాట వేస్తుం దని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## న్యాయవాదుల రక్షణ బిల్లు తయారీకి గ్రీన్‌సిగ్నల్

- న్యాయ కార్యదర్శికి మంత్రి ఫరూక్ ఆదేశం
- వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం



అమరావతి (చైతన్యరథం): ఏపీ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026(ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్-2026)ను రూపొందించ డానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది. ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభాదేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండీ ఫరూక్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగంతో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యా చరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శికి సూచనలు చేశారు.

ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకుని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. న్యాయ వాదుల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభు త్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు ప్రకారం మొత్తం రూ.46.92 కోట్లు ఆర్థిక సాయం కూట మి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

# బీసీ రక్షణ చట్టానికి తుది రూపు ఇస్తున్నాం

- మరో ఎన్నికల హామీ నెరవేర్చబోతున్నాం
- దేశంలోనే తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠిన చర్యలు
- త్వరలో జిల్లాస్థాయిలోనూ అభిప్రాయ సేకరణ
- జాతీయ బీసీ కమిషన్ సూచనలతో
- బిల్లుపెట్టి చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదిస్తాం
- కేంద్ర సహకారంతో చట్టాన్ని తీసుకొస్తాం
- మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు వెల్లడి




విజయవాడ(చైతన్యరథం): బీసీ రక్షణ చట్టంతో వెనుకబడిన వర్గా లు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొందిస్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, త్వరలో జిల్లా స్థాయిలోనూ బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని తెలిపారు. బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీ య బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అక్కడ అనుమతి రాగానే అసెంబ్లీలో ఆమోదానికి ప్రవేశపెడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమ లయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడ లోని ఓ హోటల్‌లో బీసీ ముసాయిదా రక్షణ చట్టంపై బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆధ్వర్యంలో బీసీ సామాజికవర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో బుధవా రం కీలక సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో మంత్రులు వివరాలు వెల్లడించారు. ముందుగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు బీసీ రక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసు కొస్తుందన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. బీసీలను వేధించినా, జాతి, కుల వృత్తుల పేరుతో దూషించినా బీసీ రక్షణ చట్టం కింద శిక్షా ర్హులని తెలిపారు. బీసీ రక్షణ చట్టం కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తు న్నామని వివరించారు. సమావేశంలో ఇతర మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలు అందజేసిన సలహాలు సూచనలను ఇప్పటికే రూపొందించిన బీసీ ముసాయిదా రక్షణ చట్టం బిల్లులో పొందు పరుస్తామన్నారు. త్వరలో జిల్లాల్లోనూ బీసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని, తుది నివేదికను త్వరలో జాతీయ బీసీ కమిషన్‌కు అందజేస్తామని వివరించారు. బీసీ కమిషన్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అసెంబ్లీ లో ఆమోదానికి బీసీ రక్షణ చట్టాన్ని సభలో ప్రవేశపెడతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో బీసీ రక్షణ చట్టం అమలుకు కృషి చేస్తామని వెల్లడించారు.

**ఐదేళ్లూ బీసీలను వేధించిన జగన్: అచ్చెన్నాయుడు**

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 2014-19 మధ్య జగన పాలనలో బీసీలు తీవ్ర అన్యాయానికి గురయ్యారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సమయంలో బీసీలు తమ కష్టాలను ఆయన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆనాడే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. శాసనసభలో డ్రాఫ్ట్ బిల్లు ఆమోదించే ముందే కేంద్ర జాతీయ బీసీ కమిషన్ సలహాలు కూడా తీసుకుంటామని తెలిపారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్‌దే..ఆ రిజర్వేషన్లను 27 శాతానికి సీఎం చంద్రబాబు పెంచారు.. గత ప్రభుత్వంలో బలహీన వర్గాలపై కక్ష కట్టి రిజర్వేషన్లు తగ్గించారని మండిపడ్డారు. న్యాయస్థానాలు చెప్పాయని బీసీ రిజర్వేషన్లను తగ్గించేశారని, పై కోర్టుకు వెళ్లి గత ప్రభుత్వం న్యాయపోరాటం చేయలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాగానే రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో డెడికేటెడ్ బీసీ కమిషన్ వేశామన్నారు. బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రు లు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ప్రభుత్వ విప్‌లు కాల్వ శ్రీనివాసులు, బొమ్మిడి నాయకర్, ఎమ్మె ల్యేలు గుమ్మనూరు జయరాం, గల్లా మాధవి, కాగితపు కృష్ణప్రసా ద్, పితాని సత్యనారాయణ, గౌతు శిరీష, చదలవాడ అరవింద బాబు, కూన రవికుమార్, కందికుంట వెంకటప్రసాద్, బొగ్గు రమణమూర్తి, గొండు శంకర్, మామిడి గోవిందరావు సహా ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, గాదె శ్రీనివాసులు నాయు డు, బీద రవిచంద్రయాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జునరావు, పలువురు న్యాయ నిపుణులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మంత్రు లు సత్యకుమార్ యాదవ్, అనిత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని పలు సలహాలు సూచనలు అందజేశారు.

# స్వయం బ్రాండ్ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు చర్యలు

- ❑ ఏపీఎన్ఆర్‌టీఎస్‌తో సమన్వయం చేసుకోవాలి
- ❑ ప్రాసెసింగ్ చార్జీల మాఫీపై అవగాహన కల్పించాలి
- ❑ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశం
- ❑ డీపీఆర్ యాప్‌ను స్త్రీ నిధి యాప్‌తో కనెక్ట్‌పై చర్చ



విజయవాడ(చైతన్యరథం): స్వయం ఏపీ బ్రాండ్ కింద ఎస్‌హెచ్ జీ మహిళలు తయారు చేసిన 65 ఉత్పత్తులను మార్కెట్లోకి తీసు కువచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలు పరిశీలిస్తున్నామని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాల యంలో సెర్ప్ డైరెక్టర్లతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్‌హెచ్‌జీ మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ఎగుమతి, ముడిసరుకులు దిగుమతి చేసుకునే అవకాశాలు తెలుసుకునేం దుకు ఏపీఎన్ఆర్‌టీఎస్‌తో సమన్వయం చేసుకోవాలని అధికా రులను ఆదేశించారు. ఎలక్ట్రిక్ వాహన నమూనాలో సౌరశక్తితో నడిచే మొబైల్ లాండ్రీ యూనిట్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేసి దానిని పీఎంఈజీపీ కింద ఒక సంస్థాగత వ్యాపారంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 5లక్షల మహిళలతో వ్యాపార, సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేసే పురోగతిపై సమీక్షించి ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఒక కుటుంబం - ఒక పారిశ్రామి కవేత్త' దృక్పథానికి అనుగుణంగా కార్యక్రమ అమలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీల్లోని ప్రధాన ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి అక్కడ లైవ్‌లీ హుడ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, గ్రామీణ మహిళలు-యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందేలా చూడా లని అధికారులకు సూచించారు. ఎన్ఆర్ఎల్ఎం కింద ఎఫ్‌పీవో స్థాయిలో స్థాపించిన 163 కస్టమ్ హైరింగ్ సెంటర్ల పనితీరును సమీక్షించి రైతులకు గరిష్ట ప్రయోజనం కలిగేలా అందుబాటులో ఉన్న మౌలికసదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకో వాలని తెలిపారు.

**ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణాలు అందేలా చూడాలి**

ఎంఎస్ఎంఈ అభివృద్ధి చేసిన డీపీఆర్ తయారీ యాప్‌ను స్త్రీ నిధి యాప్‌తో అనుసంధానంతో పాటు ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ ప్రగతిని సమీక్షించి ఎస్‌హెచ్‌జీ సభ్యులకు సంస్థాగత రుణాలు సులభంగా నిరంతరంగా అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, కెనరా బ్యాంక్‌లు ఎస్‌హెచ్‌జీ క్యాష్ క్రెడిట్ లిమిట్ రుణాలపై వసూలు చేస్తున్న లోన్ ప్రాసెసింగ్ ఛార్జీలు, డాక్యుమెంటేషన్ ఛార్జీలు, ఇన్‌స్పెక్షన్ ఛార్జీల మినహాయింపు గురించి ఎస్‌హెచ్‌జీ మహిళలకు విస్తృత అవ గాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

# రాయలసీమ తాగునీటి అవసరాలకు శ్రీశైలం నుంచి నీరు

- హంద్రీనీవా పరిధిలో 13 టీఎంసీలు అవసరం
- 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలు భద్రపరచుకోవాలి
- కలెక్టర్లు, ఆయా శాఖలు సమన్వయం చేసుకోవాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

అమరావతి(చైతన్యరథం): ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటి భద్రతకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అందులో భాగంగానే రాయలసీమ ప్రాంత తాగునీటి అవసరాల దృష్ట్యా శ్రీశైలం జలాశయం నుంచి హంద్రీనీవా, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులకు నీటి విడుదల చేపడుతున్నా మని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 119 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, రానున్న 10 రోజుల్లో మరో 100 టీఎంసీల వరకు ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తు న్నామన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను ప్రధానంగా తాగునీటి అవసరాల కోసం భద్రపరిచే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిం దని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 63 శాతం వాటాలో తొలి ప్రాధాన్యత తాగునీటికే ఇస్తున్నట్లు చెప్పారు. హంద్రీనీవా పరిధిలోని రిజర్వాయర్ల తాగునీటి అవసరాల కోసం 13 టీఎంసీలు, పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు 10 టీఎంసీల నీటిని రేపటి నుంచి విడుదల చేయనున్నామని తెలిపారు. అలాగే తెలుగుగంగ ద్వారా చెన్నై నగర తాగునీటి అవసరాల కోసం 10 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంద ని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల పరిధి లోని తాగునీటి అవసరాల కోసం 32 టీఎంసీల నీరు అవస రమని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి వారం పరిస్థితిని సమీక్షిస్తూ వర్షపాతం, వరదల పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయించా మని వివరించారు. జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి రాష్ట్రంలో తాగునీటి భద్రతకు చర్యలు చేపట్టాలని సూచించారు.



# రైతు ద్రోహి జగన్‌రెడ్డి

- పొగాకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు
- వారికి అండగా నిలిచింది టీడీపీ ప్రభుత్వమే
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



అమరావతి(చైతన్యరథం): రైతు ద్రోహి జగన్‌కి పొగాకు రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ప్రశ్నించారు. బుధవారం అమరావతి సచివా లయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. డిమాండ్, సప్లైకి తేడా తెలియని జగన్ పొగాకు కొనుగోళ్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. వైసిపి హయాంలో పొగాకు కొనుగోలు చేశామని జగన్ ప్రగల్భాలు పలుకుతున్నారు. నాడు ఎంత పొగాకు కొన్నా రు? రైతులకు ఏం మేలు చేశారు? అని ప్రశ్నించారు. రైతులకు ఎప్పుడు కష్టం వచ్చినా అండగా నిలబడింది టీడీపీనేనని స్పష్టం చేశారు. 2015లో పొగాకు రైతులకు వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి ఆదుకున్నాం.

గతేడాది రూ.300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం, ఇప్పుడు లో గ్రేడ్ పొగాకు క్వింటా రూ.1000 రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోంది. రైతులకు గిట్టుబాటు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ బోర్డు అధికారులు, కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నారు. నేను, నాతో పాటు సహచర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రులను కలిసి రైతులను ఆదుకోవాలని కోరాం. దేవరపల్లి జగన్ పర్యటనలో వైసీపీ కార్యకర్తలు పొగాకు బేళ్లన్నీ తొక్కి కొనుగోలుకు పనికి రాకుండా చేశారు. గొడ్డలి పార్టీ నాయ కుడు రైతులకు మేలు చేయడానికి వెళ్లాడా? నష్టం చేయడానికి వెళ్లాడా? జగన్ బయటికెళితే ప్రజలకు నష్టమే తప్ప ఉపయోగం లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం పొగాకు రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# రోడ్ల అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

- 100 వంతెనల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు
- ఆర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): విజయవాడ ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ కార్యాలయంలో శాఖ పురోగ తిపై క్షేత్రస్థాయి అధికారులతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సమీ క్షించారు. ఈఎన్‌సీ రామచంద్ర, శేషుకుమార్, చీఫ్ ఇంజినీర్లు విజయ శ్రీ, నవీన్, బుచ్చిరాజు, ఎస్ఈ, ఈఈలు, ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మొత్తం 45,433 కి.మీ ఆర్ అండ్ బీ రహదారులు ఉండగా 10,238 కి.మీ రహదారుల అభివృద్ధి చేపట్టాల్సి ఉందని తెలిపారు. రూ.2,500 కోట్లతో 6,061 కి.మీ రహదారుల అభివృద్ధి పనుల్లో 53 శాతం మాత్రమే పూర్తి చేశామని అధికారులు వివరించారు. రూ.514 కోట్లతో చేపట్టిన పనుల్లో జాప్యం నెలకొన్న క్రమంలో వెనుకబడి ఉన్న జిల్లాల అధికారులు మరింత పురోగతి సాధించాలని సూచించా రు. డిమాండ్‌కు తగ్గట్లు బిటుమన్ సప్లైలో కొరతతో పనులు ముందుకు సాగట్లేదని సమాధానం ఇచ్చారు. రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రూ.8,530 కోట్ల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టగా ఇప్పటికే రూ.4,110 కోట్ల బిల్లులు చెల్లించామని మంత్రి వివరించారు. నెల వారీ టార్గెట్ పెట్టుకుని పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్ల అభివృద్ధి పనుల్లో వెనుకబడిన జిల్లాల్లో వచ్చే నెలలో స్వయంగా తానే పర్యటిస్తానని, ఈ లోపు పురోగతి సాధించాలని సూచించారు. ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తరచూ దెబ్బతినే 1,009 కి.మీ రహదారుల అభివృద్ధికి రూ.1,683 కోట్ల ప్రతిపాదనలకు ప్రభుత్వం అనుమతి రావాల్సి ఉందన్నారు. శిథిలావస్థలో ఉన్న దాదాపు 100 వంతెనల పునర్ నిర్మాణానికి రూ.818 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని వివరించారు. పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై క్షేత్రస్థాయి అధికా రులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆదేశించారు. రైతు ద్రోహి జగన్‌కి పొగాకు రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. డిమాండ్, సప్లైకి తేడా తెలియని జగన్ పొగాకు కొనుగోళ్ల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

# జగన్ కేసుల్లో 13 ఏళ్లుగా జాప్యమా?

- ట్రయల్ ఎప్పుడు మొదలవుతుంది
- తుది తీర్పు ఎప్పుడు వెలువడుతుంది
- న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతుంది
- రాజ్యసభలో టీడీపీ ఎంపీ విజయ్ ప్రస్తావన

ఢిల్లీ: పార్లమెంట్, రాజ్యసభలో ప్రతిపాదించిన 'సుప్రీంకోర్టు న్యాయమూర్తుల (సవరణ) బిల్లు - 2026'కు తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీ చింతకాయల విజయ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కు పెంచడం సకాలంలో తీసుకున్న అభినందనీయమైన నిర్ణ యమని పేర్కొన్నారు. సత్వర న్యాయం అందించే దిశగా ఈ-కోర్టులు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తున్న ప్రధానమంత్రి మోదీ, అమరావతిలో జ్యుడీషియల్ మౌలికవసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు విజన్‌ను సభలో ప్రముఖంగా ప్రశంసించారు.



జగన్ కేసుల విచారణ ముందుకు సాగలేదు

చట్టం ముందు సామాన్యులైనా, అత్యంత బలవంతులైనా సమానులేనని, న్యాయం ఆలస్యం అవడమంటే న్యాయం నిరాక రించినట్లేనని స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డి అక్రమాస్తుల కేసులను ఆయన రాజ్యసభ సాక్షిగా ప్రస్తా వించారు. జగన్‌పై 2013లో నమోదైన సీబీఐ, ఈడీ కేసులు 13 ఏళ్లు గడిచిపోతే ఇక ట్రయల్ ఎప్పుడు ప్రారంభమవుతుంది..తుది తీర్పు ఎప్పుడు వెలువడుతుందని ప్రశ్నించారు. డిశ్చార్జ్ పిటిషన్లు, న్యాయమూర్తుల బదిలీల సాకుతో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సకాలంలో విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సుదీర్ఘ జాప్యాల వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్న గిల్లుతుందని కుండబద్దలు కొట్టారు.

**పారదర్శకంగా న్యాయం అందాలి**

భారత జనాభా 150 కోట్లకు చేరుకున్న ప్రస్తుత తరుణంలో సామాన్యులకు సైతం వేగంగా, పారదర్శకంగా న్యాయం అందా లన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. ఈ వ్యవస్థపై ప్రజలకు పూర్తి భరోసా కలగాలంటే కేవలం అత్యున్నత న్యాయస్థానంతో పాటు హైకోర్టులు, కిందిస్థాయి కోర్టులు, ముఖ్యంగా ప్రత్యేక సీబీఐ కోర్టులను సైతం ఏకకాలంలో బలోపేతం చేసి తీర్పులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# గోదావరి పుష్కరాల విశిష్టతను తెలియజేయాలి

- స్నానఘట్టాల్లో రద్దీ నిర్వహణకు చర్యలు
- కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయండి
- 'స్నానం-దానం-పితృతర్పణం' అర్థం వివరించాలి
- మఠ, పీఠాధిపతుల సూచనలు తీసుకోండి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): రానున్న గోదావరి పుష్కరాల సమయంలో గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలో పుష్కర స్నానం ఆచరించినా పుణ్యం లభిస్తుందనే విశ్వాసాన్ని భక్తుల్లో కల్పించేందుకు ఇప్పటి నుండే తగిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలు 2027పై బుధవారం సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వ హించారు. గోదావరి పుష్కరాల విశిష్టతను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే దానిపై ఇప్పటి నుండే ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా "స్నానం -దానం-పితృతర్పణం" వంటి నినాదంతో గోదావరి పుష్కరాల్లో రాష్ట్ర, దేశ విదేశీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే విధంగా తగిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీని నిర్వహించేందుకు స్నాన ఘట్టాల వారీగా తగిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు, ఇతర ప్రముఖ స్వామీజీలు, ప్రముఖ ప్రవచన కర్తలను స్వయంగా కలిసి వారి సూచనలు, సలహాలను తీసుకుని పుష్కరాల సమగ్ర నిర్వ హణతో పాటు విజయవంతానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసి ఆసూచనలను పుష్కరాల కమ్యునికేషన్ ప్లాన్‌లో పొందుపర్చాలని చెప్పారు.

**గోదావరి పుష్కరాలపై ప్రజంటేషన్**

అంతకుముందు గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గోదావరి పుష్కరాలకు సంబంధించి పోలవరం, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, బిఆర్ అంబేద్కర్ కోనసీమ 6 జిల్లాల్లో 3, 161 కోట్ల అంచనాలతో 21 శాఖల ద్వారా 4,695 వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 60 కోట్ల రూపాయల పనులు మొదలయ్యాయని చెప్పారు. ఇకపై గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులు అందరితో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పీఆర్ అండ్ ఆర్‌డీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రోజ్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ కె.కన్నబాబు, ఐఅండ్ పీఆర్ డైరెక్టర్ కెఎస్.విశ్వనాధన్, ఏపీ మారిటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ పద్మావతి తదితర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, ఎంఏయూడీ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఏలూరు రేంజి ఐజీలు అశోక్ కుమార్, ఐజి రవిప్రకాశ్ పాల్గొన్నారు.

# పొగాకు రైతుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

- వాస్తవాలు, గణాంకాలతో ముందుకురావాలి
- జగన్‌రెడ్డికి మంత్రి అచ్చెన్నాయుడు సవాల్
- ప్రజల ముందే తేల్చుకుందామని పిలుపు

అమరావతి(చైతన్యరథం): పొగాకు రైతుల సంక్షేమంపై జగన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలేనని, రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు, గణాంకాలతో బహిరంగ చర్చకు రావాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు బహిరంగ సవాల్ విసిరారు. బుధవారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి పొగాకు రైతుల కష్టాల గురించి మాట్లాడుతున్నారు కానీ వాస్తవాలు, గణాంకాలతో బహిరంగ చర్చకు రావడం లేదు. రైతులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే ఈ సవాల్‌ను స్వీకరించాలని కోరారు. పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్న ప్రతిసారీ వారిని ఆదుకున్నది టీడీపీ నాయకత్వంలోని ప్రభుత్వమే. రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతిసారీ అండగా నిలిచి నిర్ణయాలు తీసుకున్న చరిత్ర టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. గత సంవత్సరం బర్లీ పొగాకు రైతుల నుంచి 25 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేసి సుమారు రూ.280 కోట్లు వెచ్చించడం జరిగిందని వివరించారు. 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు, వాణిజ్య పంట అయినప్పటికీ రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రతి కిలోకు రూ.20 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. చరిత్రలోనే ఇది ఒక కీలక నిర్ణయం. గత ప్రభుత్వ హయాంలో 2019లో సుమారు 124 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి కాగా ధర కిలోకు రూ.121--123కు పడిపోయింది. అయినప్పటికీ మీ ప్రభుత్వం కేవలం



11.8 మిలియన్ కిలోలను మాత్రమే కొనుగోలు చేసి మిగిలిన రైతులను గాలికి వదిలేసిందని గుర్తుచేశారు. తదుపరి సంవత్సరం సుమారు 128 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అయి ధర కిలోకు రూ.123కు పడిపోయినప్పటికీ అదే మీ ప్రభుత్వం ఒక్క కిలో కూడా కొనుగోలు చేయలేదు. రైతులకు ఎలాంటి అదనపు ఆర్థిక సహాయమూ అందించలేదని గుర్తుచేశారు.

**పొగాకు రైతులను ఆదుకున్న కూటమి ప్రభుత్వం**

ప్రస్తుత సంవత్సరం టొబాకో బోర్డు లక్ష్యం 131 మిలియన్ కిలోలు కాగా రైతులు సుమారు 241 మిలియన్ కిలోలు ఉత్పత్తి చేశారు. అధిక ఉత్పత్తితో ఇబ్బందులు ఎదురైన రైతులను ఆదుకో వడానికి కూటమి ప్రభుత్వం వెంటనే ముందుకొచ్చింది. సుమారు 100 మిలియన్ కిలోల పొగాకుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కిలోకు రూ.10 చొప్పున మొత్తం రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ సహాయం పంపిణీని రేపటి నుంచే ప్రారంభిస్తున్నాం. అంతేకాదు అంచనాకు మించి పొగాకు వచ్చినా, దానికి కూడా ప్రతి కిలోకు రూ.10 చొప్పున సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో పాటు కేంద్ర ప్రభుత్వం ప్రతి పొగాకు బ్యారన్‌కు రూ.50,000 వడ్డీలేని రుణం అందిస్తోంది. ఈ వాస్తవాలన్నింటి తర్వాత కూడా పొగాకు రైతుల గురించి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు జగన్‌రెడ్డికి లేదు. గత ప్రభుత్వ పనితీరు, కూటమి ప్రభుత్వ సహాయంపై గణాంకాలతో బహిరంగ చర్చకు రావాలని మరోసారి సవాల్ చేశారు. రైతులు గత ప్రభుత్వ పనితీరు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని పోల్చి చూడాలని కోరారు. ఎవరు రైతులను గాలికి వదిలేశారో, ఎవరు కష్టకాలంలో అండగా నిలిచారో ప్రజలే నిర్ణయిస్తారని స్పష్టం చేశారు.

**పొగాకు ధరలు(కిలో) వాస్తవాలు**

***2019- రూ.142***
***2020- రూ.140***
***2021- రూ.161***
***2022- రూ.192***
***2023- రూ.248***
***2024- రూ.326(కూటమి)***
***2025- రూ.300(కూటమి)***
***2026- రూ.275(కూటమి)***

# రియల్ ఎస్టేట్ పేరుతో రూ.2.38 కోట్లకు టోపీ

- వైసీపీ కార్యకర్త, మాజీ వాలంటీర్‌పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- చెరువు పోరంబోకు స్థలంలో ఇళ్ల పట్టాల దందా
- రూ.5 లక్షలు లంచాలు తీసుకుని అక్రమ కేటాయింపులు
- ఆర్యవటంలో పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించి ధ్వంసం
- అర్జీలు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి, దామచర్ల సత్య

మంగళగిరి(చైతన్యరథం): రియల్ ఎస్టేట్ పేరుతో రూ.2.38 కోట్లకు మోసం చేశారని వైసీపీ కార్యకర్త, మాజీ వాలంటీర్‌పై బాధితుడు ఫిర్యాదు చేశాడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఆస్పరి మండలం పుటకలమర్రి గ్రామానికి చెందిన కురువ నాగభూషణం తన గోడు వెళ్లబోసుకున్నారు. వైసీపీ కార్యకర్త బి. వీరారెడ్డి, మాజీ వాలంటీర్ వి.రవి ఇద్దరూ కలిసి వారికి పొలం లేకుండానే ఉందంటూ అబద్ధాలు చెప్పి నమ్మించారు. వారి మాట లు నమ్మి తన సొంత ఆస్తిని రిజిస్టర్ తాకట్టు పెట్టడమే కాకుండా, ఇంకా చాలక ఇతరుల వద్ద అప్పులు తెచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపా రంలో పెట్టుబడి పెట్టాను. పొలం అడ్వాన్స్ కింద రూ.2 కోట్లు, రియల్ ఎస్టేట్ పెట్టుబడి రూపంలో రూ.18 లక్షలు కాజేశారు. అంతేకాకుండా తనకు, తన కష్టమర్లకు సంబంధించి దాదాపు మరో రూ.20 లక్షల వరకు మోసానికి పాల్పడ్డారు. తాము మోసపోయామని గ్రహించి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని నిల దీస్తే రాజకీయ అండదండలు చూపిస్తూ చంపేస్తామని బెదిరిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు వినతిపత్రం ఇచ్చారు.

**రూ.5 లక్షల లంచం..పట్టాల కేటాయింపు**

కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన చెరుకుమిల్లి వసంత గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలోని పేరంటాల మ్మ తల్లి చెరువు గట్టు పోరంబోకు భూమి (ఆర్.ఎస్.నెం.233/1) పరిధిలోని సుమారు 0.07 సెంట్ల స్థలంలో పూరిల్లు నిర్మించుకుని గత 30 ఏళ్లుగా ఉంటున్నాం. పనుల నిమిత్తం ఊరు వెళ్లిన సమయంలో గ్రామానికి చెందిన వీరంకి శ్రీనివాసరావు, వీరంకి వెంకట సుబ్బారావు తమ కుటుంబసభ్యులను మభ్యపెట్టి సదరు స్థలాన్ని ఆక్రమించారు. దీనిపై గతంలో తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయగా 07-09-2020న స్పందిస్తూ అది వివాదాస్పద చెరువు పోరంబోకు భూమి అని..ఎవరికీ క్రమబద్ధీకరించడం కుదరదని స్పష్టం చేశారు. తమ ప్రమేయం లేకుండానే ఆ వివాదాస్పద భూమి సర్వే నంబరు ను 233/1 నుంచి 233/4గా మార్చి 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పథకం కింద ఇతరులకు అక్రమంగా పట్టాలు కేటాయించారు. వీరంకి నాగరాణి భర్త ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు.వారికి ఘంటసాల మండలం మల్లం పల్లితో పాటు పెనమలూరులో సొంత ఇళ్లు, పొలాలు ఉన్నాయి. వీరంకి నాగేశ్వరమ్మ కుటుంబానికి పామర్రు మండలం కనుమూరులో సొంత స్థలాలు, వ్యవసాయ భూములు, చేపల చెరువులు ఉన్నాయి. అన్ని వసతులు ఉన్న వారికి రాజకీయ ఒత్తిళ్లలతో ఒక్కొక్కరి వద్ద రూ.5లక్షల వరకు లంచాలు తీసుకుని స్థానిక రెవెన్యూ అధికారులు అక్రమంగా పట్టాలు జారీ చేశారని ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.





**పొలం ధ్వంసం..ఆక్రమణకు యత్నం**

కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామానికి చెందిన వి.వి.ఎస్.ప్రసాద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నంబరు 187/2డీలో 0.20 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. గతంలో వాసిరెడ్డి రాజారావు, వాసిరెడ్డి రామనాథం అనే వ్యక్తులు పొలం గట్లను తొలిగించి ఆక్రమణకు యత్నించగా అధికారులు స్పందించి తిరిగి గట్లు వేయించారు. అయితే జూలై 30న సదరు వ్యక్తులు మరలా పొలం గట్లను తొలగించడమే కాకుండా తాను చల్లిన ఎద పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించి తీవ్ర నష్టం కలిగించారు. తమ భూమిని ఆక్రమించు కోవడానికి కుట్రలు పన్నుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**బంగారం, నగదు చోరీ..రికవరీలో పోలీసుల అలసత్వం**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన వాడపల్లి అనూష గ్రీవెన్స్‌లో సమస్యను వివరిస్తూ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో ఉపా ధ్యాయినిగా పనిచేస్తున్నాను. కుటుంబ ఖర్చుల నిమిత్తం కొంత నగదు అవసరం కావడంతో తన బంగారు నగలను బ్యాంకులో తాకట్టు పెట్టడానికి 12-12-2024వ తేదీన బయలుదేరగా మార్గమధ్యంలో నగల బ్యాగుతో పాటు అందులోని కొంత నగదు ను అపహరించారు. ఈ చోరీపై 13-12-2024న భీమవరం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ఘటన ప్రదేశంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించిన పోలీసులు చోరీకి పాల్పడిన వ్యక్తిని బాపట్ల జిల్లా స్టువర్టుపురానికి చెందిన గోదావరి దిలీప్‌గా గుర్తించారు. తమ నగలు, నగదును రికవరీ చేయడంలో పోలీసులు అలసత్వం వహిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**నిందితులకు అండగా తెనాలి టూటౌన్ సీఐ**

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన జెట్టి కాంతిప్రియ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ మామ మరణానంతరం జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లో తన ఆడపడుచులు మాదల సంధ్యారాణి, కుర్రా రాధారాణిలు భర్తలతో కలిసి ఉన్నప్పటికీ అప్పటి తెనాలి ఆర్ఐ షేక్ కరిముల్లాకు రూ.లక్ష లంచం ఇచ్చి అక్రమంగా వితంతువులుగా నమోదు చేయించుకున్నారు.

గత మే 29న భర్త మురళీకృష్ణ తనను తల్లి ఇంటికి తీసుకెళ్లి రోడ్డుపై వదిలేసి పారిపోయాడు. ఆ రోజు నుంచి తన అత్త జెట్టి సుమతీ దేవి, ఇతర కుటుంబసభ్యులు, బంధువులు కలిసి భర్తను దాచిపె ట్టి తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారు. తెనాలి టూటౌన్ పోలీసుస్టేషన్‌లో మ్యాన్ మిస్సింగ్ నమోదైంది. అయితే తన భర్తకు, తనకు విడాకులు అయ్యాయని గుంటూరు ఎస్పీ కార్యాలయంలో ఆడపడుచు సంధ్యారాణి అబద్ధపు రిపోర్టు ఇచ్చిం ది. ఏ కోర్టులో విడాకులు అయ్యాయో తేల్చాలని జూలై 20న స్పందన ద్వారా ఫిర్యాదు చేశాను. అయితే కేసు విచారణ చేయా ల్సిన తెనాలి టూటౌన్ సీఐ రవీంద్రబాబు నిందితులకు సహకరి స్తూ తనపైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిని ఆక్రమించి అమ్ముకున్నారు**

విజయనగరం జిల్లా బాడంగి మండలం ముగడ గ్రామానికి చెందిన మత్స శ్రీనివాసు తన సమస్యను వివరిస్తూ సర్వే నంబర్ 235-2లో ఉన్న 0.40 సెంట్ల భూమి తండ్రి నుంచి వారస త్వంగా వచ్చింది. ఉపాధి నిమిత్తం చెన్నై వెళ్లి అక్కడ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ఆ భూమిని అక్రమంగా వేరే వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అమ్ముకున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌పై గతంలో తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినా తమకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**పొలంలోకి మురుగునీరు పారుతోంది**

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం వేంద్ర గ్రామానికి చెందిన వీరవల్లి త్రిమూర్తులు సమస్యను వివరిస్తూ సర్వే నంబర్ 157/6లో 1.26 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. గ్రామంలోని 'దర్శకోడు' చెరువులోకి 2023లో గ్రామ పంచాయతీ వారు డ్రైనేజీ నీటిని మళ్లించారు. చెరువులోని మురుగునీరు నిరంతరం తన పంట చేనులోకి ప్రవహిస్తుండటంతో పొలం ఆరడం లేదు. దీనివల్ల పొలంలో ట్రాక్టర్లు, కోత మిషన్లు దిగబడిపోతూ మూడేళ్లుగా తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పొలంలోకి మురుగునీరు చేరడం వల్ల పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని తెలిపారు. గత పంచాయతీ పెద్దలు పైప్‌లైన్ ద్వారా నీటిని మళ్లిస్తామని చెప్పి కాలయాపన చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# పొగాకు రైతులను నట్టేట ముంచిన జగన్‌రెడ్డి

- ఐదేళ్ల వైఫల్యాలను పరామర్శలతో కప్పిపుచ్చలేరు
- కూటమి ప్రభుత్వంలో వారికి ఎంతో మేలు చేస్తున్నాం
- వర్జీనియా పొగాకుకు కిలోకు రూ.10 ప్రోత్సాహకం
- రూ.100 కోట్లతో 100 మిలియన్ కిలోల కొనుగోళ్లు
- వారికి అండగా రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



మంగళగిరి(చైతన్యరథం): అధికారంలో ఉన్న ఐదేళ్లు పొగాకు రైతులను నట్టేట ముంచి వారి కష్టాలను పట్టించుకోని జగన్‌రెడ్డి, ఇప్పుడు రైతుల పరామర్శ పేరుతో మళ్లీ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశా రు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి దేవర పల్లి పర్యటన మొత్తం ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా సాగింది. రైతులను పరామర్శించడానికి వచ్చానని చెప్పుకుంటూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు సృష్టించారు. ట్రాఫిక్‌ను గంటల తరబడి నిలిపివేయడం, భద్రతా నిబంధనలను ఉల్లంఘించడం, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తప్ప ఈ పర్యటన వల్ల రైతులకు ఒరిగిందేమీ లేదని మండిపడ్డారు. అధికా రంలో ఉన్న ఐదేళ్లు రైతులను పట్టించుకోని వ్యక్తి.. ఇప్పుడు రైతులపై ప్రేమ చూపిస్తున్నట్లు నటించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఆందోళనలు చేసినా స్పందించలేదు..ధరలు పడిపోయి పంటలు అమ్ముకోలేక రైతులు రోడ్డెక్కినా వారిని పరామర్శించలేదు..ఇప్పుడు ప్రతిపక్షం లోకి వచ్చిన తర్వాత మాత్రం రైతుల కన్నీళ్లు గుర్తొచ్చినట్లు డ్రామా లు చేయడం రాజకీయ అవకాశవాదం తప్ప మరొకటి కాదని ధ్వజమెత్తారు.

**పొగాకు రైతులకు చేతల్లో చూపాం**

పొగాకు రైతుల విషయంలో కూటమి ప్రభుత్వం మాటల్లో కాదు.. చేతల్లో రైతు పక్షాన నిలిచింది. రైతులు మార్కెట్‌లో నష్టపోకుండా ప్రతి దశలో జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకుంది. కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరిపి మార్కెట్‌లో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడంలో విజయం సాధించింది. రైతులకు కిలోకు రూ.20 ధర లోటు భర్తీ అందించి ప్రత్యక్షంగా ఆదుకుంది. కేంద్రం-రాష్ట్రం కలిసి రూ.188 కోట్ల ఆర్థిక భద్రత రైతులకు అందించేలా చర్యలు తీసుకుంది.. అంతేకాదు రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 9.4 కోట్ల కిలోల పొగాకును కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. బ్రైట్ గ్రేడ్‌కు రూ.240, మీడియం గ్రేడ్‌కు రూ.190, లో గ్రేడ్‌కు రూ.110 కంటే తక్కువ ధర రాకుండా వ్యాపారులతో చర్చించి రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుం ది. పొగాకు మార్కెట్‌ను ప్రతిరోజూ సమీక్షిస్తూ రైతు ప్రయోజనాల విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని స్పష్టం చేశారు.

**స్వయంగా సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా కేంద్ర వాణిజ్య శాఖకు లేఖ రాసి పొగాకు రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరారు. మార్కెట్‌లో ఏ రకం పొగాకైనా కిలోకు రూ.200 కంటే తక్కువ ధర రావడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వేలం కేంద్రాల్లో 'నో బిడ్', 'లో బిడ్' పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదని, రైతులు తీసుకొచ్చిన పంటను కంపెనీలు తప్పని సరిగా కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. టొబాకో బోర్డు పరిధి దాటి అనధికారికంగా కొనుగోళ్లు చేస్తే అవసరమైతే అరెస్టులు కూడా చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. రైతు ప్రతినిధులు, టొబాకో బోర్డు అధికారులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్రం తో మరింత సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గత ప్రభుత్వంలో పొగాకు రైతులకు నష్టం**

మరోవైపు జగన్ పాలనలో బర్లీ పొగాకు రైతులు తీవ్రంగా నష్ట పోయారు. 2020 నుంచి 2023 వరకు ధరలు క్వింటాకు రూ.10 వేల లోపే పడిపోయాయి. కొన్ని చోట్ల రూ.7 వేల నుంచి రూ.8 వేలకే రైతులు అమ్ముకోవాల్సి వచ్చింది. 2024లో కూడా ధరలు పెట్టుబడి ఖర్చులు కూడా రాకుండా ఉండిపోయాయి. మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 12.93 మిలియన్ కిలోల పొగాకును మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకుంది. పెద్ద కంపెనీలు నాణ్యత పేరుతో రైతులను దోచుకున్నా ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరించింది. కేంద్రానికి నివేదికలు పంపలేదు.. రైతులకు మద్దతు ధర కల్పించలేదు... మధ్యవర్తుల దయ మీద వదిలేసింది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మాండస్ తుఫాన్ వల్ల వేలాది హెక్టార్ల లో పొగాకు పంట నష్టపోయినా రైతులకు నష్టపరిహారం ఇవ్వ లేదు. బర్లీ పొగాకుకు రైతు భరోసా పథకంలో కూడా ఎలాంటి ప్రత్యేక మద్దతు లేదు. రైతులు ధర్నాలు చేసినా స్పందించలేదు. అప్పుల ఊబిలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం చలిం చలేదు. చివరకు జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలోనే 20 మంది కౌలు రైతులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం స్పందించకపోవడం రైతుల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. టొబాకో బోర్డు, కేంద్ర వాణిజ్య శాఖతో కనీస సమన్వయం కూడా చేయలేదని మండిపడ్డారు.

**కూటమి ప్రభుత్వంలో జరిగిన మేలు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తి గా మారింది. 2024-25లో రాష్ట్రంలో 1.94 లక్షల హెక్టార్లలో పొగాకు సాగు జరిగి 470 మిలియన్ కిలోల ఉత్పత్తి నమోదైంది. ఇందులో హెచ్‌డీ బర్లీ పొగాకు ఉత్పత్తిలో ఇప్పటికే 81 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయి. మార్క్‌ఫెడ్ ద్వారా 19.80 మిలియన్ కిలోలు కొనుగోలు చేయగా మరో 23 కంపెనీలు 44.92 మిలియన్ కిలోలు కొనుగోలు చేశాయి. ఎఫ్‌సీవీ పొగాకు విభాగం లో 100 శాతం కొనుగోళ్లు పూర్తి కావడం రైతులకు ప్రభుత్వం ఇచ్చిన భరోసాకు నిదర్శనం. గత ఏడాది రూ.270 కోట్ల విలువైన 25 మిలియన్ కిలోల హెచ్‌డీ బర్లీ పొగాకును కొనుగోలు చేసి వేలాది మంది రైతులకు ఊరట కల్పించాం. లో, ఆఫ్ స్టైల్ వర్జీని యా పొగాకుకు కిలోకు రూ.10 చొప్పున ప్రభుత్వం నేరుగా ప్రోత్సాహకం అందిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్లతో సుమారు 100 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు కార్యక్రమా న్ని ప్రారంభించింది. కంపెనీలు 'నో బిడ్', 'లో బిడ్' పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అంతేకాదు, ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల వరకు వడ్డీలేని రుణాలు అందించే దిశగా కేంద్రంతో కలిసి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఖరీఫ్-2026 పంటల బీమా నమోదు, ప్రీమియం చెల్లింపు గడువును ఆగస్టు 15 వరకు పొడిగించేలా కేంద్రంతో చర్చించి కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతు కోసం పని చేసేది ఎవరో... రైతు పేరుతో రాజకీయాలు చేసేది ఎవరో ప్రజ లు స్పష్టంగా గమనిస్తున్నారు. ఐదేళ్లు రైతులను కష్టాల్లో వదిలేసిన వారు ఇప్పుడు పరామర్శల పేరుతో రాజకీయ నాటకాలు ఆడినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని హితవుపలికారు.

# 'మెగా డీఎస్సీపై' వైసీపీకి హైకోర్టు చివాట్లు

లక్షలాది నిరుద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతూ, రాజకీయ లబ్ధి కోసం కోర్టులను రాజకీయ వేదికగా మలుచుకోవాలనుకున్న వైసీపీ కుట్రకు హైకోర్టులో ఘోరమైన పరాభవం ఎదురైంది. 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో రాష్ట్రంలో నిరుద్యోగ యువత పండుగ చేసుకొంటుంటే.. ఆ విజయాన్ని ఓర్వలేక దుర్మార్గపు కుట్రకు పాల్పడిన వైసీపీ నేతల ముసుగు హైకోర్టు వ్యాఖ్యలతో తొలగిపోయింది. మెగా డీఎస్సీపై సీబీఐ దర్యాప్తు కోరుతూ వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలను ప్రజలముందు పెట్టిన అంశమే. కోర్టులను వైసీపీ రాజకీయ కక్షసాధింపు వేదికలుగా మార్చాలనుకున్న వైసీపీ దుర్బుద్ధిపై హైకోర్టు ధర్మాసనం చివాట్లు పెట్టింది. డీఎస్సీ నిర్వహణలో నిజంగానే ఏదైనా తప్పు జరిగితే, ఆధారాలుంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు, సంబంధిత అధికారుల వద్దకు ఎందుకు వెళ్లలేదు? కేవలం పేపర్లలో హడావుడి చేయడానికి, రాజకీయ కుట్రలు పన్నడానికే కోర్టుల చుట్టూ తిరుగుతారా? అంటూ పిటిషనర్‌ను నిలదీసి వైసీపీ బండారం బట్టబయలు చేసింది. ఎలాంటి ఆధారాలులేని గాలి వార్తలు, పనికిమాలిన ఆరోపణలతో దాఖలు చేసిన పిటిషన్‌లో జోక్యం చేసుకోవడానికి న్యాయస్థానం నిరాకరించి.. వైసీపీ డ్రామాలకు హైకోర్టు చెక్ పెట్టింది. గత ఐదేళ్ల జగన్ పాలనలో డీఎస్సీ ఊసే లేకుండా చేసి లక్షలాది నిరుద్యోగుల ఉసురు పోసుకొన్న వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీతో వేలాది ఉద్యోగాలు భర్తీ చేస్తే చూసి ఓర్వలేక డీఎస్సీపై విషం కక్కుతున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తే తమ రాజకీయ భవిష్యత్ ఏమైపోతుందనే ఆందోళనతో అనేక రకరకాల అడ్డంకులు సృష్టించి నోటిఫికేషన్‌ను నిలిపివేయించాలని చూశారు. చివరికి న్యాయస్థానాల ద్వారా కూడా అడ్డుకోవాలని వైసీపీ చేసిన నీచమైన ప్రయత్నాలను హైకోర్టు అడ్డుకొన్నది. అబద్ధపు ప్రచారాలు, పనికిమాలిన పిటిషన్లతో ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూసిన జగన్ ముఠా నీచ బుద్ధులకు హైకోర్టు అడ్డుకట్ట వెయ్యడం అభినందనీయం.

**బాధితులే ముందుకు రానప్పుడు ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్న హైకోర్టు!**

వైసీపీ కుట్రను హైకోర్టు భగ్నం చేస్తూనే.. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ పెంపుపై అభ్యంతరముంటే మొదట్లోనే అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించేవారని, ఈ వ్యవహారంపై ఏ ఒక్కరూ కోర్టు ముందుకు రాలేదని గుర్తుచేసింది. డీఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారం చేస్తే సివిల్, క్రిమినల్ చర్యలుంటాయని ప్రభుత్వం హెచ్చరించడంతో.. కోర్టుకు రావడానికి అభ్యర్థులు భయపడుతున్నారన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సవాల్ చేస్తూ ఇప్పటికే 335 రిట్ పిటిషన్లు, మూడు పిల్స్ దాఖలయ్యాయని, అందులో 69 కేవలం స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌పైనే దాఖలయ్యాయని.. భయపడే వాతావరణముంటే అంతమంది హైకోర్టును ఎలా ఆశ్రయిస్తారని హైకోర్టు నిలదీసింది. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుందని, అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు కదా అని హైకోర్టు నిలదీసింది. డీఎస్సీ నోటిఫికేషన్, అభ్యర్థుల ఎంపిక, టీచర్ల నియామకానికి సంబంధించి పూర్తి సమాచారం పబ్లిక్ డొమైన్‌లో ఉందని, వివాదాల పరిష్కారానికి గ్రీవెన్స్ రెడ్రెసల్ కమిటీని ఏర్పాటు చేశారని హైకోర్టు గుర్తు చేసింది. కొందరు అభ్యర్థులు తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందినట్టు ఆరోపణలు చేస్తున్నారని, వారిని ప్రతివాదులుగా ఎందుకు చేర్చలేదని ప్రశ్నించింది. మరి బాధితులే ముందుకు రానప్పుడు ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించే ప్రశ్నే ఉత్పన్నం కాదని హైకోర్టు చివాట్లు పెట్టింది.

**కోర్టులు రాజకీయ పోరాటానికి వేదికలు కావు.**

డీఎస్సీవంటి నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపించడం సామాన్యమైన విషయం కాదు. చేసిన ఆరోపణలను నిరూపించే పక్కా ఆధారాలుండాలి. రాజకీయ విమర్శలు, తప్పుడు ఆరోపణలు న్యాయస్థానంలో నిలబడవన్న ఇంగిత జ్ఞానం ఉండాలి. ప్రజాస్వామ్యంలో కోర్టులు రాజకీయ పోరాటానికి వేదికలు కావు. ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ ఆరోపణలతో దర్యాప్తు సంస్థల విచారణ కోరడం న్యాయవ్యవస్థ సమయాన్ని వృథా చేయడమే. డీఎస్సీ నిర్వహణలో అక్రమాలు జరిగాయని చేస్తున్న ఆరోపణలకు స్పష్టమైన ఆధారాలు సమర్పించాల్సిన బాధ్యత పిటిషనర్‌పైనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కు కూడా ఉంది. కానీ ఆ హక్కు బాధ్యతతో ఉండాలి. కోర్టు ముందు చేసే ప్రతి ఆరోపణకు ఆధారాలుండాలి. ప్రజా ప్రయోజనం పేరుతో దాఖలు చేసే ప్రతి పిటిషన్‌లో చట్టపరమైన ఆధారం కనిపించాలి. కానీ ఆధారాలు లేకుండా కోర్టులను రాజకీయ పోరాటానికి వేదికలుగా ఉపయోగించాలనే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. సీబీఐ విచారణ అనేది ప్రతి కేసులో ఇచ్చే ఆదేశం కాదు. అత్యంత అసాధారణ పరిస్థితులు, స్వతంత్ర దర్యాప్తు అవసరమని కోర్టు స్పష్టంగా గుర్తించినప్పుడు మాత్రమే అటువంటి ఆదేశాలిస్తుంది. సీబీఐ విచారణ కోరే పిటిషన్‌కు బలమైన చట్టపరమైన ఆధారాలు అవసరం. డీఎస్సీ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ప్రధానం. అలాకాకుండా మీ రాజకీయ ప్రయోజనాలకోసం నిరుద్యోగ యువత భవిష్యత్తు పణంగా పెట్టాలని చూడటం దారుణం. ప్రభుత్వ ప్రతి నిర్ణయాన్ని సీబీఐ విచారణకు అప్పగించాలనే ధోరణి కూడా సరైనది కాదు. న్యాయవ్యవస్థను వైసీపీ రాజకీయ వ్యూహంలో భాగం చెయ్యాలని చూడటం ఏమిటి? లక్షలాది నిరుద్యోగులు ఎదురు చూస్తున్న డీఎస్సీవంటి నియామక ప్రక్రియలను అనవసర వివాదాల్లోకి లాగడమేమిటి? ఇప్పటికైనా కోర్టులను రాజకీయ ప్రచార వేదికలుగా కాకుండా, రాజ్యాంగబద్ధ సంస్థలుగా గౌరవించడం రాజకీయ పార్టీల బాధ్యత. ఏది ఏమైనా కోర్టుల్లో నిరూపించలేని ఆరోపణలను ప్రజల ముందు నిజాలుగా ప్రచారం చేసి రాజకీయం జుర్రుకోవాలని చూసిన వైసీపీ నాయకులకు హైకోర్టు మొట్టికాయలు వేసింది.

- నీరుకొండ ప్రసాద్

చైతన్యరథం




# రక్షా కవచం

- శాంతి భద్రతల నుంచి సైబర్ భద్రత వరకు
- 'శక్తి' యాప్ నుంచి 'ఈగల్' టాస్క్‌ఫోర్స్ వరకు
- సాంకేతికతతో పటిష్టమైన హోం శాఖ
- కూటమి ప్రభుత్వ హయాంలో ఆధునిక పోలీసింగ్
- చంద్రబాబు సంస్కరణలతో 14.1% తగ్గిన నేరాలు
- పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం



**ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు పెరగాలి, ఉపాధి అవకాశాలు విస్తరించాలి. అయితే ఇవన్నీ సాధ్యమవ్వాలంటే ముందుగా ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు పటిష్ఠంగా ఉండాలి. చట్టం పట్ల ప్రజలకు విశ్వాసం ఉండాలి. మహిళలు నిర్భయంగా జీవించగలగాలి. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షణ కల్పించాలి. సైబర్ నేరాల నుంచి ప్రజల సొమ్మును కాపాడాలి. విపత్తులు సంభవించినప్పుడు ప్రభుత్వం వెంటనే అండగా నిలవాలి. ఈ భావనతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో హోం శాఖను కేవలం పోలీసింగ్ వ్యవస్థగా కాకుండా ప్రజల భద్రతకు అంకితమైన సమగ్ర సేవా వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా కీలక సంస్కరణలు అమలు చేసింది.**

గత ప్రభుత్వ కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, నేర నియంత్రణలో అలసత్వం, డ్రగ్స్ వ్యాప్తి, మహిళల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు, సైబర్ నేరాల పెరుగుదల వంటి సమస్యలు ప్రజల్లో భయాందోళనలు కలిగించాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం సాంకేతికత, పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన స్పందన అనే నాలుగు స్తంభాలపై హోం శాఖను పునర్నిర్మించింది. ఫలితంగా రెండేళ్లలోనే అనేక రంగాల్లో గణనీయమైన ఫలితాలు కనిపిస్తున్నాయి.

### నేరాల నియంత్రణలో కొత్త దిశ

నేరం జరిగిన తర్వాత దర్యాప్తు చేయడం మాత్రమే కాదు... నేరం జరగక ముందే దాన్ని అడ్డుకోవడమే ఆధునిక పోలీసింగ్ లక్ష్యం. ఇదే సిద్ధాంతంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సాంకేతిక ఆధారిత నిఘా వ్యవస్థలను బలోపేతం చేసింది. సీసీటీవీ నెట్‌వర్క్‌లు, డ్రోన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విశ్లేషణ, డిజిటల్ నిఘా వ్యవస్థలు, డేటా అనలిటిక్స్ వినియోగంతో నేరాలను ముందుగానే గుర్తించే సామర్థ్యం పెరిగింది. ఫలితంగా రాష్ట్రంలో మొత్తం నేరాల శాతం సుమారు 14.1 శాతం తగ్గడం గమనార్హం. విచారణల్లో శాస్త్రీయ ఆధారాలు పెరగడం, నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా, వేగవంతమైన దర్యాప్తులతో శిక్షల శాతం పెరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసింగ్‌లో టెక్నాలజీ వినియోగం ప్రజల్లో భద్రతాభావాన్ని పెంచింది.

### ఆపరేషన్ ముస్కాన్-వేల కుటుంబాల్లో మళ్లీ చిరునవ్వులు

తప్పిపోయిన చిన్నారులు, మహిళలు, వృద్ధులను గుర్తించి కుటుంబాలకు చేర్చే 'ఆపరేషన్ ముస్కాన్' హోం శాఖ మానవీయ కోణాన్ని ప్రతిబింబించింది. ఈ కార్యక్రమం ద్వారా 8,396 మంది తప్పిపోయిన వ్యక్తులను గుర్తించి వారి కుటుంబాలతో మళ్లీ కలపడం ఒక విశేష విజయంగా నిలిచింది. పోలీసింగ్ అంటే కేవలం నేరస్తులను పట్టుకోవడం మాత్రమే కాదని, బాధిత కుటుంబాలకు ఆశగా నిలవడం కూడా అని ఈ కార్యక్రమం నిరూపించింది.

### చిన్నారుల రక్షణలో రాజీలేని వైఖరి

చిన్నారులపై జరిగే లైంగిక నేరాలను ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తోంది. పోక్సో కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాలు, వేగవంతమైన ఫోరెన్సిక్ పరీక్షలు, ప్రత్యేక ప్రాసిక్యూషన్ వ్యవస్థను బలోపేతం చేసింది. బాధిత చిన్నారులకు కౌన్సెలింగ్, పునరావాస సేవలు అందించడంపై దృష్టి పెట్టింది. ఇప్పటివరకు 2,293 మంది చిన్నారులకు మానసిక, సామాజిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం సున్నితమైన దృక్పథాన్ని ప్రదర్శించింది.




### డ్రగ్స్‌పై యుద్ధం... గంజాయి నిర్మూలన లక్ష్యం

గత కొన్నేళ్లుగా యువతను కలవరపెడుతున్న డ్రగ్స్, గంజాయి సమస్యపై ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన 'ఈగల్' వ్యవస్థ ద్వారా అంతర్రాష్ట్ర మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌లపై దాడులు, గంజాయి సాగు నిర్మూలన, విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ చర్యల ఫలితంగా 56,674 గంజాయి కేసులు నమోదు, 2,366 మందిపై చట్టపరమైన చర్యలు, రూ.4 కోట్లకు పైగా విలువైన ఆస్తుల స్వాధీనం జరిగాయి. "జీరో గంజాయి సాగు" లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

### సైబర్ నేరాలపై సాంకేతిక యుద్ధం

డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాలు రూపొందించింది. సైబర్ వార్ రూమ్‌లు, 1930 హెల్ప్‌లైన్, బ్యాంకులు, టెలికం సంస్థలతో సమన్వయం, రియల్‌టైమ్ స్పందన వ్యవస్థల ద్వారా ప్రజల సొమ్మును రక్షించే చర్యలు చేపట్టింది. తత్ఫలితంగా రూ.247 కోట్లకు పైగా ప్రజల డబ్బు మోసగాళ్ల చేతికి వెళ్లకుండా కాపాడగలిగింది. రాష్ట్రవ్యాప్తంగా సైబర్ అవగాహన సదస్సులను విస్తృతంగా నిర్వహించారు.

### అత్యవసర సేవల్లో వేగవంతమైన స్పందన

అత్యవసర సమయంలో ప్రభుత్వ స్పందనే ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది. ఈ భావనతో స్పందన వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించారు. గతంలో సగటున 30 నిమిషాలు పట్టే స్పందన సమయం ఇప్పుడు 10 నిమిషాల్లోపే తగ్గింది. అత్యవసర సేవల్లో 97.47 శాతం స్పందన రేటు నమోదు కావడం ఈ మార్పునకు నిదర్శనం.

### ఫోరెన్సిక్ శక్తివంతమైతే న్యాయ వ్యవస్థ బలోపేతం

శాస్త్రీయ దర్యాప్తు నేటి పోలీసింగ్‌కు వెన్నెముకగా మారింది. అందుకే ప్రభుత్వం ఫోరెన్సిక్ ప్రయోగశాలలను ఆధునికీ కరించింది. జనవరి నుంచి మే వరకు 7,793 కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ విశ్లేషణలను పూర్తి చేయడం ద్వారా విచారణ వేగం పెరిగింది. శాస్త్రీయ ఆధారాలు పెరగడంతో నేరస్తులకు శిక్షలు ఖరారయ్యే అవకాశాలు బలపడ్డాయి.

### పోలీసు సంక్షేమమే సమర్థ పోలీసింగ్‌కు బలం

పోలీసు సిబ్బంది సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంది. ఆరువేల మందికి పైగా నియామకాలు, 505 మంది గెజిటెడ్ అధికారులకు ఉద్యోగోన్నతులు, కానిస్టేబుల్ శిక్షణార్థుల స్టైఫండ్ రూ.4వేల నుంచి రూ.7,500కు పెంపు వంటి నిర్ణయాలు తీసుకుంది. పోలీసు కుటుంబాల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది.

### జైళ్లు శిక్షా కేంద్రాలు కాదు... సంస్కరణ కేంద్రాలు

జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా పునరావాస కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ, మానసిక ఆరోగ్య సేవలు, డీ-అడిక్షన్ కార్యక్రమాలు అందిస్తూ వారు విడుదల తర్వాత గౌరవప్రదమైన జీవితం గడపడానికి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తోంది.

### విపత్తు నిర్వహణలో సన్నద్ధతే విజయమంత్రం

తుఫానులు, వరదలు, ప్రకృతి విపత్తుల సమయంలో ముందస్తు సన్నద్ధతే ప్రాణాలను కాపాడుతుంది. ఈ దిశగా 26 ఎన్‌డీఆర్ఎఫ్, 22 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, డ్రోన్ పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రియల్‌టైమ్ మానిటరింగ్, అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరిపారు. 872 మంది రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విపత్తు నిర్వహణ సామర్థ్యం మరింత పెరిగింది.

### మహిళల భద్రతకు భరోసా

ఒక మహిళ రాత్రివేళ కూడా నిర్భయంగా సంచరించగలిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. అందుకే మహిళా భద్రతను అత్యున్నత ప్రాధాన్యత అంశంగా మార్చింది. ప్రతి జిల్లాలో ప్రత్యేక మహిళా భద్రతా యంత్రాంగం,




అత్యవసర స్పందన బృందాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. ముఖ్యంగా 'శక్తి' యాప్ మహిళలకు రక్షణ కవచంగా మారింది. ఇప్పటివరకు 11.15 లక్షలకు పైగా SOS కాల్స్ అందుకుని వాటిపై వేగంగా స్పందించడం ద్వారా వేలాది మహిళలకు భరోసా కల్పించింది. మహిళలపై జరిగే నేరాలపై ప్రత్యేక పర్యవేక్షణ, వేగవంతమైన విచారణ, బాధితులకు మద్దతు వంటి చర్యలు మహిళా భద్రతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నాయి.

### అగ్నిమాపక సేవలకు ఆధునిక రూపం

అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా ముందస్తు నివారణపై ప్రభుత్వం దృష్టి సారించింది. అత్యాధునిక పరికరాలు, శిక్షణ, అవగాహన కార్యక్రమాల ద్వారా అగ్నిమాపక శాఖను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతోంది.

### నేరస్తులకు శిక్ష... బాధితులకు న్యాయం

ప్రాసిక్యూషన్ వ్యవస్థను బలోపేతం చేయడంతో న్యాయస్థానాల్లో మెరుగైన ఫలితాలు నమోదయ్యాయి. 279 కీలక కేసుల్లో విజయవంతమైన తీర్పులు, 8 మందికి మరణదండన, 3 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, 42 మందికి 20 సంవత్సరాలకు పైగా జైలు శిక్ష, 14 మందికి 14 సంవత్సరాల శిక్ష విధించడం దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వ్యవస్థ బలోపేతానికి నిదర్శనం.

### సురక్షిత ఆంధ్రప్రదేశ్ వైపు మరో ముందడుగు

గత రెండేళ్లలో హోంశాఖలో చోటుచేసుకున్న మార్పులు కేవలం గణాంకాలకే పరిమితం కావు. నేర నియంత్రణలో సాంకేతికత, మహిళా భద్రతలో వేగవంతమైన స్పందన, డ్రగ్స్ నిర్మూలనలో కఠిన వైఖరి, సైబర్ భద్రతలో ఆధునిక వ్యవస్థలు, విపత్తు నిర్వహణలో ముందస్తు సన్నద్ధత, పోలీసు సంక్షేమం, జైళ్ల సంస్కరణలు... ఇవన్నీ కలిసి ప్రజల భద్రతను కేంద్ర బిందువుగా చేసుకున్న పరిపాలనకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

**శశికుమార్**
తెలుగుదేశం సైనికుడు



## విశాఖలో పీవీ సింధు అకాడమికి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నం అరిలోవ ప్రాంతంలోని తోటగరువులో భారతదేశ ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తలపెట్టిన సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ నిర్మాణ పనులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం భూమిపూజ చేశారు. ముందుగా తోటగరువులోని అకాడమీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు పీవీ సింధు, ఇతర కుటుంబసభ్యులు, టీడీపీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పీవీ సింధు, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అకాడమీ భవన నమూనాతో పాటు క్రీడాకారులకు అందుబాటులోకి రానున్న అత్యాధునిక సౌకర్యాలు, వసతుల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అకాడమీపై రూపొందించిన ఏవీని వీక్షించారు. అందరితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, శాప్ ఎండీ ఎస్.భరణి, గ్రీన్ కో ఎనర్జీ ఎఫీషియన్సీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ చలమలశెట్టి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి తెలుగుదేశంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): క్రోసూరు మండలం గరికపాడులో గ్రామంలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంతకు ముందు రాజముద్రతో రైతులకు మంజూరైన పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ప్రజల ముందుకు గర్వంగా వెళ్తున్నామని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం హామీలను అమలు చేసి చూపించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గర్వంగా వివరించగలుగుతున్నామని ప్రజల ఆశీస్సులతో మరింత అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

## APCOB ఫార్మేషన్ డే వేడుకల్లో కృష్ణా డీసీసీ బ్యాంక్‌కు ప్రతిష్ఠాత్మక "రికగ్నిషన్ ఆఫ్ ఎక్సలెన్స్" అవార్డు



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ ఫార్మేషన్ డే వేడుకల్లో, 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.15,000 కోట్లకు పైగా వ్యాపార పరిమాణం సాధించి అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు లిక్కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌కు ప్రతిష్ఠాత్మక Recognition of Excellence అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ సహకార శాఖ కార్యదర్శి బాబు.ఏ, IAS, APCOB చైర్మన్ గన్ని వీరాంజనేయులు, APCOB మేనేజింగ్ డైరెక్టర్ వి. రామకృష్ణ మీదుగా కృష్ణా డీసీసీ బ్యాంక్ చైర్మన్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం అందుకున్నారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ... ఈ అవార్డు కృష్ణా డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ల మండలి, సీఈఓ, అధికారులు, ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు మరియు సభ్య రైతుల సమిష్టి కృషికి లభించిన గౌరవమని పేర్కొన్నారు. రైతులకు మరింత మెరుగైన, పారదర్శకమైన, సాంకేతిక ఆధారిత బ్యాంకింగ్ సేవలు అందిస్తూ సహకార రంగంలో కృష్ణా డీసీసీ బ్యాంక్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 జిల్లాల డిసిసిబి చైర్మన్లు కృష్ణా డీసీసీ బ్యాంక్ సీఈఓ శ్యామ్ మనోహర్, బ్యాంకు ఉన్నతాధికారులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



భీమడోలు (చైతన్యరథం): భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న నిబద్ధతకు ఇదే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 'ఏపీ భూమి హక్కులు, పట్టాదారు పాసుపుస్తకాల చట్టం –1971' ప్రకారం రీసర్వే పూర్తైన గ్రామాల్లో రాజకీయ పార్టీల చిహ్నాలు, పేర్లు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం జారీ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమడోలు మండల జనసేన, తెలుగుదేశం, బీజేపీ అధ్యక్షులు, తహసీల్దార్, సూరప్పగూడెం గ్రామ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగన్ వైరస్ లా మారాడు : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం) : రాష్ట్రానికి జగన్ వైరస్ లా మారారని, యువత భవితను నాశనం చేసేందుకు డీఎస్సీపై దుష్ప్రచారం చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ మండిపడ్డారు. రెండేళ్ల పాలనపై నమ్మకం–అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా బుధవారం స్థానిక 50వ వార్డులోని శారదాకాలనీ మన ఇంటికి–మన నసీర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రజలతో మమేకమవుతూ కూటమి ప్రభుత్వం అండగా ఉందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువతను తప్పుదోవ పట్టించేందుకు, వారి జీవితాలతో ఆడుకునేందుకు జగన్ మాఫియా కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. డీఎస్సీపై సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టును వైసీపీ ఆశ్రయించుడం దారుణమన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారని కోర్టు చెప్పడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ద్వారా యువత నష్టపోతే వారు కోర్టుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బాధితులే ముందుకు రానప్పుడు ప్రజాహితానికి ఎక్కడ ఆస్కారం ఉందని కోర్టు ప్రశ్నించడం వైసీపీ కుట్రలకు తార్కాణమని చెప్పారు. ఇలాంటి దుష్ట రాజకీయాలు చేస్తోన్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయాలని పిలుపునిచ్చారు. ఒక వైపు కిడ్నాపర్లు, మరో వైపు రౌడీ బ్యాచ్ రాష్ట్రంలో అభివృద్ధికి ఆటంకంగా మారారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్ల కాలంలోనే కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను ప్రగతిపథంలోకి తీసుకెళుతున్నామన్నారు. నియోజకర్గ ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని చెప్పారు. శారదాకాలనీలో గతంలో ఎలాంటి సౌకర్యాలు లేవని తెలిపారు. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైన్ల ఆవశ్యకతను గుర్తించి నిధులు మంజూరు చేయించామని తెలిపారు.

## సూరంపల్లిలో అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే యార్లగడ్డ ఆగ్రహం

**●పంచాయతీ ఖాతాలో నిధులు ఉన్నా గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉంది**

**●సూరంపల్లిలో పనిచేస్తున్న అధికారులపై చర్యలకు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): మండలం సూరంపల్లి గ్రామంలో నిర్వహించిన '2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే గన్నవరం నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. అనంతరం రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. సూరంపల్లి గ్రామానికి ఇప్పటివరకు రూ.2.16 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మౌలిక వసతులు, పంచాయతీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. అదనంగా మరో రూ.55 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. గన్నవరం నియోజకవర్గంలో గత రెండేళ్లలో 9,600కు పైగా ప్రజా అర్జీలను పరిష్కరించామని, ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా గన్నవరం, బాపులపాడు మండలాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 40–50 ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు అందించామని, కొత్తపల్లి గ్రామంలోనే 200 పట్టాలు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అయితే సూరంపల్లి గ్రామంలో అధికారుల నిర్లక్ష్యం తీవ్రంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఖాతాలో సుమారు రూ.1.30 కోట్లు నిధులు ఉన్నప్పటికీ డ్రైనేజీల శుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త తొలగింపు వంటి కనీస పనులు కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో పాములు సంచరించే స్థాయిలో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొనడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గ్రామంలో ప్రత్యేక అధికారి, ఈఓ పనితీరు అత్యంత నిరాశాజనకంగా ఉందని, ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. శానిటరీ కార్మికులు ఎందుకు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదో సమాధానం చెప్పాలని అధికారులను నిలదీశారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటూ విధులను నిర్వర్తించకపోవడం ఏమాత్రం సహించబోమన్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే మెమోలు జారీ చేయించి బదిలీలు కూడా చేయిస్తానని హెచ్చరించారు. సూరంపల్లి గ్రామానికి గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి 617 ఓట్ల మెజారిటీ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి గ్రామాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తన పై ఉందన్నారు. గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ పనిని చేపట్టేందుకు చర్యలు జరిపినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఇంటింటికీ తిరుగుతున్నామని, ఈ పర్యటనలోనే గ్రామంలోని అసలు పరిస్థితులు తన దృష్టికి వచ్చాయని చెప్పారు.

ప్రజల కోసం... ప్రగతి కోసం... తెలుగుదేశం పార్టీ

## వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

**●అర్హులందరికీ హౌసింగ్ లోన్ ఏర్పాటు చేసి పక్కా ఇళ్ళు కట్టిస్తాం : ఎమ్మెల్యే గోరంట్లచౌదరి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం "రెండేళ్ల నమ్మకం అభివృద్ధి-సంక్షేమం" డోర్ కార్యక్రమంలో భాగంగా 16వ డివిజన్ వీరభద్ర నగర్, శాంతిపురం ప్రాంతాల్లో ఎమ్మెల్యే గోరంట్ల పర్యటించి రెండేళ్ల సంక్షేమ విజయాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వార్డులో శిధిలావస్థకు చేరిన అనేక ఇళ్లను పరిశీలించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ... ఆనాడు ఈ కాలనీ నందు వీరందరికీ ఇల్లు కేటాయించింది తనేనని, 2014-19 కాలంలో చాలామందికి హౌసింగ్ లోన్లు ఏర్పాటు చేసి నూతన గృహాలు నిర్మించేందుకు కృషి చేశానని, ఇప్పుడు వార్డులో పరిశీలిస్తే కొన్ని ఇళ్ళు శిధిలావస్థకు చేరాయనిపై కప్పులు పూడి పడడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈవారంలో హౌసింగ్ శాఖ అధికారులను పంపించి సమగ్ర సర్వే చేయించి, అర్హులందరికీ పక్కా ఇల్లు నిర్మించేందుకు హౌసింగ్ లోన్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. రాబోయే పుష్కరాల నాటికి వీరభద్ర నగర్ నుండి ఈస్ట్ రైల్వే స్టేషన్ మీదుగా బాలాజీ పేట, బొమ్మూరు వరకు ప్రధాన రహదారి అవుతుందని, రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తానని అన్నారు. వార్డు నందు మురుగునీటి సమస్య పరిష్కరించేందుకు కోట్లాది రూపాయలతో పెద్ద కల్వర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని గోరంట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు 'భవాని' ఛారిటబుల్ ట్రస్ట్ భరోసా

**●ఆరుగురు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏ విద్యార్థికీ రాకూడదని, చదువుకోవాలనే పట్టుదల ఉన్న విద్యార్థులకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. విద్య, వైద్యంతో పాటు సమాజంలోని వివిధ వర్గాల అవసరాలను గుర్తించి భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాధ్యమైనంత మందికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆరుగురు విద్యార్థులకు విద్యాభ్యాసం నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు ఎనిమిదో తరగతి విద్యార్థి, ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థి సహా మొత్తం ఆరుగురికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతుల మీదుగా సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'మన వార్డులో -- మన ఆదిరెడ్డి' కార్యక్రమంలో భాగంగా నగరంలోని వివిధ డివిజన్లలో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్న సమయంలో అనేక కుటుంబాల పరిస్థితులు తన దృష్టికి వస్తున్నాయని చెప్పారు. ప్రజలతో మాట్లాడుతున్నప్పుడు వారి సమస్యలు, అవసరాలు తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో చదువుకు సంబంధించిన అవసరాలను తీర్చుకోలేకపోతున్న విద్యార్థుల పరిస్థితులను గుర్తించామని తెలిపారు. అలా తన దృష్టికి వచ్చిన విద్యార్థులకు ఏదో ఒక విధంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. కష్టంలో ఉన్న వారికి చేయూతనివ్వడం, అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం భవాని చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## విజయవాడలో బుద్ధా వెంకన్న ఇంటింటికి తెలుగుదేశం



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్ అధ్యక్షులు శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి హయాంలో పెన్షన్ 3000 రూపాయలకు చేరడానికి ఐదు సంవత్సరాల సమయం పట్టిందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రధాని మోడీ సహకారంతో పెన్షన్ మొత్తాన్ని 4000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు మరియు 'తల్లికి వందనం' వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ఇంట్లో ఒక్క బిడ్డను మాత్రమే చదివిస్తామని చెబితే ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ సాయం అందిస్తుందన్నారు. నంద్యాలలోని ఒక మైనారిటీ కుటుంబంలో ఉన్న 11 మంది పిల్లలకు తల్లికివందనం నిధులు విడుదల జమ చేయడం జరిగిందన్నారు. డీఎస్సీ అక్రమాలపై జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలకు లోకేష్‌బాబు సవాల్ విసిరారు. డీఎస్సీ ద్వారా 16,347 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఎక్కడైనా అవినీతి లేదా పక్షపాతం జరిగి ఉంటే జగన్ చర్చకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని 61, 62వ బూత్‌ల పరిధిలోని క్రిస్టియన్ పేటలో పట్టణ తెలుగుదేశం పార్టీ, కౌన్సిలర్ కర్ల శాంతకుమారి, జోజి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి కుటుంబానికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి, ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రప్పా... రప్పా రాజకీయాల కోసమే జగన్ యాత్ర

**●రైతులపై కేసులు పెట్టిన చరిత్ర వైసీపీది : ఎంపీ సానా సతీష్‌బాబు మండిపాటు**



న్యూఢిల్లీ /కాకినాడ (చైతన్యరథం): రైతుల కోసం కాదని, రాజకీయ ప్రచారం కోసం, "రప్పా రప్పా" వ్యాఖ్యలతో ప్రజలను రెచ్చగొట్టేందుకే వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొగాకు రైతుల యాత్ర చేపట్టారని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, హత్యలు, అత్యాచారాలు వంటి ఘోర నేరాలకు పాల్పడిన వారిని పరామర్శించే గొడ్డలి పార్టీ నాయకుడు ఇప్పుడు పొగాకు రైతులపై ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేసే రాజకీయ నాటకమే అని అన్నారు. "విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వం... నేరస్తులకు అండగా నిలిచేది గొడ్డలి పార్టీ" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. వారమంతా బెంగళూరు ప్యాలెస్‌లో గడిపి, ఇప్పుడు పొగాకు రైతులను రాజకీయ ప్రచారానికి వాడుకోవడానికి జగన్ వస్తున్నారని విమర్శించారు. నాడు రైతుల కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వని వ్యక్తి, ఇప్పుడు రైతుల పేరుతో రాజకీయాలు చేయడం కపటత్వానికి నిదర్శనం అన్నారు. ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు రావడం వల్ల ఎఫ్‌సీవీ రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను ఒంటరిగా వదల్లేదని చెప్పారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి లేఖ రాసి, కంపెనీలు రైతుల వద్ద ఉన్న మొత్తం వర్జీనియా పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా సుమారు 100 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఏర్పాట్లు చేయడంతో పాటు, రూ.188 కోట్లతో కొనుగోలు చర్యలు చేపట్టామని, కిలోకు రూ.20 ప్రోత్సాహకం, 45 వేల మంది రైతులకు రూ.50 వేల వడ్డీ లేని రుణం, మార్కెట్‌లో కిలో ధర రూ.200 కంటే తగ్గకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. జగన్ పాలనలో మాత్రం పొగాకు రైతులను పూర్తిగా గాలికొదిలేశారని, 2019-24 మధ్య రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేకపోయారని, తూర్పుగోదావరిలో ఒక్క స్టోరేజ్ లేదా ప్రాసెసింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేయలేదని, 2022 తుఫాన్లలో నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి పరిహారం కూడా ఇవ్వలేదని విమర్శించారు.

## వడ్డెరల అభ్యున్నతికి ఎన్డీయే ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయాలు

**●మైనింగ్ క్వారీల్లో 33% రిజర్వేషన్, సీనరేజ్ ఫీజులో 50% రాయితీ కల్పించాం**

**● కూటమి ప్రభుత్వ - సంక్షేమ, విజయాలు" కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న "ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్ వడ్డెగూడెంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, పుడా చైర్మన్ చిరుమామిళ్ల మధుబాబు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం వడ్డెర సామాజిక వర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు వడ్డెరలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.

## రాజముద్రతో కూడి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పిట్టలవానిపాలెం మండల పిట్టలవానిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే బొండా ఉమా

●11 మంది బాధితులకు రూ.7.53 లక్షల ఆర్థిక సాయం అందజేత



విజయవాడ (చైతన్యరథం): నియోజకవర్గంలోని 58, 59 డివిజన్లకు చెందిన 11 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.7,53,857 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు బుధవారం లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య చికిత్స ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో ఈ పథకం ప్రాణాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలోని తమ కార్యాలయం ద్వారా ప్రతిరోజూ వందలాది మంది బాధితుల నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను స్వీకరించి, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో వందలాది మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు అత్యవసర వైద్య చికిత్సల కోసం (లెటర్ ఆఫ్ క్రెడిట్)లను కూడా అందజేసి అనేక కుటుంబాలకు అండగా నిలిచామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సేవే తమ ధ్యేయమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం : విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు



అవనిగడ్డ (చైతన్యరథం): అవనిగడ్డలోని ఒకటవ వార్డులో గల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌ఛార్జ్ విక్కుర్తి శ్రీనివాస్‌తో పాటు పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావులు అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రతిమకు పూలమాలలతో నివాళులు అర్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉద్దేశించి విక్కుర్తి శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇకమీదట ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాలలోని కార్యకర్తలు తనను నేరుగా కలిసి తమ సమస్యలను వివరించవచ్చునన్నారు. వర్గ విభేదాలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోని ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు. పార్టీకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై ఇకమీదట కఠిన చర్యలు తప్పవన్నారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానం వలె తాను సైతం చివరిలో ఉన్న కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి తనకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించిన నారా చంద్రబాబునాయుడుకు, యువ నేత నారా లోకేష్‌లకు ఈ సందర్భంగా విక్కుర్తి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అధికారులతో ఉన్న పరిచయాలు అలాగే శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అనుభవాలతో నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తానన్నారు. ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశంపార్టీ నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలతో పాటు కూటమి ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఇకమీదట అవనిగడ్డ నియోజకవర్గం ముందంజలో నిలవడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఇకమీదట అవనిగడ్డలోని తన కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

● రైతులకు పాప్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): వేమూరు మండలం వరహాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కుచెల్లపాడు గ్రామానికి చెందిన 1,054 మంది అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద్‌బాబు ఘనంగా పంపిణీ చేశారు. గ్రామ స్థాయిలోనే రైతులకు నేరుగా ప్రభుత్వ సేవలు అందేలా ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ హక్కులను పరిరక్షించడం, భూసంబంధిత వ్యవహారాల్లో పారదర్శకతను పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. “మీ భూమి – మీ హక్కు” అనే నినాదంతో, ఎలాంటి వ్యక్తిగత ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో మాత్రమే పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించడం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల తన నిష్పక్షపాత వైఖరిని మరోసారి చాటిచెప్పిందన్నారు. ప్రభుత్వ రాజముద్రతో కూడిన ఈ పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతుల భూమిపై చట్టబద్ధమైన హక్కును మరింత బలోపేతం చేయడంతో పాటు, భవిష్యత్తులో బ్యాంకు రుణాలు, సబ్సిడీలు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందేందుకు ఎంతో దోహదపడతాయని వివరించారు.

## అమరావతి పోరాటం ప్రతి భారతీయుడు తెలుసుకోవాల్సిన చరిత్ర

●అమరావతి పుస్తకం కాదు... ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిరునామా : ఎంపీ చిన్ని

●కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ‘అమరావతి’ పుస్తకం అందజేసిన ఏపీ కూటమి ఎంపీల బృందం




న్యూ ఢిల్లీ / విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి చరిత్ర, ప్రజల పోరాటం, పునర్నిర్మాణ సంకల్పాన్ని ప్రతిబింబించే “అమరావతి: ప్రజలచే నిర్మించబడింది... విధిచే రక్షించబడింది” కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర విద్యుత్, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మోహన్‌లాల్ ఖట్టర్‌కు ఏపీ కూటమి ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా అందజేసింది. ఈ బృందంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కూడా పాల్గొన్నారు. బుధవారం పార్లమెంట్‌లోని మంత్రి ఖట్టర్ కార్యాలయంలో ఆయనను కలిసి అమరావతి నిర్మాణ గాథను ప్రతిబింబించే ఈ కాఫీ టేబుల్ బుక్‌ను అందించింది. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం, రైతులు-మహిళలు సాగించిన 1,631 రోజుల ఉద్యమం, అలాగే 2024 జూన్ 2న అమరావతిని రాష్ట్ర రాజధానిగా పునరుద్ధరించిన చారిత్రక నిర్ణయం వంటి అంశాలను ఈ పుస్తకం కళ్లకు కట్టినట్లు వివరిస్తుందని తెలిపారు.అమరావతి మరపురాని పోరాటం ప్రతి భారతీయుడుతెలుసుకోవాల్సిన చరిత్ర! అని,”అమరావతి పుస్తకం కాదనీ, ఆంధ్రుల ఆత్మగౌరవానికి చిరునామా!” అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా, సంపద సృష్టి, ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ఎంపీల బృందం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చిన్ని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను దేశ నాయకత్వానికి వివరించేందుకు ఇటువంటివి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విజయవాడ ప్రాంతంలో పలు సమస్యలను సైతం కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి ఎంపి చిన్ని తీసుకువెళ్లారు దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## వినుకొండ ఎన్ఎస్పీ ప్రాంగణానికి కొత్త రూపు

●రూ.32 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు : జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని సుమారు 22 ఎకరాల ఎన్ఎస్పీ ప్రాంగణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శప్రాయమైన పట్టణాభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. బుధవారం విజయవాడలోని తన కార్యాలయంలో సీఆర్డీఏ, మున్సిపల్ అధికారులతో కలిసి ఎన్ఎస్పీ స్థల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ఆయన, మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించి భవన నిర్మాణాలకు సంబంధించిన డీపీఆర్‌లను తక్షణమే సిద్ధం చేయాలని ఆదేశించారు. రూ. 14 కోట్లతో మున్సిపల్ మల్టీపర్పస్ కాంప్లెక్స్, రూ.5 కోట్ల చొప్పున టీటీడీ భజన మందిరం, అంబేద్కర్ భవన్, షాదీఖానా, రూ.3.50 కోట్లతో పార్కు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. హడ్కో ద్వారా ఇప్పటికే రూ.7 కోట్ల రుణ నిధులు మంజూరయ్యాయని, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనుల కోసం ప్రభుత్వం రూ.1 కోటి ప్రత్యేక నిధులు విడుదల చేసిందని పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఎన్ఎస్పీ ప్రాంగణాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తామని, ఈ ప్రాజెక్టుతో వ్యాపారం, ఉపాధి, క్రీడలు, వినోద రంగాలకు కొత్త ఊతం లభిస్తుందని జీవీ ఆంజనేయులు తెలిపారు. సమావేశంలో సీఆర్డీఏ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## తెలుగుయువత నాయకుడిపై నమోదైన సీఐడీ అక్రమ కేసు కొట్టివేత

●2022లో నమోదైన అక్రమ కేసును కొట్టివేసిన గుంటూరు సీఐడీ అదనపు న్యాయస్థానం

●జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ హర్షం... పలువురు న్యాయవాదులకు కృతజ్ఞతలు



గుంటూరు (చైతన్యరథం): “భారతి ఫోన్ పే – లిక్కర్ మని అసిస్టెడ్ హియర్” పేరుతో సామాజిక మాధ్యమాల్లో ఎటువంటి పోస్టులు పెట్టుకపోయినా నాటి వైసీపీ ప్రభుత్వం కుట్రపూరితంగా నమోదు చేయించిన సీఐడీ అక్రమ కేసును బుధవారం గుంటూరు జిల్లా న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్, గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ, ఆంధ్ర వాయిస్ ఛానల్ నిర్వాహకులు ప్రతాపనేని అర్జున్‌లపై నాడు వైసీపీ ప్రభుత్వంలో నమోదైన సీఐడీ అక్రమ కేసును కొట్టివేస్తూ గుంటూరు 6వ సీఐడీ అదనపు న్యాయస్థానం జడ్జి తీర్పు వెలువరించారు. అనంతరం గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ మీడియాతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తూ ప్రజాస్వామ్యవాదులు, పాత్రికేయులు, మీడియా సంస్థల అధినేతలు, యువజన విద్యార్థి నాయకులతో పాటు సామాజిక మాధ్యమాల్లో వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తూ పోస్టులు పెట్టిన వారిపై నాటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతీపై తాము ఎటువంటి అనుచిత పోస్టులు పెట్టకపోయినా కేవలం కక్షపూరితంగానే తమపై అక్రమ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తమపై సీఐడీ వ్యవస్థను ప్రయోగించి అక్రమంగా నమోదు చేసిన కేసులను నేడు న్యాయస్థానం పరిశీలించి కొట్టివేయడం హర్షణీయమన్నారు. తమపై నమోదైన అక్రమ కేసులను ఎదుర్కొనేలా న్యాయస్థానంలో పోరాడేందుకు సహకరించిన టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు, ఆర్వేష్ కుమార్, హై కోర్టు న్యాయవాది పత్తికోట మోహన్‌రావు, డీజీపీ కార్యాలయ విచారణ సమయంలో సహాయపడిన న్యాయవాదులు రెంటపాళ్ల రాజేష్, పోక విజయ్ భాస్కర్, గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయ విచారణ సమయంలో అండగా నిలిచిన మాజీ పీపీ రాజీవ్ ఆనంద్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్, కట్టా కాళీదాసు తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సాయికృష్ణ అన్నారు.

# ఇంటింటికీ ప్రభుత్వం చేసిన మేలు

## ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కోటంరెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ లోని బుజబుజ నెల్లూరు నందు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ లు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ హామీల అమలు గురించి ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా చేస్తున్న కృషిని వివరించి, ప్రజల సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ కేవలం తొమ్మిది రోజుల్లోనే 23.63 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు సందర్శించి, ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారని అని అన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళుతున్నామని అన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న సానుకూల స్పందన ప్రభుత్వం పట్ల ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్షేమానికి ఎంత ఖర్చయినా ప్రభుత్వం సిద్ధం

## మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి

పొదిలి (చైతన్యరథం): మార్కాపురం జిల్లా పొదిలి పట్టణంలోని శ్రీ లక్ష్మీ శ్రీనివాస రైస్, ఫ్లోర్‌మిల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం విక్రయాలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలపై నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకులు సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబు

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 85 మందికీ 21వ విడతగా మంజూర యిన, యాభై ఐదు లక్షల పదహైదు వేల ఏడువందల ముప్పై రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి , చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తం అని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునని అన్నారు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోని 1160 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 10,79,34,309-00 లు (అక్షరాల పది కోట్ల డెబ్బై తొమ్మిది లక్షల ముప్పై నాలుగు వేల మూడు వందల తొమ్మిది రూపాయలు) అందజేశామన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్‌లు, మండల పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.



బోగోలు మండలం సాంబశివపురంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కల్లూరు మండలంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహులు యాదవ్

# పట్టువదలని పోరాట వీరుడు పముజుల దశన్న



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): సౌత్ మోపూరులో సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరథరామయ్య సంతాప సభకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పముజుల కుటుంబసభ్యులకు పరామర్శించారు. సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వామపక్షాల నాయకులు మూలం రమేష్, రామరాజు తదితరులతో కలసి సంతాప పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాటా&ఖులడుతూ పముజుల దశరథరామయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. తమకు, దశన్నకు మధ్య 50 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. 1997లో తాను మొదటిసారి మంత్రిగా ఉన్న సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కనుపూరు కాలువను అద్భుతంగా తీర్చిదిద్దడంలో దశన్న కీలకపాత్ర పోషించారన్నారు. 60 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగిన కనుపూరు కాలువ పూడిపోయి రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో జన్మభూమితో జీవం పోసిన మహానాయకుడు దశన్న అని కొనియాడారు. సౌత్ మోపూరులో హైస్కూలు, జూనియర్ కళాశాలల అభివృద్ధిలోనూ దశన్నదే ముఖ్యపాత్ర అన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి పేదలకు పట్టాలు ఇప్పించే విషయంలోనూ అలుపెరగని పోరాటం చేశారన్నారు. ప్రజలకు సంబంధించి ఏ సమస్య చేపట్టినా పరిష్కార మార్గం దొరికేవరకు వదిలిపెట్టేవారు కాదన్నారు. నెల్లూరు రూరల్ ఎంపీపీగా ప్రజలకు సంపూర్ణ న్యాయం చేశారని వెల్లడించారు. అఖిలపక్ష సారా వ్యతిరేక ఉద్యమ కమిటీ కన్వీనర్‌గా జక్కా వెంకయ్య, పముజుల దశరథరామయ్య, వరదయ్య తదితరుల ఆశీర్వాదంతో తనకు అవకాశం లభించిందని సోమిరెడ్డి పేర్కొన్నారు. సారా వ్యతిరేక ఉద్యమ సమయంలో సారా వేలం పాటలను అడ్డుకోవడంలో సమష్టిగా పనిచేసి విజయవంతమయ్యామన్నారు. చరిత్రలో నిలిచిపోయిన ఉద్యమ తీరును టీడీపీ వ్యవస్థాపక అధినేత ఎన్టీఆర్‌కు వివరించామన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులో నిర్వహించిన సభలో ఆయన అధికారంలోకి రాగానే సంపూర్ణ మద్యపాన నిషేధం విధిస్తామని ప్రకటించి అమలు చేశారని గుర్తు చేశారు. నెల్లూరు తీరప్రాంతంలో 33 వేల మెగావాట్ల బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా కూడా అఖిలపక్షంగా ఏర్పడి పోరాడామన్నారు. ఈ పోరాటంలోనూ విజయం సాధించామన్నారు. నేలటూరులోని ఏపీ జెన్ కో థర్మల్ పవర్ ప్లాంటును అదానీకి అప్పగించే ప్రయత్నాన్ని కూడా పోరాడి అడ్డుకున్నామన్నారు. దశన్నతో కలిసి చేసిన పోరాటాలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు.

# ఆళ్లగడ్డలో జోరుగా ఇంటింటికీ టీడీపీ

## పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): పట్టణ సమీపంలోని టిడ్కో హౌసెస్‌ను సందర్శించి "మన భూమా మన ధీమా" కార్యక్రమంతో పాటు "ఇంటింటికీ తెలుగు దేశం" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేపట్టారు. ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ ప్రాంతానికి ఎన్నిసార్లు వచ్చినా ప్రజలు ప్రధానంగా మెయింటెనెన్స్ సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు, తాగునీటి సౌకర్యాల గురించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ గృహాల్లో నాణ్యత లోపాల కారణంగా పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు తెలిపారు. వాస్తవానికి టిడ్కో ఇళ్లను గతంలో చంద్రబాబు నాయుడు పట్టణాల్లో స్థలం లేని నిరుపేదలకు సొంత నివాసం కల్పించాలనే లక్ష్యంతో నిర్మించారన్నారు. అయితే గత ప్రభుత్వంలో అర్హత లేని వారికి ఇళ్లు కేటాయించడం, కొందరు ఇళ్లను అద్దెకు ఇవ్వడం, మరికొందరు రెండు మూడు ఇళ్లు కలిగి ఉండటం వంటి అక్రమాలు జరిగినట్లు ప్రజలు ఫిర్యాదు చేశారని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పూర్తిగా నమోదు చేసి జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్తామని. డ్రైనేజీ, రోడ్లు, అప్రోచ్ రోడ్లు వంటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యలో నిలిచిపోయిన వాటర్ ట్యాంక్ పనులపై కాంట్రాక్టర్‌తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టిడ్కో ఇళ్ల నిర్వహణ బాధ్యత మున్సిపాలిటీదా లేదా టిడ్కో సంస్థదా అనే అంశంపై ఉన్న సందిగ్ధతను కూడా సంబంధిత మంత్రితో చర్చించి స్పష్టత తీసుకుని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామన్నారు. మహిళల భద్రత విషయంలో కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన కొందరి అసాంఘిక కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలకు అదనంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. నిధుల సమస్య ఉంటే మా వంతుగా సహకరించి కెమెరాల ఏర్పాటు చేస్తాము. అదే విధంగా టిడ్కో ఇళ్లను షాపులుగా లేదా ఇతర వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న వారికి ఇప్పటికే అధికారులు నోటీసులు జారీ చేశారు. అలాగే ఇతర ప్రాంతాల్లో సొంత ఇళ్లు ఉన్నవారు కూడా టిడ్కో ఇళ్లను ఆక్రమించి ఉంటే స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని పిలుపునిచ్చారు. లేదంటే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎందుకంటే నిజంగా ఇల్లు లేని నిరుపేదలకు, ఇంకా నివాసం కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు ఈ గృహాలు అందేలా చేయడం మనందరి బాధ్యత అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించి అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.



రెండేళ్ల సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి ప్రచారంలో భాగంగా వెలుగోడులో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

# ప్రజలతో నడిచే నాయకుడికి... ప్రజలే బలం!



బేతంచర్ల (చైతన్యరథం): 10వ రోజు బేతంచర్ల పట్టణంలో 11, 12వ వార్డులో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. సంజీవ్ నగర్, జంగాలపేట, సుబ్బారెడ్డి నగర్ ప్రాంతాల్లో ప్రజల విశేష ఆదరణ మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# రాజముద్రతో అన్నదాతకు పట్టాదారు పాస్‌పుస్తకాలు : ఎమ్మెల్యే పల్లె సింధూర



పుట్టపర్తి (చైతన్యరథం): రైతుల హక్కులను పరిరక్షిస్తూ, భూయాజమాన్యానికి మరింత భరోసా కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఓడి చెరువు మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దబురువారిపల్లి, తిప్పేపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా 2,237 మంది రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పాటు రైతు ఫోటో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆనాడు రైతుల పట్టాదారు పాసుపుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోను ముద్రించి పంపిణీ చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు గౌరవాన్ని కాపాడే విధంగా రైతు ఫోటోతో పాటు ప్రభుత్వ అధికారిక రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. "మన భూమి మన హక్కు" అనే భావనతో రైతులకు వారి భూ హక్కులపై పూర్తి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నియోజవర్గం లో లక్ష కోట్లతో పుట్టపర్తిలో 5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటుతో పుట్టపర్తి నియోజవర్గ అభివృద్ధి గేమ్ చేంజర్‌గా మారడం ఖాయం అన్నారు. ఆమడుగూరు మండలంలో రూ.51వేల కోట్లతో అతి పెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంత అభివృద్ధితో పాటు వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అతి త్వరలో ఓడి చెరువు కు మరో సోలార్ ప్రాజెక్టు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ జయచంద్ర , మాజీ జెడ్పీటీసి పిట్టా ఓబుల్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు తుమ్మల మహబూబ్ బాషా, బోయపల్లి శివారెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నిజాం, కంచి సురేష్, కూటమి నాయకులు మహిళా నాయకురాలు సుభాషిణి, దబురువారిపల్లి, తిప్పేపల్లి పంచాయతీ టీడీపీ కుటుంబ సభ్యులు, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న డ్రాఫ్ట్ బీసీ రక్షణ చట్టంపై అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు.



# చేతనైతే ఆధారాలతో మాట్లాడండి

## మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణల మీద అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

అనంతపురం (చైతన్యరథం): మెగా డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్న వైసీపీ వద్ద ఆధారాలు ఉంటే మాట్లాడాలని.. లేదంటే నోరు మూసుకుని కూర్చోవాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భువనేశ్వర్ నగర్ లో ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నారాయణపురం పంచాయతీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీల సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. గత ప్రభుత్వంలో ఏం చేశారు..కూటమి ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్నది ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇది కక్షలు, కార్పణ్యాలు తీర్చుకుని గొడ్డలి పార్టీ కాదని.. ప్రజా క్షేమం కోరే కూటమి పాలన అని దగ్గుపాటి అన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నాశనం చేస్తే.. అలాంటి శాఖను మంత్రి నారా లోకేష్ ఛాలెంజింగ్ గా తీసుకున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు మించిన స్థాయిలో బడులను మార్చారన్నారు. 16347ఉపాధ్యాయ పోస్టులను ఎలాంటి వివాదం లేకుండా భర్తీ చేస్తే.. దీనిపై వైసీపీ నాయకులు పూటకో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాయలసీమ గురించి ఇక్కడి ప్రాజెక్టుల గురించి కానీ వైసీపీ నాయకులు ఏరోజైనా పట్టించుకున్నారా అని నిలదీశారు. ఈ రోజు హార్టికల్చర్ హబ్ కు 40వేల కోట్లు కేటాయించారని.. పీపీపీ మోడల్లో మరో 60వేల కోట్లు తీసుకొస్తున్నారన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమకు తీసుకొచ్చారని.. ప్రతిష్ఠాత్మక సంస్థలు ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పుతున్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా పోలవరం, అమరావతి వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు కేవలం ప్రభుత్వంపై బురదచల్లాలనే రోజుకో వివాదం సృష్టిస్తున్నారని.. వారు ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్జదుల్లా, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, క్లస్టర్ ఇంచార్జ్ లు దళవాయి వెంకటనారాయణ, వన్నూరప్ప, టిడిపి నాయకులు మారుతి కుమార్ గౌడ్, సున్నం శ్రీనివాసులు, రఘునాథ్, రమేష్, డాక్టర్ హరి ప్రసాద్, సింగవరం వ్యక్తం, నెట్టెం బాలకృష్ణ, అశ్విని, మాధవి, వరాలమ్మ, వెంకటలక్ష్మి, అక్షిత, శోభ, ఆయేషా నేహా, యశోద టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్ర
చైతన్యరథం

AP Non Resident Telugu Society

# ప్రవాసాంధ్రుల సంక్షేమమే లక్ష్యంగా...

## ఏపీఎన్ఆర్టీ రెండో జాబితా విడుదల

## 292 మంది కొత్త కో-ఆర్డినేటర్ల నియామకం

**అమరావతి (చైతన్యరథం):** ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభ్యున్నతి లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్టీ) రెండో విడత జాబితాలో 292 మందిని కో-ఆర్డినేటర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా వారు నివసించే ప్రాంతాల్లోని ప్రవాసాంధ్రుల సంక్షేమానికి కృషి చేస్తారు. భారత ఎంబసీలు, స్థానిక ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్ఆర్ఐలకు అవసరమైన సేవలు, సాయం అందిస్తారు. ఏపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను విదేశాల్లోని తెలుగు ప్రజలకు వేగంగా చేరవేసేలా వ్యవహరిస్తారు. కొత్తగా నియామకమైన కో-ఆర్డినేటర్లకు ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవాసాంధ్రుల భాగస్వామ్యంతో ఏపీ అభివృద్ధితో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుబాయ్‌లో పాస్‌పోర్ట్ సేవలు వేగవంతం



- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే
- పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం
- ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు
- అధికారిక పోర్టల్ ద్వారానే అపాయింట్‌మెంట్
- సేవా రుసుము కేవలం 19 దిర్హామ్‌లు మాత్రమే
- నూతన కాన్సుల్ జనరల్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి

**దుబాయ్:** దుబాయ్‌లో భారత పాస్‌పోర్ట్ సేవలను మరింత వేగవంతం చేసేందుకు ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు నూతనంగా నియమితులైన భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్స్ ద్వారా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రాబోయే స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా 'తత్కాల్' విభాగంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిశీలించి పాస్‌పోర్ట్ సేవలను సాధారణ ప్రాసెసింగ్ గడువులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన 'మీడియా'కు చెప్పారు.

**వాక్-ఇన్ సదుపాయం:** అత్యవసర అవసరాల కోసం తత్కాల్ దరఖాస్తులు, నవజాత శిశువుల పాస్‌పోర్ట్ దరఖాస్తులు, ఎమర్జెన్సీ సర్టిఫికెట్ కోసం వచ్చేవారికి వాక్-ఇన్ సదుపాయం అందుబాటులో ఉందని స్పష్టం చేశారు.

**అధికారిక వెబ్‌సైట్ ద్వారానే అపాయింట్‌మెంట్:** పాస్‌పోర్ట్ సేవల కోసం అపాయింట్‌మెంట్‌లు బుక్ చేసుకునే సమయంలో ప్రజలు కేవలం అధికారిక పోర్టల్ consularsevainuae.com ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మూడో పక్షం (Third Party) పేరుతో పనిచేస్తున్న మోసపూరిత సేవా సంస్థలను నమ్మి అదనపు డబ్బులు చెల్లించవద్దని హెచ్చరించారు. అన్ని కాన్సులర్ సేవలకు ప్రామాణిక సేవా రుసుము కేవలం 19 దిర్హామ్‌లు మాత్రమేనని, దీనికి అదనంగా ఎలాంటి ఛార్జీలు ఉండవని తేల్చిచెప్పారు.

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం తరపున దుబాయ్‌లో పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి వివరించారు.

**హర్ ఘర్ తిరంగా (ఆగస్టు 9-17):** ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరూ జాతీయ జెండాతో సెల్ఫీ లేదా ఫొటో తీసుకుని పంచుకోవాలని పిలుపునిచ్చారు.

**సూర్య పథ్ తిరంగా:** ప్రపంచవ్యాప్తంగా భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో తూర్పు నుంచి పడమర దిశగా సూర్యోదయాన్ని అనుసరిస్తూ తిరంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జాతీయ గీతం సామూహిక గానం, దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

**'భారత్ కో జానియే' క్విజ్:** ప్రత్యేక స్వాతంత్ర్య దినోత్సవ ఎడిషన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో ఎన్ఆర్ఐలు, భారత సంతతి ప్రజలు, విదేశీ పౌరులు కూడా పాల్గొనవచ్చు.

**టాప్-5 విజేతలకు సత్కారం:** 'భారత్ కో జానియే' క్విజ్‌లో తొలి ఐదు స్థానాల్లో నిలిచిన వారిని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దుబాయ్‌లోని భారత కాన్సులేట్‌లో సత్కరిస్తామని, ప్రథమ విజేతకు ప్రత్యేక బహుమతి అందజేస్తామని కాన్సుల్ జనరల్ విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పారు.

### టెక్సాస్‌లో అట్టహాసంగా

# 'టాంటెక్స్' సాహిత్య సదస్సు



**టెక్సాస్:** మన భాష, సాహిత్యం, సంస్కృతి పరిరక్షణ ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ఆధ్వర్యంలో 'నభూతో నభవిష్యత్' అన్నట్లుగా 'నెలనెల తెలుగు వెన్నెల' వేదికగా 228వ సాహిత్య సదస్సు అత్యంత వైభవంగా జరిగింది. లూయిస్ విల్ నగరంలోని ప్రత్యేక సమావేశ మందిరంలో కార్యక్రమం జరిగింది. 'తెలుగు సాహిత్య విమర్శ-నాడు-నేడు' అంశంపై ముఖ్య అతిథి రాచపాళెం చంద్రశేఖర రెడ్డి ప్రసంగం, 'హరికథా పితామహ అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు' అంశంపై మరో ముఖ్య అతిథి డాక్టర్ ముప్పవరపు సింహాచలశాస్త్రి ప్రసంగం సాహితీప్రియులను విశేషంగా అలరించాయి.

డాక్టర్ ముప్పవరపు సింహాచలశాస్త్రి "గజాననమ్ భూత గణాధి సేవితం..." అంటూ ప్రార్థన గీతాన్ని రాగయుక్తంగా, వీనుల విందుగా ఆలపించడంతో సదస్సు లాంఛనంగా ప్రారంభమైంది. కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి తన ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ సమాజము, సాహిత్యము, సాహిత్య విమర్శ ఈ మూడింటి మధ్య విడదీయరాని బంధమున్నదని పేర్కొన్నారు. కథల్లో నాటకీయత కన్నా సజీవ చిత్రణ గొప్పగా కనబడాలన్నది తన అభిప్రాయమని తెలిపారు.

మరో ముఖ్య అతిథి డాక్టర్ ముప్పవరపు వెంకట సింహాచల శాస్త్రి మాట్లాడుతూ... హరికథా గానంతో విజయనగర ఖ్యాతిని యావత్ ప్రపంచానికి తెలియజేసిన ఆదిభట్ల నారాయణదాసు చిరస్మరణీయులన్నారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాల్లోనూ తనకున్న ప్రతిభను జోడించి తయారుచేసుకున్న 'హరికథ' కళను నారాయణదాసు అత్యున్నత శిఖరాలకు తీసుకొనిపోయారని వివరించారు.

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ప్రస్తుత అధ్యక్షులు మాధవి లోకిరెడ్డి తరపున సంస్థ ఉత్తరాధ్యక్షులు ఉదయ్ కిరణ్ నిడిగంటి, సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడ, డాక్టర్ ప్రసాద్ తోటకూర, డాక్టర్ శ్రీనివాసరెడ్డి వంటి అనేకమంది సాహితీ ప్రియుల సమక్షంలో ముఖ్య అతిథులకు సన్మాన పత్ర జ్ఞాపిక చదివి వినిపించి పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

డాక్టర్ ప్రసాద్ తోటకూర, డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి, సుబ్రహ్మణ్యం జొన్నలగడ్డ, డాక్టర్ ఇస్మాయిల్ పెనుకొండ, అనంత్ మల్లవరపు, సతీష్ బండారు, చిన్న సత్యం వీర్నాపు వంటి సంస్థ పూర్వ అధ్యక్షులతో పాటు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, చంద్రహాస్ మద్దుకూరి, రాజా రెడ్డి, శ్రీనివాస్‌రాజు, లెనిన్ బండ, లెనిన్ వేముల, కిరణ్మయి గుంట తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఎన్ఆర్టీఎస్ ఇంటర్నేషనల్ టూర్ కో-ఆర్డినేటర్‌గా

# మురళీకృష్ణ



**తాడేపల్లి (చైతన్యరథం):** ప్రవాసాంధ్రులతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు 'ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ' (ఏపీఎన్ఆర్టీఎస్) కీలక నిర్ణయం తీసుకుంది. సొసైటీ అంతర్జాతీయ టూర్ కో-ఆర్డినేటర్‌గా నూజివీడు మండలం కర్తేనిపాడు గ్రామానికి చెందిన రాపర్ల మురళీకృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఎన్ఆర్టీఎస్ అధ్యక్షుడు, ఎన్ఆర్ఐ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు డాక్టర్ రవికుమార్ వేమూరి ఈ మేరకు అధికారిక ప్రొసీడింగ్స్ (06/APNRTS/President/2026) విడుదల చేశారు. తాడేపల్లిలోని ప్రధాన కార్యాలయంలో ఉత్తర్వుల ప్రతిని మురళీకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విదేశీ తెలుగు సంఘాలను ఏకీకృతం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసుల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఈ నియామకం దోహదపడుతుందన్నారు. మురళీకృష్ణ ఇకపై విదేశాల్లో ఏపీఎన్ఆర్టీఎస్ నిర్వహించే పర్యటనలు, ప్రవాసాంధ్రుల సమావేశాలు, అంతర్జాతీయ డయాస్పోరా ఈవెంట్లు, లాజిస్టిక్స్, ప్రొటోకాల్‌లను సమన్వయం చేస్తారు.



# అమెరికాలో భారత్‌కు అరుదైన గౌరవం

## ఆగస్టు 15న 'ఇండియా డే'గా ప్రకటించిన మసాచుసెట్స్ రాష్ట్రం

## భారత సంతతి సేవలను గుర్తించే నిర్ణయం: గవర్నర్ మౌరా హీలీ

**మసాచుసెట్స్:** భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవమైన 'ఆగస్టు 15'కు అమెరికాలో అరుదైన, ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆ రోజును అధికారికంగా 'ఇండియా డే'గా అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రం ప్రకటించింది. తమ రాష్ట్ర ప్రగతిలో భారత సంతతి ప్రజలు అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు మసాచుసెట్స్ గవర్నర్ మౌరా హీలీ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక, వేడుక కార్యక్రమాల్లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గవర్నర్ మౌరా హీలీ ఓ ప్రకటన విడుదల చేస్తూ భారత్‌పై ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. "భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ఎన్నో విభిన్న జాతలు, మతాలు, భాషలు, ఆచార వ్యవహారాలు ఉన్నప్పటికీ భారతీయుల్లో గొప్ప ఐక్యత కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో సుమారు 3.6 కోట్ల మంది భారతీయ మూలాలున్న ప్రజలు నివసిస్తున్నారు. కేవలం అమెరికాలోనే



50 లక్షలకు పైగా భారత సంతతి ప్రజలు ఉన్నారు" అని ఆమె పేర్కొన్నారు. అమెరికా సామాజిక, పౌర, ఆర్థిక ప్రగతిలో భారతీయులు కీలక పాత్ర పోషిస్తున్నారని గవర్నర్ కొనియాడారు. వైద్యం, విజ్ఞానం, సాంకేతికత, విద్య, వ్యాపారం, ప్రజాసేవ వంటి కీలక రంగాల్లో భారత సంతతి వ్యక్తులు విశేషమైన సేవలందిస్తూ దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని ప్రశంసించారు.

# కశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టీకరణ



జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్స్ 370, 35(ఏ) రద్దుతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. మహిళలు, అణగారిన వర్గాలకు పూర్తిగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా బుధవారం నివాళి అర్పించి ఆయనను స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు



# పార్లమెంట్‌లో గందరగోళానికి తెర

## ఎంపీ రాహుల్ సహా విపక్ష నేతలతో కేంద్ర మంత్రి రిజుజు మంతనాలు

పార్లమెంట్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు కేంద్రం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని రాహుల్ ఛాంబర్‌లో సుమారు 50 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ తదతర ముఖ్యులు పాల్గొన్నారు. ఈ భేటీలో వివాదాస్పద డీలిమిటేషన్ బిల్లు, ఫారిన్ కంట్రిబూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ సవరణ బిల్లుపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు సమాచారం. అయితే.. రిజిజు అభ్యర్థనను రాహుల్ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరంలో జరిగిన విరాళాల చోరీ ఆరోపణలపై చర్చ, అలాగే ఢిల్లీలో జూలై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యకు సంబంధించి హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేసే వరకు సభలో కార్యకలాపాలను అడ్డుకుంటామని రిజిజుతో రాహుల్ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాహుల్‌తో భేటీ అనంతరం కిరణ్ రిజిజు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ సహా ఇతర విపక్ష నేతలతోనూ రిజిజు భేటీ అయ్యే అవకాశముంది. సభ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా దృష్టి సారించిన కేంద్రం.. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది.

# భారత సార్వభౌమాధికారానికి లోబడి నడుచుకోవాలి

## ఫేస్ బుక్ యాజమాన్యం తీరుపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం, సీఈఓ క్షమాపణ








ఫేస్‌బుక్ యాజమాన్యానికి కేంద్రప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలసిందే. కేంద్రం సమన్లకు ఫేస్‌బుక్ యాజమాన్యం స్పందించింది. మెటా గ్లోబల్ బృందం, కేంద్ర ఐటీ శాఖ అధికారులు బుధవారం సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పోస్ట్ తొలగింపు, చైల్డ్ అబ్యూస్ కంటెంట్‌పై మెటాను కేంద్ర ప్రభుత్వం స్పష్టత కోరింది. సాంకేతిక లోపాలు, అల్గోరిథం పక్షపాతంపై ఐటీ మంత్రిత్వ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని వీడియోను అకారణంగా తొలగించడంపై మెటా బృందాన్ని కేంద్రం నిలదీసింది. 'సాంకేతిక లోపం' వల్లే ఇలా జరిగిందని మెటా ప్రతినిధులు వాదించగా.. కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ అంశంపై నిష్పాక్షిక విచారణ జరిపి.. నివేదిక ఇవ్వాలని మెటా ప్రతినిధులకు కేంద్రం స్పష్టం చేసింది. మూడు రోజుల్లో మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణ చెప్పకపోతే 'సేఫ్ హార్బర్' రక్షణ రద్దు చేస్తామని పార్లమెంటరీ ప్యానెల్ హెచ్చరించిన వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్లాట్‌ఫామ్‌లలో బాలల లైంగిక వేధింపుల మెటీరియల్ (సీఎస్ఏఎమ్) డీప్‌ఫేక్ కంటెంట్ నిరోధంలో వైఫల్యాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించింది. ప్రధాని వీడియోను బ్లాక్ చేసే అల్గోరిథం.. అశ్లీల, నేరపూరిత కంటెంట్‌ను ఎందుకు అడ్డుకోవడం లేదని కేంద్ర అధికారులు ప్రశ్నించారు. భారతీయ చట్టాలు, సార్వభౌమాధికారానికి లోబడి నడుచుకోవాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంబంధించిన వీడియో తొలగింపుపై మెటా దిగొచ్చింది. ఈ మేరకు మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్.. ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పారు. సీఎస్ఏఎమ్, డీప్‌ఫేక్ కంటెంట్ వ్యాప్తిపై విచారం వ్యక్తం చేసిన మెటా.. కొన్ని రకాల కంటెంట్‌ను బూస్ట్ చేయడానికి భారీగా డబ్బులు తీసుకున్నట్టు అంగీకరించింది. అంతే కాకుండా తమ ప్లాట్‌ఫామ్ నిర్వహణలో జరిగిన పొరపాట్లను కూడా అంగీకరించింది. కాగా.. ప్రధాని మోదీకి సంబంధించిన జూలై 23 నాటి వీడియోను తొలగించడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మెటాను పార్లమెంటరీ కమిటీ బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం సహా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మూడు రోజుల అల్టిమేటం జారీ చేసింది. ఈ మేరకు దిగొచ్చిన మెటా.. మోదీని క్షమాపణలు చెప్పింది.

# ఎన్నికల బరిలోకి దిగే ఆలోచన లేదు

## తాజాగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పష్టీకరణ



నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్త ఉద్యమానికి నాయకత్వం వహించిన కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) రాజకీయ ఆరంగేట్రంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తాజాగా క్లారిటీ ఇచ్చారు. పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారే ఉద్దేశం తమకు లేదని బుధవారం స్పష్టం చేశారు. నేరుగా ఎన్నికల బరిలోకి దిగేకంటే ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతామని పేర్కొన్నారు. మహారాష్ట్రలో తన మద్దతుదారులను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతానికి సీజేపీ ప్రెషర్ గ్రూప్‌గా కొనసాగుతుంది. భారత్‌కు ఇలాంటి వాటి అవసరం ఉంది' అని అన్నారు. అంతకుముందు, సీజేపీ టాప్ నాయకత్వం ఛత్రపతి శంభాజీ నగర్‌లో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ఈ నేపథ్యంలో సీజేపీ రాజకీయ ఆరంగేట్రం చేయొచ్చన్న అంచనాలు వచ్చాయి. వీటిని ఖండిస్తూ దీప్కే తాజాగా వివరణ ఇచ్చారు. దేశవ్యాప్తంగా తమ జెన్ జీ మద్దతుదారుల సలహాలు తీసుకున్నాకే తమ దీర్ఘకాలిక ప్రణాళికపై చర్యలు తీసుకుంటామని దీప్కే గతంలో పలు సందర్భాల్లో చెప్పారు. మొదట ఆన్‌లైన్ ఉద్యమంగా ప్రారంభమైన సీజేపీ ఆ తరువాత పేపర్ లీక్‌పై న్యూఢిల్లీలో క్షేత్రస్థాయిలో నిరసనకు దిగిన విషయం తెలిసిందే.



# ఆందోళనల వేళ.. భద్రతాదళాలు సంయమనం పాటించాలి

## సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం

'సంసద్ చలో' మార్చ్‌లో ఉద్రిక్తతలపై సుప్రీంకోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని స్పష్టం చేసింది. యువత రాళ్లు విసిరినా కఠినంగా వ్యవహరించవద్దని పేర్కొంది. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత అని సుప్రీంకోర్టు పేర్కొంది. జులై 20న 'సంసద్ చలో' మార్చ్‌లో హింసను ప్రేరేపించిన నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్లు తమ వాదన వినిపిస్తూ నిరసన సమయంలో హద్దుమీరిన వారిపై చర్యలు తీసుకోకపోతే ప్రమాదకరమైన ఒరవడికి నాంది పలికినట్టు అవుతుందని హెచ్చరించారు. అయితే, నిరసనకారుల సమస్యను 'వినడమే' బలమైన ఆయుధమని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుందని కూడా సీజేఐ ధర్మాసనం హెచ్చరించింది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే ప్రాధాన్యం ఇవ్వాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్రమైన ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుందని హెచ్చరించారు. అయితే, ఇటువంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలనే విషయంలో పోలీసులకే అనుభవం, అవగాహన ఉంటాయని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయి దాటకుండా చూడాలని కూడా సర్వోత్తన్న న్యాయస్థానం సూచించింది. పిటిషనర్ల కేసును ఈ నిరసనలకు సంబంధించిన ఇతర పిటిషన్‌లతో ట్యాగ్ చేసింది.

# భారత్‌కు దూరమవ్వాలని అనుకోవట్లేదు..



**- హసీనా ప్రకటన వేళ బంగ్లాదేశ్ వ్యాఖ్య**

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా త్వరలోనే స్వదేశానికి తిరిగెళ్లే యోచనలో ఉన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు సూచనప్రాయంగా వెల్లడించిన ఆమె.. తాజాగా మీడియా ముందుకు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఢిల్లీలో పత్రికా విలేకరులను ఉద్దేశించి బుధవారం ఆమె ప్రసంగించనున్నారు. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం స్పందించింది. పొరుగు దేశం భారత్‌తో ఉన్న స్నేహపూర్వక సంబంధాలు చెడిపోవాలని తాము కోరుకోవట్లేదని బంగ్లా విదేశాంగశాఖ సహాయ మంత్రి షామా ఒబేద్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్ అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నట్టు తెలిపారు. పొరుగు దేశంనుంచి హసీనా సహా ఇతర అవామీ లీగ్ నాయకులు రాజకీయ ప్రకటనలు చేయడంపై తమ ఆందోళనలను ఇప్పటికే పలుమార్లు భారత్‌కు తెలియజేశామని షామా వెల్లడించారు. హసీనా మీడియా సమావేశంతో తమకు ఎలాంటి సంబంధం లేదని భారత్ స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. మరోవైపు హసీనా ప్రసంగాలు, ప్రకటనలు, ఇంటర్వ్యూలు, ఆడియో/ వీడియో సందేశాలను ప్రచురించడం/ ప్రసారం చేయడాన్ని నిషేధిస్తున్నట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తమ దేశంలోని మీడియా సంస్థలను హెచ్చరించింది.

**ఏమి మాట్లాడనున్నారు..?**

బంగ్లాలో విద్యార్థుల తిరుగుబాటు ఫలితంగా అధికారాన్ని కోల్పోయి భారత్‌కు పారిపోయి వచ్చిన అనంతరం హసీనా విలేకరులను ఉద్దేశించి మాట్లాడటం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో ఆమె వర్చువల్ పద్ధతిలో పాల్గొంటారు. ఇందులో ఆమె బంగ్లాదేశ్‌కు ఎప్పుడు వెళ్తారనే విషయంతోపాటు భవిష్యత్ ప్రణాళికలను ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో హసీనా కుమారుడు సాజీబ్ వాజెద్, ఇతర అవామీ లీగ్ నేతలు పాల్గొనే అవకాశముంది. అయితే, ఈ సమావేశంతో తమకెలాంటి సంబంధం లేదని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. దీనిని ఒక ప్రైవేటు మీడియా సంస్థ ఏర్పాటు చేస్తోందని వెల్లడించింది.

# హర్మ్యూజ్‌ను తెరుస్తారా లేదా!

**భగ్గుమన్న ట్రంప్..**
**టెహ్రాన్‌కు మూడిందంటూ హెచ్చరిక**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మ్యూజ్ జలసంధిని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా.. వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈసారి చర్చలనుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్‌ను ట్రంప్ హెచ్చరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతి పెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు



తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మ్యూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే ఈ చర్చలు సాగుతున్నాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఏ మలుపు తిరుగుతాయన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# ఉక్రెయిన్‌పై రష్యా అటాక్

***తాజా దాడుల్లో 17 మంది మృతి***



ఉక్రెయిన్‌పై బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో రష్యా అటాక్ చేసింది. తాజా దాడిలో 17మంది మరణించారు. 44మంది గాయపడినట్టు అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. కీవ్‌పై చాలా భీకరస్థాయిలో రష్యా విరుచుకుపడింది. బుధవారం అర్థరాత్రినుంచి ఆ దాడులు మొదలయ్యాయి.

నగరంలోని మిలిటరీ అడ్మినిస్ట్రేషన్‌ను రష్యా టార్గెట్ చేసినట్టు తెలిసింది. దాడులవేళ సుమారు గంటకుపైగా ఎయిర్ రెయిడ్ సైరన్లను మోగించారు. క్షిపణుల దాడులవల్ల రెసిడెన్షియల్ బిల్డింగ్‌లు, వేర్‌హౌజ్‌లు ధ్వంసమయ్యాయి. అయితే రష్యా బాలిస్టిక్ దాడుల్ని తిప్పికొట్టేందుకు అమెరికా నిర్మిత పేట్రియాట్ మిస్సైల్ ఇంటర్‌సెప్టార్లు కావాలని ఉక్రెయిన్ తమ మిత్రదేశాలను కోరింది.

కీవ్‌లోవున్న లాజిస్టిక్ హబ్స్, సప్లయ్ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు రష్యా రక్షణ శాఖ తెలిపింది. రకరకాల ఆయుధాలు, మిలిటరీ ఉత్పత్తులు ఆ స్టోరేజ్ కేంద్రాల్లో ఉన్నట్టు పేర్కొన్నారు. నల్ల సముద్రం పోర్టు ఒడిసీ వద్ద వెపన్స్, మిలిటరీ సామాగ్రి సరఫరా చేస్తున్న మూడు కార్గో నౌకలను కూడా పేల్చినట్టు తెలిసింది. రష్యా సుమారు 24 బాలిస్టిక్ క్షిపణులు, నాలుగు యాంటీ షిప్ మిస్సైల్‌తో దాడి చేసినట్టు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. 115 డ్రోన్లతో దాడి చేయగా, దాంట్లో తమ రక్షణ వ్యవస్థ 98 డ్రోన్లను అడ్డుకున్నట్లు ఉక్రెయిన్ తెలిపింది.



## చంద్రుడిపై కూలిన స్పేస్ ఎక్స్ శకలం

స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ అవశేషం ఒకటి చంద్రుడిపై కుప్పకూలింది. శాస్త్రవేత్తలు ఇంకా ఈ ఘటనను ధ్రువీకరించలేదు. కానీ ఈ ప్రక్రియ పూర్తై ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌కు చెందిన రీయూజబుల్ భాగమొకటి చంద్రుడిపై కూలింది. జనవరి 2025లో ఆ రాకెట్‌ను ప్రయోగించారు. ఐదు అంతస్తుల ఎత్తున్న సైజులో ఆ రాకెట్ శకలం ఉంటుందని భావిస్తున్నారు. భూమిపై ఆ రాకెట్ ముక్క బరువు సుమారు 4వేల కేజీలు ఉంటుంది. ఐన్‌స్టీన్ క్రాటర్ వద్ద స్పేస్‌ఎక్స్ శకలం కూలి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాకెట్ కుప్పకూలండం వల్ల చంద్రుడిపై భారీ స్థాయిలో లోయ ఏర్పడనున్నట్టు ఖగోళ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. చంద్రుడినుంచి ఉద్భవించే దూళి, తాకడివల్ల ఏర్పడిన అగాధానికి చెందిన ఫోటోలను అమెరికా టెలిస్కోప్‌లు, నాసా లూనార్ రికన్నయిసెన్స్ ఆర్బిటార్, దక్షిణ కొరియాకు చెందిన దనూరి ప్రోబ్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. గంటకు సుమారు 5400 మైళ్ల వేగంతో ఆ స్పేస్‌ఎక్స్ రాకెట్ శకలం ప్రయాణించినట్టు తెలుస్తోంది. ఏడాదినుంచి ఆ రాకెట్ శకలం రోదసీలో చక్కర్లు కొడుతోంది. చంద్రుడిపై రాకెట్ కుప్పకూలడం వల్ల భూమికి ఎటువంటి ప్రమాదం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రాకెట్ ఢీకొనడం వల్ల చంద్రుడిపై సుమారు 18 మీటర్ల లోతు, 12 మీటర్ల వెడల్పుండే లోయ ఏర్పడే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.

## దద్దరిల్లిన దుబాయ్

**20 నిమిషాలలో 7 వరుస పేలుళ్లు**



వరుస పేలుళ్లతో దుబాయ్ దద్దరిల్లింది. జెబెల్ అలీ పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారం రాత్రి భారీ పేలుళ్లు చోటుచేసుకున్నాయి. కేవలం 20 నిమిషాల్లోనే 7 భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పేలుళ్ల కారణంగా పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ పారిశ్రామిక ప్రాంతం పక్కనే ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాశ్రయం ఉంది. పేలుళ్ల అనంతరం దుబాయ్‌లోని ఓడరేవుకు ఆనుకుని ఉన్న ఇంధన నిల్వ, రవాణా కోసం ఉపయోగించే ఒక గిడ్డంగిలో మంటలు చెలరేగినట్టు ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. ఈ ఘటనలో ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. పేలుళ్ల వెనక హూతీల హస్తముందని ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. యెమెన్ నుంచి ఈ క్షిపణి దాడులు జరిగినట్టు ఇరాక్ ఆరోపించింది. కాగా ఈ పేలుళ్లపై యూఏఈ అధికారిక ప్రకటన చేయలేదు.

# మసాచుసెట్స్‌లో ఆగస్టు 15న ‘ఇండియా డే’



భారత్‌కు స్వాతంత్ర్యం లభించిన ఆగస్టు 15వ తేదీకి అమెరికాలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ఆ రోజును ‘ఇండియా డే’గా మసాచుసెట్స్ ప్రకటించింది. తమ రాష్ట్రానికి భారత సంతతి ప్రజలు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు గవర్నర్ మౌరా హీలీ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో పెద్దఎత్తున ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. “భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. విభిన్న జాతులు, మతాలు, భాషలు, ఆచారాలు అక్కడ ఉన్నాయి. ఇన్ని వ్యత్యాసాలు ఉన్నప్పటికీ భారతీయులందరిలో ఐక్యత కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో 3.6 కోట్లమంది భారతీయ మూలాలున్న ప్రజలు నివసిస్తున్నారు. అమెరికాలోనే 50 లక్షలకు పైగా భారత సంతతి ప్రజలు ఉన్నారు. సామాజిక, పౌర, ఆర్థిక రంగాల్లో అమెరికాకు వీరు విశేష సేవలు అందిస్తున్నారు. వైద్యం, విజ్ఞానం, సాంకేతికత, విద్య, వ్యాపారం, ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారు” అని మసాచుసెట్స్ గవర్నర్ పేర్కొన్నారు.

స్పోర్ట్స్

చైతన్యరథం



# విజేతలకు ఘన స్వాగతం

కామన్వెల్త్ క్రీడల్లో దేశానికి పతకాల పంట పండించి మంగళవారం ఢిల్లీకి చేరుకున్న భారత క్రీడాకారులకు దేశ రాజధానిలో ఘనస్వాగతం లభించింది. ఏడు పసిడి పతకాలు గెలిచిన బాక్సర్లతో పాటు జూడోలో భారత్‌కు చరిత్రాత్మక స్వర్ణాన్ని అందించిన అస్మితకు ఎయిర్‌పోర్ట్‌లో వందలాది అభిమానులు స్వాగతం పలికారు. మెడలో పూలమాలలతోపాటు రూ.50 నోట్లతో తయారుచేసిన దండ వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అస్మిత స్పందిస్తూ.. 'జూడోలో దేశానికి గోల్డ్ మెడల్ అందించాలనేది నా కల. గ్లాస్గోకు వెళ్లినప్పుడూ అదే నా మనసులో ఉండేది. భారత్‌కు వెళ్తే స్వర్ణంతోనే వెళ్లాలి అనుకునేదాన్ని' అని తెలిపింది.

## శ్రీలంకతో టెస్టు సిరీస్..

# ప్రాక్టీస్‌లో టీమ్ ఇండియా

### - స్పిన్‌తో రాహుల్, జైస్వాల్ కుస్తీ -







రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంకకు చేరుకున్న శుభమన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు బుధవారం ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొంది. ఆగస్టు 7నుంచి కొలంబోలో శ్రీలంక ఎలెవన్‌తో టీమ్ ఇండియా మూడు రోజుల వార్మప్ మ్యాచ్ ఆడనుంది. 15న మొదలయ్యే తొలి టెస్టుకు గాలె ఆతిథ్యమిస్తుండగా.. కొలంబో వేదికగా 23నుంచి రెండో మ్యాచ్ జరుగుతుంది. టీమ్ ఇండియా ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చి ప్రాక్టీస్ చేశారు. శ్రీలంక పర్యటనకు బయల్దేరేముందు భారత టెస్టు ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ స్పిన్‌తో కుస్తీలు పట్టారు. ఆది, సోమవారాల్లో ఇద్దరూ ముంబై బాంద్రాలోని స్పోర్ట్స్ సెంటర్‌లో స్పిన్‌ను మెరుగ్గా ఆడేందుకు తీవ్రంగా శ్రమించారు. లంకతో సిరీస్‌కు జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన ముంబై స్పిన్నర్ తనుష్ కొటియాన్‌తోపాటు మరికొంతమంది లోకల్ స్పిన్నర్లతో ఓపెనింగ్ ద్వయం నెట్స్‌లో చెమటోడ్చింది. గతంలో స్పిన్‌ను అలవోకగా ఎదుర్కొనే భారత బ్యాటర్లు.. గడిచిన రెండేండ్లుగా స్వదేశంలో ప్రత్యర్థుల స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిల్లాడుతూ తీవ్ర విమర్శల పాలవుతున్న విషయం తెలిసిందే. రాబోయే లంక సిరీస్ సైతం టీమిండియాకు కఠిన సవాలే. ఆ జట్టులో ప్రభాత్ జయసూర్య తన స్పిన్ మాయాజాలంతో ముప్పుతిప్పలు పెట్టగల సమర్థుడు. దీంతో భారత



ఓపెనర్లు అతడిని నిలువరించేందుకు ప్రత్యేకంగా స్పిన్‌పైనే ఫోకస్ పెట్టారు.

**నెట్ బౌలర్లుగా నలుగురు స్పిన్నర్లు..**

లంకతో సిరీస్‌లో స్పిన్‌ను మెరుగ్గా ఎదుర్కొనేందుకు బీసీసీఐ.. జట్టుతోపాటు నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లను ఎంపికచేసింది. కొటియాన్ (ఆఫ్ స్పిన్), విప్రాజ్ నిగమ్ (లెగ్ స్పిన్), శివాంగ్ కుమార్ (లెఫ్టార్మ్ రిస్ట్ స్పిన్), హర్ష్ దూబే (లెఫ్టార్మ్ ఆర్తోడాక్స్).. నెట్స్‌లో గిల్ సేనకు పరీక్ష పెట్టనున్నారు. ఇప్పటికే జట్టులో రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, మానవ్ సుతార్, సారాంశ్ జైన్ ఉండగా ఈ నలుగురినీ నెట్ బౌలర్లుగా పంపించడం గమనార్హం. ఇదిలాఉండగా మంగళవారం సాయంత్రం భారత జట్టు కొలంబోలో దిగింది. లంకతో టెస్టు సిరీస్ ఈనెల 15నుంచి మొదలుకానుంది.

# ఈసారి గురి తప్పం..

### - జీబీటీ 2027పై ఆసిస్ కోచ్ ఆండ్రూ
### - భారత్ కోసం ఆసిస్ స్పెషల్ బ్లూప్రింట్ రెడీ



భారత్ వేదికగా జరగనున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీకి ఇంకా ఐదు నెలలే సమయముంది. ఇప్పటినుంచే ఐదు టెస్టుల సిరీస్‌ను నెగ్గేందుకు ఆస్ట్రేలియా కోచింగ్ బృందం తమ వ్యూహాలకు పదునుపెట్టింది. ఎలాగైనా టీమ్ ఇండియాను ఓడించి ట్రోఫీని సగర్వంగా తమ దేశానికి తీసుకెళ్లాలనేది ఆస్ట్రేలియా ఆలోచన. అందుకోసం బ్లూ ప్రింట్‌ను సిద్ధం చేసినట్టు ఆసీస్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ వెల్లడించాడు. జనవరి 21నుంచి నాగ్‌పూర్ వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. "భారత్‌లోని పరిస్థితులకు అలవాటు పడేందుకు మాకు తగినంత సమయం ఉందని అనుకుంటున్నా. అక్కడికి వెళ్లి మేం ఎలాంటి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడటం లేదు. అయితే, అక్కడి వాతావరణం, పిచ్‌ను అర్థం చేసుకొనేందుకు మా ట్రైనింగ్ క్యాంప్‌లోనే ఏర్పాట్లు చేసుకుంటాం. వేదిక ఎక్కడనేది ఇప్పుడే చెప్పలేను. గతంలో యూఏఈలోనూ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసుకున్నాం. బెంగళూరులోనే ఓసారి ట్రైనింగ్ క్యాంప్ పెట్టుకొన్నాం. టీమ్ ఇండియాలోని ప్రతి ఆటగాడికీ ఎలా చెక్ పెట్టాలనే అంశాలపైనా లోతుగా దృష్టిసారించాం" అని డొనాల్డ్ తెలిపాడు..

**స్పెషలిస్టులపైనే ఫోకస్..**

"ఈ ఏడాది డిసెంబర్ న్యూజిలాండ్‌తో మేం నాలుగు టెస్టుల సిరీస్ ఆడుతున్నాం. అందులో బాగా ఆడిన ప్లేయర్లలో ఎవరు భారత్‌లో రాణించగలరని భావిస్తే వారినే ఎంపిక చేస్తాం. మరీ ముఖ్యంగా స్పెషలిస్ట్ ఆటగాళ్లవైపే మొగ్గు చూపిస్తాం. అలాగని కివీస్‌తో తలపడిన టీమును భారత్‌కు పంపిస్తామని కచ్చితంగా చెప్పలేం. మరోవైపు, బిగ్బాష్ కమిట్మెంట్స్‌ను చూడాల్సి ఉంది. అయితే, కీలకమైన ఆటగాళ్లు మరింత సన్నద్ధత అయ్యేలా చూసుకుంటాం" అని మెక్‌డొనాల్డ్ స్పష్టం చేశాడు. 2004-05 నుంచి భారత్ వేదికగా జరిగిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా సొంతం చేసుకోలేకపోతోంది. ఈసారి ఆ లోటును పూడ్చుకోవాలని కంగారూల ఆకాంక్ష మరోవైపు, ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్‌కు చేరుకోవాలంటే టీమిండియాకు ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. ఇందులో గెలిస్తేనే ఫైనల్ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి.

# కరేబియన్స్‌కు అగ్నిపరీక్ష

***వన్డే వరల్డ్ కప్ డైరెక్ట్ క్వాలిఫికేషన్‌కు ఛాన్సుందా?***

2027 వన్డే ప్రపంచ కప్‌నకు వెస్టిండీస్ నేరుగా అర్హత సాధించే పరిస్థితులు కనిపించడం లేదు. వన్డే ర్యాంకింగ్స్ ఆధారంగా నేరుగా టోర్నీకి అర్హత సాధించడానికి ఐసీసీ ఈ సెప్టెంబర్ 30 వరకు డెడ్‌లైన్ విధించింది. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-8లో ఉన్న దేశాలు నేరుగా అర్హత సాధిస్తాయి. వీటితోపాటు సహ-ఆతిథ్య దేశాలుగా సౌతాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో పదో స్థానంలో ఉన్న కరేబియన్ జట్టు.. కటాఫ్ తేదీనాటికి రెండు వన్డేలు మాత్రమే ఆడనుంది. ఆ రెండూ సెప్టెంబర్‌లో భారత్‌తోనే జరగనున్నాయి. ఆ రెండింటిలో గెలిచినా విండీస్ టాప్-8లో నిలిచే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. వెస్టిండీస్ భవితవ్యం అఫ్గానిస్థాన్, ఐర్లాండ్ మధ్య జరగనున్న ఐదు వన్డేల సిరీస్‌పై ఆధారపడి ఉంది. అఫ్గాన్ ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉండగా, ఐర్లాండ్ 12వ స్థానంలో ఉంది. ఒకవేళ ఐర్లాండ్ 4-1 లేదా 5-0 తేడాతో సిరీస్‌ను గెలిచి.. భారత్‌ను విండీస్ రెండు వన్డేల్లోనూ ఓడిస్తే టాప్- 8లోకి వచ్చే అవకాశముంది. ఒకవేళ ఐర్లాండ్ సిరీస్‌ను అఫ్గాన్ కైవసం చేసుకుంటే వెస్టిండీస్ దాదాపుగా డైరెక్ట్ క్వాలిఫికేషన్‌కు దూరమవుతుంది. 2023 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్‌కు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు వన్డే ర్యాంకింగ్స్ లో టాప్-8లో నిలవలేక ప్రపంచ కప్ క్వాలిఫైయర్స్ ఆడింది. సూపర్-6 దశలో స్కాట్లాండ్ చేతిలో ఘోర ఓటమి చవిచూసి తన 48 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌నకు దూరమైంది.

# ఒక్కడే బాధ్యుడా..!?

### గంభీర్‌కు మద్దతుగా మాజీ చీఫ్ సెలెక్టర్




గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా వచ్చినప్పటినుంచి టీమ్ ఇండియా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మంచి ఫలితాలే సాధిస్తోంది. టెస్టుల్లో మాత్రం పేలవ ప్రదర్శన చేస్తోంది. స్వదేశంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఘోర ఓటములను మూటగట్టుకుంది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్‌లో భారత్ తొమ్మిది మ్యాచులు ఆడి నాలుగు విజయాలు, నాలుగు ఓటములతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉంది. గంభీర్ ఒంటెద్దు పోకడలవల్లే టెస్టుల్లో భారత్ పేలవ ప్రదర్శన చేస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. త్వరలో శ్రీలంకతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్ గంభీర్‌కు అగ్నిపరీక్షగా మారింది. ఒకవేళ ఈ సిరీస్ కూడా కోల్పోతే అతనిపై వేటుపడే అవకాశాలు ఎక్కువ. ఇలాంటి తరుణంలో గంభీర్‌కు మాజీ చీఫ్ సెలక్టర్ సందీప్ పాటిల్ మద్దతుగా నిలిచాడు. జట్టు వైఫల్యాన్ని ఒక్క వ్యక్తిపైనే మోపలేమన్నాడు. "శ్రీలంక పర్యటన అందరికీ కీలకం. కేవలం గంభీర్‌నే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు? అతను మంచి ఫలితాలు తేవడంలో విఫలమైతే.. ఆటగాళ్లు కూడా విఫలమైనట్లే. ఒక్కరినే విమర్శించడం సరికాదు. మన ఆటగాళ్లు స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయారు. అందుకే న్యూజిలాండ్ స్వదేశంలో సిరీస్ ఓడిపోయాం. అంతేకాకుండా కివీస్ ఆటగాళ్లు పూర్తి సన్నద్ధతతో ఇక్కడికి వచ్చారు. వారు స్పిన్‌కు అనుకూలమైన వికెట్లపై ప్రాక్టీస్ చేశారు. టీమ్ ఇండియా మాత్రం బ్యాటింగ్, బౌలింగుకు అనుకూలించే పిచ్‌లపై ప్రాక్టీస్ చేసింది. అదే భారత జట్టుకు ప్రతికూలంగా మారింది. అందుకే ఓటములను చవిచూసింది" అని సందీప్ పాటిల్ పేర్కొన్నాడు.

2007-2008 మధ్య టీమ్ ఇండియాకు తాత్కాలిక కోచ్‌గా వ్యవహరించిన లాల్చంద్ రాజ్‌పుత్ కూడా గంభీరకు అండగా నిలిచాడు. కోచ్ అన్నాక ఒడుదొడుకులు సహజమని, ప్రతిసారీ గెలవలేమని పేర్కొన్నాడు. ప్రస్తుతం భారత జట్టు పరివర్తన దశలో ఉందని.. ఇలాంటి సమయంలో ఆటగాళ్లకు, కోచ్‌కు తగినంత సమయం ఇవ్వాలన్నాడు. రోహిత్, కోహ్లీవంటి దిగ్గజాలు రెండు ఫార్మాట్లనుంచి తప్పుకోవడం కూడా టీమ్ ఇండియాపై ప్రభావం చూపిస్తోందని లాల్‌చంద్ రాజ్‌పుత్ అన్నాడు. ఆగస్టు 15నుంచి శ్రీలంకతో భారత్ రెండు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. ఇప్పటికే టీమ్ ఇండియా శ్రీలంకకు చేరుకుంది.

చైతన్య రథం
సినిమా
గురువారం 6 ఆగస్టు 2026 X



# రూమర్స్‌కి డీసీ చెక్

ఈ వారం థియేటర్స్‌లో రిలీజ్‌కి రానున్న కొత్త చిత్రాల్లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ హీరోగా నటించిన 'డిసి' కూడా ఒకటి. దర్శకుడు అరుణ్ మాతేశ్వరన్ తెరకెక్కించిన వైలెంట్ యాక్షన్ చిత్రం తమిళ్ సహా తెలుగులోనూ విడుదల కానుంది. అయితే మేకర్స్ ఈ చిత్రానికి ముందే అఫీషియల్ రన్ టైంని రివీల్ చేశారు. కానీ మళ్లీ సోషల్ మీడియాలో సినిమా నిడివి ఏకంగా 3 గంటలుందని పలు రూమర్స్ చక్కర్లు కొట్టడం మొదలైంది. మరి దీనికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ మళ్లీ క్లారిటీ ఇచ్చారు. సినిమా కేవలం రెండు గంటల 23 నిమిషాల నిడివితోనే రానుందని ఖరారు చేశారు. సో రూమర్స్‌లో ఎలాంటి నిజం లేదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఆగష్టు 7న సినిమా విడుదల కానుంది.

# కలెక్షన్లలో స్పైడర్ సునామీ



మార్వెల్ బ్లాక్‌బస్టర్ 'స్పైడర్-మ్యాన్: బ్రాండ్ న్యూ డే' కొత్త చరిత్ర సృష్టిస్తోంది. ఈ చిత్రం ఆరు రోజుల్లో రూ.10,925 కోట్ల భారీ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఐదు రోజుల్లోనే బిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' తర్వాత, అత్యంత వేగంగా ఆ మైలురాయిని అందుకున్న రెండో చిత్రంగా స్పైడర్ మ్యాన్‌ని చూడాలి. ఇక భారత్‌లోనూ ఆరు రోజుల్లో రూ.362.61 కోట్ల గ్రాస్ వసూళ్లు, నెట్ వసూళ్లు రూ.303.25 కోట్లకు చేరి చరిత్ర సృష్టించింది. ఓవర్సీస్ మార్కెట్లనుంచి రూ.6,650 కోట్లను రాబట్టిన ఈ సినిమా, మొత్తం లక్షకు పైగా షోలతో ఈ ఘనత సాధించింది. భారతీయ మార్కెట్‌లో వీకెండ్ ముగిసినా సినిమా కలెక్షన్ల జోరు తగ్గలేదు. సోమవారం రూ.23.8 కోట్లు రాబడితే.. మంగళవారం 9.7 శాతం తగ్గుదలతో రూ.21.50 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించింది. వర్కింగ్ డేస్‌లో హాలీవుడ్ చిత్రాలకు ఈ స్థాయి వసూళ్లు రావడం విశేషమే. హిందీ వర్షన్‌లో ఏకంగా 82 శాతం ఆక్యుపెన్సీ నమోదు కావడంతో.. మాస్ ప్రేక్షకుల్లో సినిమాపై ఉన్న క్రేజ్ స్పష్టమవుతోంది. భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రాలైన 'అవతార్: ది వే ఆఫ్ వాటర్', 'అవెంజర్స్: ఎండ్‌గేమ్' రికార్డులను బ్రేక్ చేసే దిశగా ప్రస్తుతం స్పైడర్ మ్యాన్ దూసుకెళ్తున్నాడు. ఇదే జోరు కొనసాగితే ప్రపంచవ్యాప్తంగా 2 బిలియన్ డాలర్ల మార్క్‌ను తాకిన తొలి స్పైడర్-మ్యాన్ సినిమాగా ఇది చరిత్ర సృష్టించే అవకాశాలు లేకపోలేదు.



# రూమర్స్‌కి డీసీ చెక్

ఈ వారం థియేటర్స్‌లో రిలీజ్‌కి రానున్న కొత్త చిత్రాల్లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ హీరోగా నటించిన 'డిసి' కూడా ఒకటి. దర్శకుడు అరుణ్ మాతేశ్వరన్ తెరకెక్కించిన వైలెంట్ యాక్షన్ చిత్రం తమిళ్ సహా తెలుగులోనూ విడుదల కానుంది. అయితే మేకర్స్ ఈ చిత్రానికి ముందే అఫీషియల్ రన్ టైంని రివీల్ చేశారు. కానీ మళ్లీ సోషల్ మీడియాలో సినిమా నిడివి ఏకంగా 3 గంటలుందని పలు రూమర్స్ చక్కర్లు కొట్టడం మొదలైంది. మరి దీనికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ మళ్లీ క్లారిటీ ఇచ్చారు. సినిమా కేవలం రెండు గంటల 23 నిమిషాల నిడివితోనే రానుందని ఖరారు చేశారు. సో రూమర్స్‌లో ఎలాంటి నిజం లేదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఆగష్టు 7న సినిమా విడుదల కానుంది.

# 'ఎపిక్' రిలీజ్ డేట్ ఫిక్స్



'బేబీ' సినిమాతో ఆకట్టుకొన్న ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జోడీ మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. వీరిద్దరి తాజా చిత్రం 'ఎపిక్' విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్న నేపథ్యంలో.. 'ఎపిక్ -ఫస్ట్ సెమిస్టర్' ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 11న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు చిత్రబృందం ప్రకటించింది. 'ఫస్ట్ సెమిస్టర్' ట్యాగ్‌తో రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేయడం ఆసక్తికరం. కాన్సెప్ట్ వెనుక కథ ఏమిటన్న దానిపై ఇప్పుడు చర్చ మొదలైంది. చిత్రానికి ఆదిత్య హసన్ దర్శకుడు. యువతను ఆకట్టుకునే కథ, భావోద్వేగాలతోపాటు వినోదానికి ప్రాధాన్యమిస్తూ సినిమాను రూపొందించినట్టు సమాచారం. ప్రచార కార్యక్రమాలతో పాజిటివ్ బజ్‌ను సంపాదించిన చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. యువ సంగీత దర్శకుడు అజీమ్ మొహమ్మద్ సంగీతాన్ని అందిస్తున్నారు. 2023లో విడుదలైన 'బేబీ' చిత్రం ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కెరీర్‌లో భారీ మలుపునిచ్చింది. వీరిద్దరి కెమిస్ట్రీకి ప్రేక్షకులనుంచి విశేష ఆదరణ లభించింది. ఇప్పుడు అదే జోడీ మరోసారి కలిసి నటిస్తుండటంతో 'ఎపిక్'పై సహజంగానే భారీ అంచనాలున్నాయి. సినిమాలో కూడా వీరిద్దరి మధ్య భావోద్వేగభరితమైన కథ, కొత్త తరహా పాత్రలు ఉండనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 'బేబీ' తర్వాత మరోసారి ఆనంద్ దేవరకొండ -వైష్ణవి చైతన్య జోడీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి.

# యోధుడి కథతో సందీప్‌కిషన్

యంగ్ హీరో సందీప్ కిషన్ పీరియాడిక్ యాక్షన్ జానర్‌లోకి అడుగుపెడుతున్నాడు. తాజాగా 'కరికాల' పేరిట భారీ ప్రాజెక్టును ప్రకటిస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఇటీవలి కాలంలో పీరియాడిక్ కథలు, రాజుల చరిత్ర, యుద్ధ నేపథ్యంతో రూపొందుతున్న సినిమాలకు మంచి ఆదరణ లభిస్తోంది. అదే తరహాలో ఇప్పుడు సందీప్ కిషన్ కూడా ఓ భారీ పీరియాడిక్ కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. 'శంబాల'తో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న యుగంధర్ ముని -'కరికాల'కూ దర్శకుడు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో సందీప్ కిషన్ శక్తివంతమైన యోధుడి పాత్రలో కనిపిస్తున్నాడు. చేతిలో కత్తి పట్టుకుని గుర్రంపై యుద్ధానికి దూసుకెళ్తున్న ఆయన లుక్ ఆకట్టుకుంటోంది. పోస్టర్‌లో ఆయన పక్కనే ఓ సింహం కనిపించడం ప్రత్యేక ఆకర్షణ. యుద్ధభూమి వాతావరణం, భారీ విజువల్స్, పవర్‌ఫుల్ లుక్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. పోస్టర్‌ను బట్టి చూస్తే, ఇది కేవలం యాక్షన్ సినిమా మాత్రమే కాకుండా చారిత్రక నేపథ్యంతో కూడిన ఎమోషనల్ సాగా కూడా కావచ్చని సినీ వర్గాల భావన. ప్రాజెక్ట్‌ను రెండు భాగాలుగా తెరకెక్కించనున్నట్లు ప్రకటించిన మేకర్స్..



విడుదల తేదీలనూ అధికారికంగా వెల్లడించారు. 'కరికాల -చాప్టర్ 1': 2027 జూలై 2, 'కరికాల -చాప్టర్ 2': 2027 అక్టోబర్ 28 అంటే కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే రెండు భాగాలను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేయడం విశేషం. ఇప్పటివరకు సందీప్ కిషన్ ఎక్కువగా యాక్షన్, థ్రిల్లర్, కామెడీ, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాల్లో కనిపించారు. 'కరికాల'తో తొలిసారి భారీ పీరియాడిక్ యాక్షన్ కథలో కనిపించనున్నాడు.

# అప్పట్లో.. సూర్యకంటే ఎక్కువే సంపాదించా



ఇండస్ట్రీలో క్యూట్ కపుల్ అనగానే గుర్తొచ్చేది సూర్య-జ్యోతికనే. సందర్భం వచ్చినప్పుడల్లా వీరిద్దరూ తమ ప్రేమను తెలుపుతూనే ఉంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సూర్యతో తన బంధం, కెరీర్ ప్రారంభంలో ఉన్న పరిస్థితుల గురించి జ్యోతిక పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో సూర్యకంటే తానే ఎక్కువ సంపాదించినట్టు తెలిపారు. 'ఆ రోజుల్లో ఆయన పారితోషికం కంటే నా రెమ్యునరేషన్ మూడు రెట్లు ఎక్కువ. ఇప్పుడు అది 30 రెట్లు తగ్గింది' అని సరదాగా వ్యాఖ్యానించారు. "సూర్య ఒక నటుడిగానే కాకుండా భర్తగా చాలా గొప్ప వ్యక్తి. ఆయన మనసులో సమానత్వం మొదటి నుంచే ఉంది. అది సహజంగా పుట్టుకతోనే రావాలి. అమ్మాయిలకు వంట చేయడం రాకపోయినా.. ఏదైనా పని ఇష్టం లేదని చెప్పినా.. సరేనని వదిలేయడం అనేది సాధారణంగా మనం సినిమాల్లో చూస్తుంటాం కదా.. మా ఇంట్లో అచ్చం ఇలానే జరుగుతుంది. నేను ఫెమినిస్ట్‌లా మాట్లాడటం లేదు.. కానీ మా ఇంట్లో మేమిద్దరం సమానమే. సినిమా నిర్మాణం నుంచి పిల్లల పెంపకం, సెలవుల్లో తిరగడం వరకు ప్రతి విషయంలోనూ మేం కలిసే నిర్ణయం తీసుకుంటాం. ఒకరి ఎదుగుదలను చూసి మరొకరం ఆనందించడమే మాకు అత్యంత ఇష్టమైన పని" అని ఆమె చెప్పారు.